Crime News

# ది క్రైమ్ న్యూస్

తెలుగు దినపత్రిక

హైదరాబాద్

30-3-2026

వెల : రూ.5/-

పేజీలు: 12

సంపుటి: 18

సంచిక : 209

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad,Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam


# కార్యకర్తలను దూరం పెట్టే నేతలు మాకొద్దు



- కష్టపడేవారిని గుర్తించే బాధ్యత లోకేశ్‌దే
- అమరావతి దేవతల రాజధాని.. అది కొందరు రాక్షసులకు ఇష్టం లేదు
- ఇక మూడు ముక్కలాటకు తావులేదు
- ఆర్థికంగా ఇబ్బందులున్నా కార్యకర్తలు కాలర్ ఎగరేసేలా పాలన అందిస్తున్నాం
- చేస్తున్న మంచిని ప్రతి ఒక్కరికీ వివరించాలి
- ప్రతి ఎన్నికల్లో కూటమి గెలవాలి

అమరావతి,: పార్టీ కోసం పని చేసే వాళ్లకే పదవులు ఇస్తామని, పార్టీ బలోపేతానికి కృషి చేసిన వాళ్లకే ప్రజాప్రతినిధులుగా అవకాశం కల్పిస్తామని టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. కార్యకర్తలను దూరం పెట్టే నేతలను తానూ దూరం పెడతానన్నారు. కార్యకర్తలను పట్టించుకోని నేతలు తనకు అవసరం లేదని తేల్చిచెప్పారు. టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన సభలో ఆయన మాట్లాడారు. కార్యకర్తలు క్రమశిక్షణతో పని చేసి పార్టీని బలోపేతం చేయాలన్నారు. కష్టపడే కార్యకర్తలను, నేతలను గుర్తించే బాధ్యత లోకేశ్‌దేనని చెప్పారు. తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు అందరికీ ఆదర్శంగా ఉండాలన్నారు. వ్యక్తిగత ప్రవర్తన మొదలుకొని ప్రతి అంశంలో టీడీపీ బ్రాండ్ నిలిపేలా వ్యవహరించాలని సూచించారు. ప్రజలతో మమేకం కావాలని.. సమస్యలు పరిష్కరించాలని దిశానిర్దేశం చేశారు. కార్యకర్తల వల్లే మనం ఇక్కడ ఉన్నామని గుర్తుపెట్టుకోవాలి. పార్టీ గుర్తుపై ఎమ్మెల్యేలు, మంత్రులైన వాళ్లు దీనిని బాగా అర్థం చేసుకోవాలి. ప్రతి ఒక్కరూ పార్టీ సిద్ధాంతాలకు, విధానాలకు క్రమశిక్షణకు కట్టుబడి ఉండాలి. 2024 ఎన్నికల్లో బీజేపీ, జనసేనతో

మిగతా 2లో



## కన్నవారిని నిర్లక్ష్యం చేసే కొడుకులను బహిష్కరించాలి

### తల్లిదండ్రుల సంరక్షణ బిల్లుకు అసెంబ్లీ ఏకగ్రీవ ఆమోదం

- తల్లిదండ్రుల పట్ల భక్తి లేనివారికి భయం కలిగించేందుకే ఈ చట్టం
- ఫిర్యాదులపై చర్యలకు చట్టపరిధిలో ప్రత్యేక యంత్రాంగం
- వృద్ధుల గౌరవ జీవనానికి ఈ చట్టం ఒక మార్గం: మంత్రి అడ్లూరి
- క్రీడల్లో రాణించినా విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు భరోసా: రేవంత్

2లో



## పొంగులేటి రాజీనామా చేయడం కాదు.. సభకు రాని కేసీఆర్‌తో చేయించండి

- వారి మంత్రివర్గంలో నలుగురూ రావులే
- మా ప్రభుత్వంలో దళితులు, గిరిజనులు
- హరీశ్ తమ్ముడు, బావమరిది బాలానగర్ భూదందాపై హౌస్ కమిటీ వేద్దామా?
- ఎథిక్స్ కమిటీని నియమించి కౌశిక్‌రెడ్డి తీరుపై నిర్ణయం తీసుకోవాలి: సీఎం రేవంత్

# పశ్చిమాసియాకు ఖాళీ ట్యాంకర్లు!

### చమురు, గ్యాస్ కోసం పంపిస్తున్న భారత్

న్యూఢిల్లీ, మార్చి 29: హోర్ముజ్ జలసంధిని ఇరాన్ దిగ్బంధించడంతో ప్రస్తుతం 20 వరకు భారత చమురు, గ్యాస్ నౌకలు సముద్రంలో నిలిచిపోయాయి. మరోపక్క ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ మధ్య తీవ్ర స్థాయిలో డ్రోన్లు,క్షిపణుల యుద్ధం జరుగుతోంది. ఈ పరిస్థితుల్లో చమురు, గ్యాస్ రీఫిల్ కోసం భారత్ పశ్చిమాసియాకు




మిగతా 2లో



## కూటమి స్ఫూర్తిని మరింత బలోపేతం చేద్దాం

### టీడీపీ శ్రేణులకు పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు

తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జనసేనాని, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆ పార్టీకి, నాయకులకు, కార్యకర్తలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుతో పాటు పార్టీ శ్రేణులందరికీ ఆయన తన అభినందనలు తెలిపారు. రాష్ట్రాభివృద్ధికి కూటమి ఐక్యత అత్యంత కీలకమని, ఈ స్ఫూర్తిని మరింత బలోపేతం చేద్దామని ఆయన పిలుపునిచ్చారు. దివంగత నందమూరి తారక రామారావు 'తెలుగువారి ఆత్మ గౌరవం' అనే నినాదంతో స్థాపించిన తెలుగుదేశం పార్టీ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఒక చారిత్రాత్మక సంచలనం సృష్టించిందని

మిగతా 2లో



## క్రిమినల్స్‌ను గుర్తుంచుకోండి

- నేటి నుంచి యూఎస్ వీసా నిబంధనలు మరింత కఠినం
- అమెరికా నేవీ అధికారుల ఫొటోలు విడుదల

## తిరుమలలో శ్రీవారి సర్వదర్శనానికి 8 గంటల సమయం



2లో



2లో

## ప్రజలంతా ఐక్యంగా ఉండాలి

- నేటి నుంచి యూఎస్ వీసా నిబంధనలు మరింత కఠినం
- 'మన్‌కీ బాత్'లో ప్రధాని మోదీ

## కేసీఆర్ అసెంబ్లీకి రానిది దళితుడు స్పీకర్‌గా ఉన్నందుకే..

హైదరాబాద్, పతిపక్ష నేత కేసీఆర్‌కు దళితులంటే చిన్నచూపు ఉందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శాసనసభ స్పీకర్‌గా దళితుడు ఉన్నందుకే కేసీఆర్ అసెంబ్లీకి రావడంలేదని ఆరోపించారు. దళిత స్పీకర్ పైన కూర్చుంటే.. దొరబిడ్డనైన తాను కింద కూర్చోవడం ఏమిటని, ఎదుట నిలబడి మాట్లాడేందుకు మైక్ ఇవ్వమని అడగాలా? అని కేసీఆర్ భావిస్తున్నారని తెలిపారు. దళిత స్పీకర్ సభను సమర్థంగా నడపలేరని చెప్పేందుకు రాజకీయ కుట్రలో భాగంగా బీఆర్ఎస్ సభ్యులు నిరసన చేపట్టారని ధ్వజమెత్తారు. కేటీఆర్, హరీశ్ కలిసి అసెంబ్లీ సజావుగా నడవకుండా చేస్తున్నారని మండిపడ్డారు. బడ్జెట్‌పై చర్చలో భాగంగా ఆదివారం శాసనసభలో సీఎం మాట్లాడారు. తెలంగాణ సాధిస్తే.. దళితుడిని తొలి ముఖ్యమంత్రిగా చేస్తానని కేసీఆర్ చెప్పారని, దీంతో జి.వివేక్, కడియం శ్రీహరి, విజయ రామారావు, ఎవరో ఒకరు సీఎం అవుతారని భావించామని అన్నారు. వికారాబాద్‌కు చెందిన చంద్రశేఖర్‌ను సీఎంను చేస్తానని నమ్మించారని చెప్పారు. కానీ, రాష్ట్రం ఏర్పడ్డాక.. దళితులకు పరిపాలన చేతకాదని, తెలంగాణలో ఎన్నో సమస్యలు ఉన్నాయని, వాటన్నింటినీ పరిష్కరించాలంటే దొర మాత్రమే ముఖ్యమంత్రి కావాలని కేసీఆర్ అన్నారని తెలిపారు. దళితుడు సీఎం కావడానికి వీల్లేదంటూ అత్యంత అవమానకరంగా నట్టేట ముంచారని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలోనూ దళిత వర్గాలకు తగిన ప్రాధాన్యం కల్పించలేదని విమర్శించారు. దళిత వర్గానికి చెందిన భట్టివిక్రమార్క ప్రతిపక్ష నాయకుడిగా ఉంటే కేసీఆర్ ఓర్వలేకపోయారని సీఎం రేవంత్ అన్నారు. వివక్ష ప్రదర్శించి కాంగ్రెస్‌కు చెందిన 15 మంది ఎమ్మెల్యేలను బీఆర్ఎస్‌లో చేర్చుకున్నారని తెలిపారు. తద్వారా భట్టిని ప్రతిపక్ష నేతగా తొలగించి పైశాచికానందం పొందారని మండిపడ్డారు. ఎన్ని అవమానాలు ఎదురైనా, సభలోకి రానివ్వకపోయినా ఎదుర్కొని.. భట్టివిక్రమార్క పాదయాత్ర చేపట్టి ప్రజా జీవితంలో రాణించారని చెప్పారు.

## కూటమి స్ఫూర్తిని మరింత బలోపేతం చేద్దాం

పవన్ కల్యాణ్ గుర్తు చేసుకున్నారు. నాలుగు దశాబ్దాలుగా ప్రజాక్షేత్రంలో బలంగా నిలబడటం వెనుక గొప్ప పోరాట చరిత్ర ఉందని అన్నారు. పార్టీ ప్రస్థానంలో ఎదురైన ఎన్నో క్లిష్ట పరిస్థితులను, ఒడిదుడుకులను చంద్రబాబు తన అపారమైన రాజకీయ అనుభవంతో అధిగమించారని కొనియాడారు. ఆయన నాయకత్వ పటిమ పార్టీ శ్రేణుల్లో స్థైర్యాన్ని నింపిందని ప్రశంసించారు. రాజకీయ లక్ష్యాలతో పాటు రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే అజెండాగా చంద్రబాబు పార్టీని ముందుకు నడిపించిన తీరు స్ఫూర్తిదాయకమని పవన్ పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాల అభివృద్ధిలోనూ, ప్రజా సమస్యలపై పోరాడటంలోనూ చంద్రబాబు తనదైన ముద్ర వేశారని అన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కూటమి ఐక్యతతోనే సాధ్యమని స్పష్టం చేసిన పవన్ కల్యాణ్, ఈ ఐక్యతను, స్నేహబంధాన్ని మరింత పటిష్ఠం చేసుకుంటూ ముందుకు సాగుదామని తన ప్రకటనలో పిలుపునిచ్చారు.

## పశ్చిమాసియాకు ఖాళీ ట్యాంకర్లు!

ఖాళీ ట్యాంకర్లు పంపుతుండడం గమనార్హం. ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్‌తోపాటు సౌదీ యువరాజు మహ్మద్ సల్మాన్, కువైత్, ఖతార్, ఒమాన్ దేశాధినేతలతో ప్రధాని మోదీ నిరంతరం చర్చలు జరుపుతూ.. భారత్‌కు చమురు, గ్యాస్ సరఫరా సజావుగా సాగేలా సహకరించాలని కోరుతున్నారు. ఇప్పటికి 4ఎల్‌పీజీ, 2 చమురు నౌకలు విజయవంతంగా హోర్ముజ్ దాటాయి. వీటిలో ఐదు భారత రేవులకు చేరుకున్నాయి. మరొకటి 'పైన్ గ్యాస్' 47 వేల టన్నుల ఎల్‌పీజీతో భారత సముద్ర జలాల్లోకి ప్రవేశించింది. ఏప్రిల్ 2నాటికి ఒడిసాలోని ధామ్రా పోర్టుకు చేరుకోనుంది. ఇంకో ఐదు చమురు నౌకలకు హోర్ముజ్ గుండా క్లియరెన్సు ఇవ్వాలని ఇరాన్ నాయకత్వంతో భారత్ సంప్రదింపులు జరుపుతోంది. వీటిలో ఎల్‌పీజీ లోడ్లు ఉన్న జగ్ విక్రమ్, గ్రీన్ ఆషా, గ్రీన్ శాన్వి.. రస్ అల్ ఖైమా(యూఏఈ)లోని మీనా సఖ్ రేవులో లంగరు వేసి ఉన్నాయి.

## తిరుమలలో శ్రీవారి సర్వదర్శనానికి 8 గంటల సమయం

తిరుమల శ్రీవారి దర్శనానికి నిన్న భక్తులు పోటెత్తారు. వారాంతం కావడంతో కొండపై భక్తుల రద్దీ అధికంగా ఉంది. శనివారం (మార్చి 28) ఒక్కరోజే 82,040 మంది భక్తులు శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నట్లు అధికారులు తెలిపారు. భక్తులు భక్తిశ్రద్ధలతో సమర్పించిన కానుకల ద్వారా శ్రీవారి హుండీ ఆదాయం రూ. 3.18 కోట్లుగా నమోదైంది. అలాగే, 31,606 మంది భక్తులు స్వామివారికి తలనీలాలు సమర్పించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. ప్రస్తుతం వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని 26 కంపార్ట్‌మెంట్లు పూర్తిగా నిండిపోయాయి. సర్వదర్శనం టోకెన్లు లేని భక్తులకు స్వామివారి దర్శనానికి సుమారు 8 గంటల సమయం పడుతుందని అంచనా.

## క్రిమినల్స్‌ను గుర్తుంచుకోండి

న్యూఢిల్లీ, మార్చి 29: మినాబ్‌లోని పాఠశాలపై క్షిపణులతో దాడి జరిపి దాదాపు 175 మంది మృతిచెందడానికి ఇద్దరు అమెరికా నేవీ అధికారులే బాధ్యులని ఇరాన్ బహిరంగంగా ఆరోపించింది. అమెరికా యుద్ధ నౌక యూఎస్ఎస్ స్ప్రుయాన్స్ కమాండింగ్ ఆఫీసర్ లీ ఆర్ టేట్‌తో పాటు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జెఫ్రీ ఈ యార్క్ ఫొటోలను భారత్, దక్షిణాఫ్రికా, నైజీరియాల్లోని ఇరాన్ రాయబార కార్యాలయాలు 'ఎక్స్'లో విడుదల చేశాయి. "ఈ ఇద్దరు క్రిమినల్స్‌ను గుర్తుంచుకోండి. మినాబ్‌లోని బాలికల పాఠశాలపై తొమహాక్ క్షిపణిని మూడుసార్లు ప్రయోగించడానికి వీరు అనుమతి ఇచ్చారు. అభం శుభం తెలియని 168మంది చిన్నారులు మరణించడానికి కారకులయ్యారు" అని అధికారులు ఆరోపించారు. తమ చర్యలను వీరు ఎలా సమర్థించుకుంటారని నిలదీశారు.

## పొంగులేటి రాజీనామా చేయడం కాదు.. సభకు రాని కేసీఆర్‌తో చేయించండి

ప్రతిపక్ష నేత కేసీఆర్‌కు దళితులంటే చిన్నచూపు ఉందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శాసనసభ స్పీకర్‌గా దళితుడు ఉన్నందుకే కేసీఆర్ అసెంబ్లీకి రావడంలేదని ఆరోపించారు. దళిత స్పీకర్ పైన కూర్చుంటే.. దొరబిడ్డనైన తాను కింద కూర్చోవడం ఏమిటని, ఎదుట నిలబడి మాట్లాడేందుకు మైక్ ఇవ్వమని అడగాలా? అని కేసీఆర్ భావిస్తున్నారని తెలిపారు. దళిత స్పీకర్ సభను సమర్థంగా నడపలేరని చెప్పేందుకు రాజకీయ కుట్రలో భాగంగా బీఆర్ఎస్ సభ్యులు నిరసన చేపట్టారని ధ్వజమెత్తారు. కేటీఆర్, హరీశ్ కలిసి అసెంబ్లీ సజావుగా నడవకుండా చేస్తున్నారని మండిపడ్డారు. బడ్జెట్‌పై చర్చలో భాగంగా ఆదివారం శాసనసభలో సీఎం మాట్లాడారు. తెలంగాణ సాధిస్తే.. దళితుడిని తొలి ముఖ్యమంత్రిగా చేస్తానని కేసీఆర్ చెప్పారని, దీంతో జి.వివేక్, కడియం శ్రీహరి, విజయ రామారావు, ఎవరో ఒకరు సీఎం అవుతారని భావించామని అన్నారు.

# కన్నవారిని నిర్లక్ష్యం చేసే కొడుకులను బహిష్కరించాలి

కుటుంబ వ్యవస్థను బలోపేతం చేసి, వృద్ధ తల్లిదండ్రుల సంరక్షణకు చట్టబద్ధమైనభరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'తెలంగాణ ఉద్యోగుల తల్లిదండ్రుల పోషణ, జవాబుదారీతనం, పర్యవేక్షణ చట్టం–2026' బిల్లును రాష్ట్ర శాసనసభ ఆదివారం ఆమోదించింది. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ప్రవేశపెట్టిన ఈ బిల్లుకు సభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా తల్లిదండ్రుల సంరక్షణపై సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భావోద్వేగంతో మాట్లాడారు. పురాణ కాలపు శ్రవణ కుమారుడి మాతృ, పితృభక్తిని గుర్తుచేసి.. ఆధునిక కాలపు పారిశ్రామిక వేత్త విజయ్‌పథ్ సింఘానియా విషాద గాథను ఉటంకించి అందరినీ ఆలోచింపజేశారు. 'చూపులేని వృద్ధ తల్లిదండ్రులను కావడిలో కూర్చోబెట్టుకుని భుజాలపై మోస్తూ శ్రవణకుమారుడు పుణ్యక్షేత్ర దర్శనానికి తీసుకువెళ్లాడు. ఒకరోజు సరయూ నదీ తీరంలో తల్లిదండ్రుల దప్పిక తీర్చడానికి శ్రవణుడు నదిలో నుంచి నీళ్లు తీసుకుంటుండగా.. ఏదో క్రూర మృగం అని పొరబడిన దశరథ మహారాజు శబ్దభేది బాణాన్ని ప్రయోగిస్తాడు. ఆ బాణం తగిలి శ్రవణుడు మరణించాడు. పుత్రశోకంతో ఆ వృద్ధ దంపతులు నీవు కూడా పుత్ర వియోగంతోనే మరణిస్తావు అని దశరథుడిని శపిస్తారు' అని సీఎం వివరించారు. తల్లిదండ్రులను ప్రేమించడంలో శ్రవణ కుమారుడిని ఆదర్శంగా తీసుకుంటే ఎలాంటి చట్టాలు అవసరం లేదని అన్నారు. రూ.వేల కోట్ల వ్యాపార



సామ్రాజ్యాన్ని నిర్మించిన రేమండ్స్ కంపెనీ మాజీ అధినేత, పద్మభూషణ్ అవార్డు గ్రహీత విజయ్‌పథ్ సింఘానియా విషాదాంతాన్ని కూడా గుర్తు చేశారు. 'వ్యాపారవేత్తగా విజయవంతమైన సింఘానియా చివరికి కొడుకు చేసిన ద్రోహంతో అనామకుడిగా తనువు చాలించాల్సి వచ్చింది. తన జీవితకాల కష్టార్జితాన్ని పోగుచేసి సుమారు రూ. 1,000 కోట్ల విలువైన కంపెనీని కుమారుడు గౌతమ్ సింఘానియాకు అప్పగిస్తే.. ఆస్తి చేతికి రాగానే కొడుకు తండ్రిని నిర్లక్ష్యం చేశాడు. ముంబైలోని ప్రతిష్ఠాత్మక 'జేకే హౌస్' నుంచి బయటకు వెల్లగొట్టాడు. దీంతో ఆయన ముంబైలో ఒక సాధారణ అద్దె ఇంట్లో నివసిస్తూ.. ఖర్చులకు డబ్బు కోసం కోర్టులను ఆశ్రయించాల్సిన దుర్భర స్థితికి చేరుకున్నారు.

# కార్యకర్తలను దూరం పెట్టే నేతలు మాకొద్దు

పొత్తు పెట్టుకున్నాం. రికార్డులు బద్దలు కొట్టేలా విజయం సాధించాం. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా కార్యకర్తలు కాలర్ ఎగరేసేలా పాలన అందిస్తున్నాం. దేశంలో ఎవరూ ఇవ్వని స్థాయిలో సామాజిక పెన్షన్లు ఇస్తున్నాం. సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేశాం. డీఎస్సీ, పోలీసు రిక్రూట్‌మెంట్ ద్వారా ఉద్యోగాలు కల్పించాం. తాజాగా 10 వేల పోస్టులతో జాబ్ క్యాలెండర్ ఇచ్చాం. ఇప్పటికే 6.28 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించాం. విద్యుత్ చార్జీలు పెంచబోమని హామీ ఇచ్చాం. చెప్పినట్లుగా ఒక్క పైసా కూడా పెంచలేదు. పైగా ట్రూ అప్ నుంచి ట్రూ డౌన్ చేశాం. ఈ ఏడాది కూడా కరెంటు చార్జీలు పెంచం. అమరావతిలో మొదట ప్రారంభించిన పనులను 2028 ఆగస్టుకు పూర్తి చేసి ప్రధాని చేతుల మీదుగా ప్రారంభిస్తాం. అమరావతి దేవతల రాజధాని కాబట్టి కొందరు రాక్షసులకు ఇష్టం లేదు. ఇక మూడు ముక్కలాట లేదు. ఒకే రాష్ట్రం.. ఒకే రాజధాని.. అదే అమరావతి. అభివృద్ధి వైకుంఠపాళి కాకూడదు. టీడీపీ బలంగా ఉంటేనే.. రాష్ట్రం బలంగా ఉంటుంది. పార్టీ గెలుపే రాష్ట్రం గెలుపు. పసుపు జెండా నిరంతరం ఎగరాలి. గతం.. వర్తమానం.. భవిష్యత్ టీడీపీవే. పార్టీ పుట్టుక నుంచి నేటి వరకు అన్నీ సంచలనమే తెలుగుదేశం పార్టీ అభివృద్ధి రాజకీయాలు చేస్తోంది. నాయకత్వం పెంపు కోసం నిరంతరం శిక్షణ తరగతులు నిర్వహిస్తున్న ఏకైక పార్టీ మనదే. కార్యకర్తలకు రాజకీయ సాధికారత కల్పిస్తాం. అన్ని పదవుల్లోనూ జనాభా దామాషా పద్ధతిలో అవకాశాలు కల్పిస్తాం. కార్యకర్తలకు ఆర్థిక సాధికారత కల్పిస్తాం. న్యాయబద్ధమైన సంపాదన వచ్చేలా సహకరిస్తాం. తెలుగుదేశం పార్టీ విజయాలనే కాదు సంక్షోభాలను.. సవాళ్లనూ చూసింది. ఎంతోమంది కార్యకర్తలు త్యాగాలు చేశారు. ప్రాణాలు పోగొట్టుకున్నారు. ఆస్తులు కోల్పోయారు. నిద్రలేని రాత్రులు గడిపారు. టీడీపీని ఫినిష్ చేస్తామని ఆలోచన చేసిన వారే ఫినిష్ అయ్యారు. గత ప్రభుత్వ విధ్వంసంపై లోకేశ్ యువగళం పాదయాత్ర చేపడితే దాన్ని కూడా అడ్డుకున్నారు. కార్యకర్తల అండతో అడుగు ముందుకే వేశాడు. నన్ను కూడా జైల్లో పెట్టారు. ఇన్నేళ్ల ప్రస్థానం, నేటి ఈ అధికారం.. అంతా కార్యకర్తల త్యాగాలు, కష్టం వల్లే. వారి సంక్షేమం కోసం ట్రస్టు ద్వారా వేల మందికి ఉచిత విద్య అందిస్తున్నాం. పనిచేసిన వాళ్లకు గుర్తింపు ఉంటుంది. కష్టపడిన వాళ్లకు పదవులు ఇచ్చి ప్రోత్సహిస్తాం. తోట చంద్రయ్య కొడుక్కి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చాం. టీడీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మత్స్యకారులు వినూత్నంగా శుభాకాంక్షలు తెలిపారు. కృష్ణా నదిలో పార్టీ జెండాలతో పడవల ర్యాలీ నిర్వహించారు. బోటింగ్ సొసైటీ ప్రతిని?ధులు ఉండవల్లి, కరకట్ట పాత ఇసుక క్వారీ నుంచి పది భారీ ఇసుక బోట్లు, 20 మరపడవలను పార్టీ జెండాలతో అలంకరించి నదిలో 3 కిలోమీటర్ల మేర మూడు గంటల పాటు ర్యాలీ చేశారు. పడవలపై టీడీపీ జెండాలు రెపరెపలాడాయి. కరకట్ట వెంబడి ప్రయాణించే ప్రయాణికులు, వాహన చోదకులు, స్థానికులు పెద్ద సంఖ్యలో వీక్షిస్తూ వారిని ఉత్సాహపరిచారు. అనంతరం బోట్ల ర్యాలీ ప్రకాశం బ్యారేజి వరకు చేరుకుని తిరిగి పాత ఇసుక క్వారీ వరకు సాగింది. కార్యక్రమంలో సొసైటీ ప్రతినిధులు దేవినేని సదాశివరావు, కేళి వెంకటేశ్వరరావు, మానికొండ ఉదయభాస్కర్, కరుణాకర్, సుబ్బారావు, సురేష్ బాబు, వంశీ, టీడీపీ మండల అధ్యక్షుడు దాసరి కృష్ణ, గాదె బసివిరెడ్డి, నరేంద్ర, పెద్ద సంఖ్యలో టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ హయాంలోనే దోపిడీ

హైదరాబాద్, బీఆర్ఎస్ హయాంలో జరిగిన దోపిడీని ప్రజల ముందు పెట్టేందుకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సన్నద్ధమవుతున్నారు. గత పదేళ్లలో ధరణి, మైనింగ్ పేరుతో జరిగిన అక్రమాలు, వాటి వెనక ఉన్న వ్యక్తుల ప్రమేయాన్ని ఆధారాలతో సహా ప్రజలకు వివరించేందుకు సిద్ధమవుతున్నట్లు మంత్రి సన్నిహితుల వద్ద ప్రస్తావించారు. మౌనం బలహీనత కాదని, పస లేని ఆరోపణలతో బీఆర్ఎస్ తనపై బురదజల్లే ప్రయత్నం చేస్తోందని ఆయన చెప్పినట్లు తెలిసింది. సిరిసిల్ల, సిద్దిపేటలో భూములను కొల్లగొట్టిన బీఆర్ఎస్ పెద్దల బండారం బయటపడుతుందనే కొత్వాల్‌గూడ రాఘవ కన్‌స్ట్రక్షన్స్ అంశాన్ని తెరమీదకు తెచ్చిన తీరును కాంగ్రెస్ ఎమ్మెల్యేల వద్ద మంత్రి ప్రస్తావించినట్లు తెలిసింది. బీఆర్ఎస్ హయాంలోనే 2022–23లో బుద్వేల్‌లో 100 ఎకరాల భూమిని హెచ్ఎండీఏ వేలం వేసిందని, ఆ వంద ఎకరాలను లేఅవుట్ చేసేందుకు ఎన్‌సీసీ కంపెనీకి హెచ్ఎండీఏ పనులు అప్పగించిందని తెలిపారు. ఎన్‌సీసీ కంపెనీ లేఅవుట్ వేసే సమయంలో పెద్ద పెద్ద బండరాళ్లను తొలగించి కొత్వాల్‌గూడలో డంప్ చేసిందని, వృథాగా పడి ఉన్న వాటిని హెచ్ఎండీఏ ద్వారా క్రషింగ్ చేసేందుకు తిరుమల మెటల్ ఇండస్ట్రీ అనుమతి పొందినట్లు పొంగులేటి ప్రస్తావించారని తెలిసింది. ఆ సంస్థ క్రషింగ్ చేసిన మెటీరియల్‌ను రాఘవ కన్‌స్ట్రక్షన్ సంస్థ రోడ్డు పనులకు వినియోగించేదని, ఇందుకోసం రాయల్టీ కింద ప్రభుత్వానికి రూ.2 కోట్లపైగా చెల్లింపులు కూడా జరిగాయని పేర్కొన్నట్లు తెలిసింది. రాయల్టీ కింద 2025 డిసెంబరు 18న రూ.1.52 కోట్లు, మరోసారి రూ.1.22 కోట్లు గనుల శాఖకు చెల్లించినట్లు రాఘవ సంస్థ ప్రతినిధులు ఇచ్చిన వివరాలను కూడా పొంగులేటి కాంగ్రెస్ సభ్యులకు వివరించారని, ఈ విషయంలో ప్రత్యక్షంగా కానీ, పరోక్షంగా కానీ రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు ఎలాంటి సంబంధం లేదని, విద్యుత్తు బిల్లులు, ఇతర అనుమతులు తిరుమల క్రషర్స్ పేరుతో ఉన్నాయని చెప్పినట్లు సమాచారం.



## ప్రజలంతా ఐక్యంగా ఉండాలి

న్యూఢిల్లీ పశ్చిమాసియా యుద్ధంతో ప్రపంచం మొత్తం అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని.. భారత్‌కు కూడా ఇది సవాళ్ల సమయమేనని ప్రధాని మోదీ తెలిపారు. ఈ సంక్షోభ సమయంలో ప్రజలంగా చేయి చేయి కలిపి ఐకమత్యంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ సంక్షోభాన్ని రాజకీయం చేయొద్దని విపక్షాలను హెచ్చరించారు. ప్రస్తుత సమయంలో స్వార్థపూరిత రాజకీయాలకు తావులేదన్నారు. ఈ మేరకు 'మన్‌కీ బాత్' 132వ ఎపిసోడ్‌లో మోదీ స్పష్టం చేశారు. వదంతులను నమ్మవద్దని ఆయన దేశప్రజలకు విజ్ఞప్తి చేశారు.



ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులపై ప్రభుత్వం నిరంతరాయంగా సమాచారం అందిస్తోందని.. దీనిని మాత్రమే ప్రజలు విశ్వసించాలని, దానికి అనుగుణంగానే వ్యవహరించాలని సూచించారు. గతంలో ఏర్పడిన కరోనా వంటి సంక్షోభాల సమయంలో ప్రజలు ఐక్యంగా ఉండి వాటిని సమర్థవంతంగా ఎదుర్కొన్నారని.. అదేవిధంగా ఇప్పుడు కూడా వ్యవహరించాలని సూచించారు. కోటి మందికిపైగా భారత పౌరులు గల్ఫ్ దేశాల్లో నివసిస్తున్నారని ప్రధాని తెలిపారు. ప్రస్తుత సంక్షోభ సమయంలో వారికి ఆయా దేశాలు అండగా ఉంటున్నాయని.. ఇది చాలా గొప్ప విషయమని అన్నారు. గల్ఫ్ దేశాలకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు పేర్కొన్నారు. ప్రపంచ సంక్షోభ సమయంలో కాంగ్రెస్ రాజకీయాలు చేస్తోందని మోదీ కేరళలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మండిపడ్డారు. పశ్చిమాసియా యుద్ధంపై ఆ పార్టీ ప్రమాదకరమైన వ్యాఖ్యలు చేస్తోందని, అలాంటి ప్రకటనలు గల్ఫ్ దేశాల్లో ఉంటున్న దాదాపు కోటి మంది భారతీయులను ప్రమాదంలో పడేసే అవకాశం ఉందన్నారు. తెలంగాణలోని మంచిర్యాల జిల్లా ముదిగుంట గ్రామం జల సంరక్షణలో దేశానికే ఆదర్శమని మోదీ ప్రశంసించారు. "ముదిగుంటలో 400 కుటుంబాలు సామూహికంగా ఒక నిర్ణయం తీసుకున్నాయి. తమ ఇళ్లలోనే ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకున్నాయి. ఫలితంగా, అక్కడ భూగర్భ జలమట్టం పెరగడమే కాకుండా, కలుషిత నీటి వల్ల వచ్చే వ్యాధులు తగ్గాయి. ఇది నిజమైన ప్రజా ఉద్యమం." అని మోదీ కొనియాడారు. అలాగే, దేశ యువతను బడ్జెట్ రూపకల్పనలో భాగస్వాములను చేసే 'బడ్జెట్ క్వెస్ట్' కార్యక్రమంలో తెలంగాణ యువత ప్రతిభను చాటిందని తెలిపారు. సూర్యాపేటకు చెందిన కోట్ల రఘువీర్ రెడ్డి రైతుల సంక్షేమంపై రాసిన వ్యాసం తనను ఆకట్టుకుందని ప్రశంసించారు. యువత ఆలోచనలే దేశ వికాసానికి ఇంధనమని తెలిపారు.

క్రైమ్ న్యూస్
Crime News
తెలుగు దినపత్రిక



# భీంగల్ నుండి ఆర్మూర్ వరకు
# యదేచ్ఛగా అక్రమ ఇసుక రవాణా

**అడ్డుకున్న గ్రామస్తులు...**
**అక్రమ ఇసుక రవాణాకు కొమ్ముకాస్తున్న అధికారులపై చర్యలు చేపట్టేనా?**





**ఆర్మూర్, మార్చి 29 (** నిజామాబాద్ జిల్లాబాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండలంలో ఇసుకమాఫియా రెచ్చిపోతోంది. ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లకు,ప్రైవేటు ఇండ్లకు, సిసి డ్రైనేజ్, పలు అభివృద్ధి పనులకుమన ఇసుక మన వాహనం అమలు చేసింది. ఇసుకఅవసరం ఉన్న వ్యక్తులు మన వాహనంలో ప్రభుత్వంవిధించిన రుసుమును చెల్లించి నమోదు చేసుకుంటే,రెవెన్యూ అధికారులు నేరుగా ఇసుకను అందించాల్సిఉంటుంది. తెలంగాణ ప్రభుత్వం అప్పుల్లో నుండి,అప్పులు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతోసీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఆదాయం వచ్చేలా,అక్రమార్కులు ఆగడాలను నియంత్రించేలా మన ఇసుకమన వాహనం అమలు చేశారు. అయినప్పటికీ కొందరురాజకీయ నాయకులు అధికారులపై పైరవీలు చేస్తూ,అక్రమ ఇసుక రవాణా దారులకు కొమ్ముకాస్తూ, ఇటుపైరవీ కారులు, అక్రమ ఇసుక రవాణా దారులకుఅందినంత ముడుపులు దండుకుంటూ, సహకరిస్తున్నఅధికారులకు సైతం కొంత ముట్ట చెప్పుతూ అక్రమఇసుక రవాణా ఏదేచ్ఛగా కొనసాగేలా రాజకీయనాయకులు పైరవీలు చేస్తూ, అధికారులపై ఒత్తిడి తెచ్చి,తమ పెత్తనాన్ని చలాయిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతూ, మరోపక్క పైరవీలు చేస్తున్న రాజకీయనాయకులు అమాయకుల తమ ఉన్నత నాయకుల వద్దవ్యవహరిస్తూ మంచి రాజకీయ నాయకులుగా పేరుపొందుతున్నారు. దీంతో రెవెన్యూ, పోలీస్ అధికారులు,మైనింగ్, ఆర్టీవో అధికారులు సైతం కొమ్ముకాస్తుండడం,అక్రమ ఇసుక రవాణా కొనసాగిన తమకు ఏమీతెలియనట్లుగా, తెలిసిన ఏమి చూడనట్లుగా వ్యవహరిస్తుండడంతో, అక్రమ ఇసుక రవాణా మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది. సామాన్యుడికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇసుక దొరకడం గగనమవుతుంటే, అక్రమార్కులు మాత్రం అధికారుల అండదండలతో యథేచ్ఛగా దందాను కొనసాగిస్తున్నారు. తాజాగా భీమ్‌గల్ మండలం బడా భీమ్‌గల్ నుండి వేల్పూర్ మీదుగా సాగుతున్న అక్రమ ఇసుక రవాణాను అక్లూర్ గ్రామస్తులు అడ్డుకున్నారు. రాత్రి 9 గంటల సమయంలో ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను అక్లూర్ గ్రామ సర్పంచ్ జనార్ధన్, వీడీసీ సభ్యులు, గ్రామస్తులు అడ్డుకొని మండల అధికారులకు సమాచారం ఇచ్చినప్పటికీ స్పందించకపోవడంతో, గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకవేళ ప్రభుత్వ అనుమతులు ఉన్నప్పటికీ రాత్రి వేల ఇసుక రవాణా ఎలా కొనసాగుతుందని, రాత్రివేళ ఇసుక రవాణా కొనసాగుతుండడంతో తాము పడుకునే సమయంలో ఇళ్లలోకి దుమ్ము దూళి వస్తుందని, నిద్ర సైతం పట్టడం లేదని, చిన్నపిల్లలు అక్రమ ఇసుక రవాణా ట్రాక్టర్ల మోతలకు చిన్న పిల్లలు నిద్రపోవడం లేదని, బడా భీంగల్ నుండి ఆర్మూర్ వరకు అక్రమ ఇసుక రవాణా కొనసాగుతున్న, భీంగల్ మండల, వేల్పూర్ మండల, ఆర్మూర్ మండల తాసిల్దార్లు గాని, ఆయా గ్రామాల జిపిఓలు గానీ, ఆయా గ్రామాల కార్యదర్శులు గానీ, ఆయా గ్రామాలలో పెట్రోలింగ్ నిర్వహించే పోలీసులు గాని వారికి కనిపించడం లేదా, ఒకవేళ కనిపించిన ఎందుకు వాహనాలను సీజ్ చేయడం లేదని, అసలు పోలీసులు పెట్రోలింగ్ రాత్రివేళ చేస్తున్నారా, ఒకవేళ పోలీసులు పెట్రోలింగ్ చేస్తే, రాత్రి 7 గంటల నుండి ఉదయం 4 గంటల వరకు యదేచ్ఛగా ఇసుక రవాణా కొనసాగుతున్నప్పటికీ ఎందుకు పట్టించుకోవడం లేదని అనుమానాలను ఆయా గ్రామాల ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. పట్టుబడిన డ్రైవర్లను విచారించగా, తమకు భీమ్‌గల్ ఎం.ఆర్.ఓ. పర్మిషన్ ఇచ్చారని,పొంతన లేని సమాధానాలు చెప్పారు. తీరా తనిఖీ చేయగా వారి వద్ద కనీసం వే-బిల్‌గానీ, ప్రభుత్వానికి డీడీ కట్టిన రసీదులు గానీ లేకపోవడం గమనార్హం. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, జిల్లా సీపీ ప్రత్యేక దృష్టి సారించి, అక్రమాలకు కొమ్ముకాస్తున్న అధికారులపై పూర్తిస్థాయి విచారణ చేపట్టి, కఠిన చర్యలు చేపడితే ప్రభుత్వ పనులు సైతం సకాలంలో పూర్తవుతాయని, మళ్లీ ఇలాంటి సంఘటనలు తలెత్తవని ఆయా గ్రామాల స్థానికులు కోరుతున్నారు. జిల్లా అధికారులు ఎలాంటి చర్యలు చేపడతారని మూడు మండలాల ప్రజలు వేచి చూస్తున్నారు.

# సంస్కృతికి సాంప్రదాయానికి
# నిలయం ఆవాస విద్యాలయం

**44 సంవత్సరాలుగా ఆవాస సేవలు అభినందనీయం**
**మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్..**
**ఘనంగా విద్యారణ్య ఆవాస విద్యాలయం వార్షికోత్సవ వేడుకలు**






**జమ్మికుంట, మార్చి 29 :** ఎంతోమంది విద్యార్థులను అపర మేధావులుగా తీర్చిదిద్ది వారిని ఉన్నత స్థానాల్లోనిలబెట్టిన ఘనత శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయానికి దక్కుతుందని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్అన్నారు. ఆదివారం శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయం 44వ వార్షికోత్సవ వేడుకలు పాఠశాల ఆవరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చైర్మన్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ జమ్మికుంట పట్టణ పరిసర ప్రాంతవాసులకు 44 సంవత్సరాల నుండి ఎంతో మంది విద్యార్థినీ విద్యార్థులకు ఉన్నతస్థాయికి వెళ్ళేలా విద్యను అందించిన పాఠశాల వార్షికోత్సవానికి నన్ను ఆహ్వానించడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ పాఠశాలలో ఆచార్యులు విద్యతో పాటు పెద్దలను గౌరవించే విధానం సంస్కృతి సంప్రదాయాలు అందించే వాటిలో మొదటిది ఆవాస విద్యాలయం అని అలాగే విద్యార్థిని విద్యార్థులకు విద్యతో పాటు శారీరక,మానసిక ఉల్లాసం కోసం ఆటల పోటీల విషయంలో ముందు వరుసలో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ పాతకాల మౌనిక అనిల్,ప్రధానాచారులు,ఆచార్యులు, శ్రీనివాస్ రెడ్డి, ముక్క జితేందర్, ఆకుల రాజేందర్ పాల్గొన్నారు.

## పులిబొమ్మతో కోతులకు చెక్!



**కోదాడ,మార్చి** కోతుల బారినుంచి పంటలు మాత్రమే కాకుండా, ఇళ్లలోనూ ఆహారం కోసం దాడులు పెరుగుతున్న నేపథ్యంలో, నడిగూడెం మండలం వల్లపురం గ్రామస్తులు సృజనాత్మక పరిష్కారాని అన్వేషించారు. గ్రామ పొలిమేర వద్ద ఒక కుర్చీ ఏర్పాటు చేసి, దానిపై పెద్ద పులిబొమ్మను ఉంచి కోతులను భయపెట్టే ప్రయత్నం చేస్తున్నారు.. దీనిని అరికట్టడానికి పులిబొమ్మ ఐడియా చక్కగా పనిచేస్తుందేమో చూద్దాం" అని వారు తెలిపారు. గ్రామంలోని వృద్ధులు, యువత, పిల్లలు కలసి ఈ కార్యక్రమంలో భాగస్వామ్యంగా వ్యవహరిస్తున్నారు.

# వైభవంగా లక్ష తులసి అర్చన.. శ్రీ సుదర్శనఇష్టి యజ్ఞం



**మిర్యాలగూడ, మార్చి 29( :** మిర్యాలగూడ పట్టణంలోని ఎన్.ఎస్.పి. క్యాంపు మైదానంలోశ్రీ భాష్యకార సిద్ధాంత పీఠ వ్యవస్థాపక చార్యులు శ్రీ భూషిత శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీ రామచంద్ర రామానుజ జీయర్ స్వామివారి సంకల్పంతో వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్వహిస్తున్న శ్రీ మహాలక్ష్మి యాగము ఆదివారం (మూడవరోజు) ఉదయం 9:30 గంటలకు ప్రవచన వేదికపై పాడిపంటల సమృద్ధి కొరకు లక్ష్మీ నారాయణులకు లక్ష తులసిఅర్చన, ఇష్టి యాగశాలలో ప్రత్యేకంగా పూజ దోష నివారణ కొరకు సకల కార్య సిద్ధికి శ్రీ సుదర్శన ఇష్టి యజ్ఞం నిర్వహించారు. సాయంత్రం 6:30 గంటలకు గోపాలదేశిక పురస్కార సమర్పణ, అనంతరం వారి ప్రవచనం చెప్పారు. అన్నదానకార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాగ మహోత్సవ కమిటీ సభ్యులు తెలంగాణ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, మిల్లర్స్ కోశాధికారి గందె రాము, బండారు ఆగ్రో టెక్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బండారు కుశలయ్య, ప్రముఖ రైస్ మిల్లర్ రంగా శ్రీధర్, రైస్ మిల్లర్స్ ఉపాధ్యక్షులు గోళ్ళ రామ శేఖర్, చీదల్ల శ్రీనివాస్ (ఆయిల్) రేపాల పురుషోత్తం రెడ్డి గూడూరు శ్రీనివాసరావు, గుంటూరు చంద్రశేఖర్, వేజండ్ల మాధవి, చిలుకల రవికుమార్, జివిడి ప్రసాద్, కారంపూడి జానకి రాఘవచార్యులు, గుడిపాటి నాగేందర్ (గురు మోహన్) తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం కోసం ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించాలి

**మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు**


చైర్మన్ బండారు కుశలయ్య, రైస్ మిల్లర్స్ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, కోశాధికారి గందె రాము, ఆయిల్ శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ రేపాల పురుషోత్తంరెడ్డి ఉన్నారు.

**మిర్యాలగూడ మార్చి :** ప్రజల సంక్షేమం, ప్రాంత అభివృద్ధి కోసంఆధ్యాత్మిక కార్యక్రమాలు ఎంతో కీలకమని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావుపేర్కొన్నారు.శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీ రామచంద్ర రామానుజ జీయర్ స్వామి వారిసంకల్పంతో వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో ఎన్ఎస్పీ క్యాంపు రాజీవ్ స్టేడియంలోనిర్వహిస్తున్న శ్రీ మహాలక్ష్మి యాగంలో ఆదివారం మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల ఆధ్యాత్మికచైతన్యం పెరిగినప్పుడే సమాజంలో సుస్థిర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమం తన లక్ష్యమని, ఎల్లప్పుడూప్రజల మధ్య ఉండి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఇలాంటియాగాలు రాష్ట్రానికి శాంతి, సమృద్ధి తీసుకురావాలని కోరుకుంటూ, నిర్వాహకులనుఆయన అభినందించారు. భక్తులు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమంలోరాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, యాగ మహోత్సవ కమిటి

# ఘనంగా టిడిపి ఆవిర్భావం దినోత్సవ వేడుకలు



**మునుగోడు, మార్చి 29** మునుగోడు నియోజకవర్గం.మర్రిగూడమండల కేంద్రంలో టిడిపి ఆవిర్భావదినోత్సవం వేడుకలు టిడిపి మండలఅధ్యక్షులు దోమల వెంకన్న యాదవ్ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించారు.స్థానిక పాత బస్టాండ్ ఆవరణంలోఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసినివాళులు అర్పించారు. అనంతరంజండా ఆవిష్క రణ చేశారు. ఈ సందర్భంగా దోమల వెంకన్న మాట్లాడుతూ, 1982 మార్చి 29 టిడిపి పార్టీ తెలుగుజాతి ఆత్మగౌరవం కోసం, పేదల కోసం ఆవిర్భవించిందని ఆయన కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తాలూకా వ్యవస్థను రద్దుచేసి మండల వ్యవస్థను ప్రవేశపెట్టిన ఘనత ఎన్.టి.ఆర్ కే దక్కిందని ఆయన అన్నారు. 1994 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ (మిత్ర కూటమితో కలిసి) అత్యధికంగా 246 సీట్లు గెల్చుకుందని కాంగ్రెస్ పార్టీ కేవలం 26 సీట్లు గెలుచుకొని ప్రతిపక్ష పార్టీ హోదాను సైతం కోల్పోయిందని విమర్శించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సంపూర్ణ మద్యపాన నిషేధంను అమలు చేశారని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కార్యదర్శి పుప్పాల యాదయ్య, మండల బిసి సెల్ అధ్యక్షులు కాసాల అంజయ్య, మర్రిగూడ గ్రామ శాఖ అధ్యక్షులు గుణగంటి శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి దేవరకొండ సత్తయ్య, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు పోలె మల్లయ్య, లెంకలపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు వరికుప్పల శ్రీనివాస్, ఇందుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు వీరమళ్ళ మల్లేష్ గౌడ్, పిట్టల సత్తయ్య, ఖాసీం పాషా తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం.!





**పాలేరు మార్చి 29( :** నేలకొండపల్లి భక్త రామదాసుసొసైటీ వారి ఆధ్వర్యంలో వైరా లయన్ కంటి హాస్పటల్ వారి సహకారంతో సదాశివపురం గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించబడినది డాక్టర్ శ్యామ్ మరియు వరలక్ష్మి కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు 150 మంది పేషెంట్లను వైద్య పరీక్షలు చేశారు ఈ కార్యక్రమంలో సర్వీస్ సొసైటీ అధ్యక్షులు పచ్చ తిరుపతియ్య గ్రామ సర్పంచ్ సురేష్ క్యాంపు చైర్మన్ గెల జగన్ మోహన్ రావు వైస్ చైర్మన్ బెల్లంపల్లి శ్రీనివాసరావు కనపర్తి కోటేశ్వరరావు, వెంకటరమణ గుప్త కోశాధికారి దండ రవీంద్ర బాబు మాజీ చైర్మన్లు ఏటుకూరి వెంకట రామారావు పాలడుగు పూర్ణచంద్ర ప్రసాద్ ఎలమ ది లెనిన్ కొర్లకుంట్ల నాగేశ్వరరావు,వల్లం చెట్ల భాస్కరరావు మచ్చ రఘుపతి చావా గణపతి రావు కొడారు వెంకటాచారి షేక్ ఖాసిం సాహెబ్ రేలా నరసింహారెడ్డి నంచర్ల దేవి ప్రసాద్ ఓరుగంటి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

# బస్టాండులో చలి వేంద్రం ప్రారంబించిన సిఐ నవీన్




**కమలాపూర్ మార్చి 29 :** త్రినేత్ర వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కమలాపూర్ బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆదివారం స్థానిక సి ఐ పి నవీన్ ,గ్రామ సర్పంచ్ పబ్బు సతీష్ లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై దిలీప్ వార్డ్ సభ్యుడు రామ్ శెట్టి రాజయ్య, విశ్వభారతి హై స్కూల్ ప్రిన్సిపాల్ ఇంజాపూరి మధుబాబు, త్రినేత్ర వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు నాగుల ఆదిచరణ్, మాట్ల కళ్యాణ్, బత్తిని రవిచంద్ర, వెంగళ శివ తేజ, గాజుల దిలీప్ కుమార్, రాంశెట్టి సాయికృష్ణ, ముచ్చ సురేష్, పుప్పాల వినయ్ కుమార్, చేరాల నిత్యానంద సాయి, రాంశెట్టి రాజకుమార్, బాలసాని హరీష్, బైరి వెంకటరమణ ,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ భద్రకాళి వీరభద్ర కళ్యాణ మహోత్సవం





**కొల్చారం మార్చి 29( :** మండల కేంద్రమైనకొల్చారంలోని పురాతన ప్రసిద్ధి చెందిన ఆలయమైన శ్రీభద్రకాళి వీరభద్ర సమేత కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగాయి. శనివారం నాడు ఆలయంలో గణపతి పూజతో పూజలు ప్రారంభమయ్యాయి. అనంతరం గౌరీ పూజ, హోమం,నవగ్రహాల పూజా కార్యక్రమం అనంతరం పూజా కార్యక్రమంఅనంతరం సుంకు మొదలగు కార్యక్రమాలను నిర్వహించారు. ఆదివారం పురస్కరించుకొని వీరభద్ర ప్రస్తాయాన్నిమొదలుకొని వేద పండితుల మంత్రోచ్ఛరణలతొ అగ్నిగుండాల కార్యక్రమం ఘనంగా జరిగింది. తదుపరి ఘట్టంగా శ్రీ భద్రకాళి వీరభద్ర కళ్యాణం వేద పండితుల మంత్రం చలనతో బంజా నర్సప్ప కుటుంబ సమేతంగా స్వామి వారి కళ్యాణం నిర్వహించారు. తదనంతరం గ్రామ ప్రజలందరూ కళ్యాణ మహోత్సవంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి, అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో శివ స్వామి, సంగమేశ్వర స్వామి, బక్కయ్య స్వామి, యోగేశ్ స్వామి, మహేష్ స్వామి, ప్రవీణ్ స్వామి పండితుల గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఈ కళ్యాణ మహోత్సవం జరిగింది.

# రుద్రారంలో ఘనంగా ఉల్లాస్ పరీక్ష

**మల్హర్, మార్చి 29** మల్హర్ రావు మండలంలోనిరుద్రారం గ్రామంలో స్వయం సహాయక సంఘాల (నాం+)సభ్యులకు ఉల్లాస్ పరీక్షను ఘనంగా నిర్వహించారు.గ్రామంలోని మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సాహంగాపరీక్ష రాశారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ చంద్రగిరిసంపత్, ముఖ్య అతిథిగా హాజరై పరీక్ష నిర్వహణనుపరిశీలించారు. హెచ్ఎం మేడం శైలజ, పరీక్ష నిర్వహణలోభాగస్వామ్యమై సభ్యులకు అవసరమైన మార్గదర్శకత్వంఅందించారు. అలాగే (ఐకూూ) రజిత, రాజయ్య, మానస,అంగన్వాడీ టీచర్లు మమత, సుమలత, (జజ) ఇందారపురవికుమార్, కార్యక్రమంలో పాల్గొని ఏర్పాట్లను పర్యవేక్షించారు. పరీక్ష ప్రశాంత వాతావరణంలో నిర్వహించబడగా, సభ్యులుఎంతో శ్రద్ధగా ప్రశ్నలకు సమాధానాలు రాశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ మహిళల సాధికారత, విద్యా అభివృద్ధి కోసం ఉల్లాస్ పరీక్షలు ఎంతోదోహదపడతాయని పేర్కొన్నారు. గ్రామంలో విద్యపై ఆసక్తిపెరుగుతున్నదానికి ఈ కార్యక్రమం నిదర్శనమనితెలిపారు. మొత్తంగా ఈ ఉల్లాస్ పరీక్ష కార్యక్రమం గ్రామంలోచైతన్యాన్ని పెంపొందిస్తూ విజయవంతంగా ముగిసింది.



## ఎస్సై రామ్మూర్తిని మర్యాదపూర్వకంగా
# కలిసిన సూక్ష్మ కళాకారుడు విద్యాధర్

**చింతపల్లి, మార్చి 29(నినాదం) :** మండలంలోని కుర్మపల్లి గ్రామంలో కొలువుదీరిన శ్రీ కాళికాదేవి, శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వార్ల ఆలయ కమిటీ చైర్మన్, సూక్ష్మ కళాకారుడు, గిన్నిస్ బుక్ రికార్డు పొందిన ముంజంపల్లి విద్యాధర్ చారి ఆదివారం స్థానిక ఎస్సై ముత్యాల రామ్మూర్తిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన ఎస్ఐకి ఒక పెన్ ను బహుమతిగా అందజేశారు. ఆయన వెంట ఆ గ్రామ సర్పంచ్ కట్ట మహేష్, దార్ల ప్రభాకరాచారి, తదితరులు ఉన్నారు.



# ఘనంగా శ్రీ వెంకటేశుడి రథయాత్ర

**మహదేవపూర్ మార్చి 29,** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల కేంద్రంలోని మందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి రథయాత్ర ఆదివారం ఘనంగా నిర్వహించారు. శ్రీరామనవమి రోజున శ్రీ వెంకటేశ్వర స్వామి అలివేలు మంగళ కళ్యాణం జరిగిన తర్వాత ఆదివారం బొమ్మపూర్, బ్రాహ్మణపల్లి, మహదేవపూర్ పురవీధులలో శ్రీ వెంకటేశ్వర స్వామి అలివేలు మంగళ రథయాత్ర భాజా భజంత్రీలతో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్వామి వారికి పురవీధులలో హారతులతో స్వామివారికి స్వాగతం పలికారు.




# రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**ఎఐఆర్ టిడబ్ల్యూఎఫ్-సీఐటీయూ**
**మార్చి 30న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి : జిల్లా అధ్యక్షులు పి.ఊసన్న పిలుపు**



**పెబ్బేరు మర్చి 29** వనపర్తిజిల్లా పెబ్బేరు పట్టణం: రవాణారంగంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు ఎఐఆర్ టిడబ్ల్యూఎఫ్ - సీఐటీయూ చేయాలని జిల్లా అధ్యక్షులు పి.ఊసన్న డిమాండ్ చేశారు. రేపు మార్చి 30 హైదరాబాద్లో నిర్వహించనున్న "చలో హైదరాబాద్" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డ్రైవర్లు, కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాలక్ష్మి స్కీం వల్ల నష్టపోతున్న ఆటో, క్యాబ్ డ్రైవర్లకు నెలకు రూ. 4,500 ఆర్థిక సహాయం అందించాలని కోరారు. అలాగే ఓలా, ఉబర్, ర్యాపిడో, పోర్టర్ వంటి ప్రైవేట్ యాప్‌ల స్థానంలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన సహకార యాప్‌ను వెంటనే అమలు చేయాలని, దానిలో గూడ్స్ రవాణాను కూడా చేర్చాలని సూచించారు. మోటార్ వాహన చట్టం-2019ను కార్మికులకు అనుకూలంగా సవరించాలని, ఈఎస్ఐ, పీఎఫ్ చట్టాలను రోడ్డు రవాణా కార్మికులందరికీ వర్తించేలా చేయాలని డిమాండ్ చేశారు. ప్రమాద బీమాను రూ. 10 లక్షలకు పెంచాలని, రహదారులపై డ్రైవర్లకు అవసరమైన విశ్రాంతి, వసతి సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ఇంకా పెట్రోల్, డీజిల్ ధరలు, టోల్ చార్జీలను తగ్గించాలని, ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థల దోపిడీని అరికట్టాలని, చిన్న వాహన యాజమానులకు జాతీయ బ్యాంకుల ద్వారా సులభ రుణాలు ఇవ్వాలని కోరారు. ఆటో మీటర్ చార్జీలను పెంచడంతో పాటు కార్లకు కంపెనీలు నిర్ణయించే కిరాయి రేట్లను కూడా పెంచాలని తెలిపారు. పోలీసులు, ఆర్టీవో అధికారుల వేధింపులను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ, రేపు హైదరాబాద్లో జరిగే కార్యక్రమంలో డ్రైవర్ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



# జవాబుదారీతనం లేని పాలన

## ప్రజాస్వామ్య స్ఫూర్తికి తూట్లు పొడుస్తున్న పాలకుల ఆడంబరాలు మరియు చట్టాల అసంబద్ధత

**భారతదేశం స్వాతంత్ర్యం సిద్ధించి దశాబ్దాలు గడుస్తున్నా, నేటికీ పాలనలో జవాబుదారీతనం మరియు చట్టాల అమలులో పారదర్శకత అనేది అందని ద్రాక్షగానే మిగిలిపోయింది. దేశం ఆర్థికంగా ఎదుగుతున్నట్లు కనిపిస్తున్నా, క్షేత్రస్థాయిలో సామాన్య పౌరుడి పరిస్థితి మరియు పాలకుల జీవనశైలిని గమనిస్తే ప్రజాస్వామ్యం తన అసలు మార్గాన్ని తప్పుతోందా అన్న సందేహం కలుగుతోంది.**

ఎడిటోరియల్

ప్రస్తుతం దేశం ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాలు పాలకులకు మరియు ప్రజలకు మధ్య పెరుగుతున్న అగాధం. ఒకప్పుడు ప్రజాప్రతినిధులు అంటే ప్రజల కష్టాల్లో పాలుపంచుకునే వారని, కానీ నేడు వారు భారీ భద్రతా వలయాలు, విలాసవంతమైన కాన్వాయ్‌లు మరియు ప్రోటోకాల్ ఆడంబరాల మధ్య ఒక ప్రత్యేక లోకంలో విహరిస్తున్నారని చెప్పక తప్పదు. ఈ తరహా 'విడదీయబడిన సంస్కృతి' పాలకులను సామాన్యుడి వాస్తవ వేదనకు దూరం చేస్తోంది. ఒక పౌరుడు తన ప్రాథమిక అవసరాలైన రోడ్లు, తాగునీరు లేదా విద్యుత్ కోసం అధికారుల చుట్టూ తిరగాల్సి రావడం, ప్రతి చిన్న పనికి పాలకుల కనుసన్నలు అవసరమవ్వడం వ్యవస్థాగత వైఫల్యానికి పరాకాష్ట.

నిజమైన అభివృద్ధి చెందిన దేశాల్లో వ్యవస్థలు ఎవరి ఆదేశాల కోసం వేచి చూడకుండా స్వయంచాలితంగా పనిచేస్తాయి. కానీ మన దగ్గర ప్రతి చిన్న ప్రజా సమస్యపై స్పందించడానికి కూడా ఒక విపత్తు సంభవించే వరకు లేదా ఉన్నతాధికారులు తనిఖీకి వచ్చే వరకు యంత్రాంగం కదలకపోవడం విచారకరం. విధుల్లో నిర్లక్ష్యం వహించే అధికారులపై కేవలం బదిలీలతో సరిపెట్టకుండా, వారిపై కఠినమైన శిక్షలు అమలు చేయడంతో పాటు భవిష్యత్తులో ఎక్కడా బాధ్యతలు చేపట్టకుండా అనర్హత వేటు వేయాలి. అప్పుడే వ్యవస్థలో బాధ్యత, భయం పెరుగుతాయి. అధికారం అనేది కేవలం ఓట్లు దండుకోవడానికి లేదా హోదాను అనుభవించడానికి కాదని, అది ప్రజలకు సేవ చేయడానికి దక్కిన పవిత్రమైన బాధ్యత అని నేతలు గుర్తించాల్సిన సమయం ఆసన్నమైంది.

మరోవైపు, ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే పేరుతో కార్పొరేట్ చట్టాల్లో ప్రభుత్వం తీసుకొస్తున్న మార్పులు విమర్శలకు దారితీస్తున్నాయి. వ్యాపార నిర్వహణను సులభతరం చేయడం కోసం సాంకేతిక లోపాలకు క్రిమినల్ శిక్షలను తొలగించి, సివిల్ జరిమానాలుగా మార్చడం పైకి ఆశాజనకంగా కనిపించినా, అందులోని లోపాలు సామాన్య వ్యాపారులను ఇబ్బంది పెట్టేలా ఉన్నాయి. నివేదికల సమర్పణలో ఆలస్యం వంటి చిన్నపాటి పొరపాట్లకు భారీ జరిమానాలు విధిస్తూ, కంపెనీల మూలాలనే దెబ్బతీసే నిధుల మళ్లింపు వంటి తీవ్రమైన నేరాలకు మాత్రం శిక్షలు అంత ప్రభావవంతంగా లేకపోవడం చట్టం యొక్క అసమతుల్యతను ఎత్తి చూపుతోంది. చట్టం అనేది తప్పు యొక్క తీవ్రతను బట్టి ఉండాలి తప్ప, కేవలం జరిమానాల వసూలే లక్ష్యంగా ఉండకూడదు. అలాగే, న్యాయస్థానాల పరిధిని తగ్గించి ప్రభుత్వ అధికారులకు శిక్షలు వేసే అధికారం అప్పగించడం వల్ల పారదర్శకత లోపించే ప్రమాదం ఉంది. అధికారుల విచక్షణపై నిర్ణయాలు ఆధారపడినప్పుడు పక్షపాతానికి తావుంటుంది, ఇది దీర్ఘకాలంలో వ్యవస్థకు నష్టం కలిగిస్తుంది.

దేశ భవిష్యత్తుకు వెన్నెముకగా నిలవాల్సిన యువత నేడు బాధ్యతారాహిత్యం మరియు విలాసాల వైపు మళ్లుతుండటం ఆందోళనకరమైన విషయం. సంపన్న యువత విలాసవంతమైన వాహనాల్లో వేగంగా ప్రయాణిస్తూ నిబంధనలను అతిక్రమిస్తున్న ఉదంతాలు సమాజంలో నైతిక విలువల పతనాన్ని సూచిస్తున్నాయి. ఈ అనంతమైన యువశక్తిని దేశ నిర్మాణం, ఆవిష్కరణలు మరియు సామాజిక సమస్యల పరిష్కారం వైపు మళ్లించడంలో పాలక వ్యవస్థలు సరైన దిశానిర్దేశం చేయలేకపోతున్నాయి. ప్రజాస్వామ్యం అంటే కేవలం ఐదేళ్లకోసారి ఓటు వేయడం మాత్రమే కాదు, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం మరియు పారదర్శకమైన పాలనను అందించడం.

ముగింపుగా చెప్పాలంటే, ఆడంబరాలు మరియు ఆర్భాటాల కంటే బాధ్యతకే ప్రాధాన్యతనిచ్చే రోజు వచ్చినప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం సాకారం అవుతుంది. నెల్సన్ మండేలా అన్నట్లు, ఒక దేశం దాని ఉన్నత పౌరులను ఎలా చూస్తుందనే దానికంటే, దాని దిగువ స్థాయి పౌరులను ఎలా గౌరవిస్తుందనే దానిపైనే ఆ దేశ గొప్పతనం ఆధారపడి ఉంటుంది. పాలకుల చుట్టూ ఉన్న కంచెలు తొలగిపోయి, సామాన్యుడికి చేరువైనప్పుడే వ్యవస్థలో మార్పు మొదలవుతుంది. చట్టాలు పారదర్శకంగా, తప్పు తీవ్రతకు అనుగుణంగా ఉంటూ, అధికారులు బాధ్యతతో పనిచేసినప్పుడే భారతదేశం ప్రపంచ వ్యాప్తంగా ఒక ఆదర్శవంతమైన శక్తిగా నిలుస్తుంది. ఆ లక్ష్యం దిశగా పాలకులు, అధికారులు మరియు పౌరులు తమ వంతు బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వహించాల్సిన అవసరం ఉంది.




వెంక గారి భూమయ్య
సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ
9848559863


# తొలి తెలుగు సినీ కథా నాయకురాలు కమలాబాయి

## మార్చి 30... సురభి కమలాబాయి వర్ధంతి





సురభి కమలాబాయి (1907 – 1971) తొలి తెలుగు సినిమా నటీమణి, గాయని. ఆమె 1931లో హెచ్.ఎం.రెడ్డి నిర్మించిన తొలి తెలుగు టాకీ చిత్రము భక్తప్రహ్లాద లో లీలావతి పాత్ర ధరించారు.

కమలాబాయి 1907లో సురభి నాటక కళాకారుల కుటుంబములో జన్మించారు. ఆమె తండ్రి కృష్ణాజీరావు. తల్లి వెంకూబాయి కమలాబాయితో గర్భవతిగా ఉండి ఒక నాటకములో దమయంతి పాత్ర వేస్తున్నప్పుడు పురిటినొప్పులు రాగా తెరదించి ఆ రంగస్థలము పైనే కమలాబాయిని ప్రసవించడం విశేషం. ప్రేక్షకులు ఇదికూడా నాటకములో భాగమనుకొన్నారు. అసలు విషయం తెలిసిన తర్వాత ప్రేక్షకులు చంటిబిడ్డ మీద డబ్బుల వర్షం కురిపించారు.

రంగస్థల కుటుంబంలో పుట్టిన కమలాబాయికి చిన్నప్పటి నుండే నటన అలవాటయింది. బాల్యంలో కృష్ణుని, ప్రహ్లాదుని పాత్రలు వేస్తుండే వారు. యుక్త వయసు వచ్చిన తర్వాత మగ పాత్రలు ఆపేసి ఆడ పాత్రలు ధరించడం ప్రారంభించారు. అందరూ మహిళలే నటించి విజయవంతమైన సావిత్రి నాటకంలో ఆమె సావిత్రి పాత్రను పోషించారు.

బాల్యం నుంచి రంగస్థల నటిగా ఎదుగుతూ హెచ్.ఎం.రెడ్డి రూపొందించిన తొలి టాకీ చిత్రం 'భక్త ప్రహ్లాద'లో హిరణ్య కశపునిగా నటించిన మునిపల్లె వెంకట సుబ్బయ్య సరసన లీలావతిగా ఆమె పరిచయమయ్యారు. సర్వోత్తమ బదామి దర్శకత్వంలో సాగర్ ఫిలింస్ రూపొందించిన 'పాదుకా పట్టాభిషేకం'లో సీతగా అద్దంకి శ్రీరామ మూర్తి సరసన, సాగర్ ఫిలింస్ బాదామి సర్వోత్తంతో రూపొందించిన 'శకుంతల'లో శకుంతలగా యడవల్లి సూర్యనారాయణతో నటించారు. బి.వి.రామానందం దర్శకత్వంలో కృష్ణా ఫిలింస్ నిర్మించిన 'సావిత్రి'లో సావిత్రిగా టైటిల్ రోల్ పోషించారు. సరస్వతి సినీ టోన్ నిర్మించిన 'పృథ్వీపుత్ర'లో ఓ ముఖ పాత్ర పోషించారు.

కమలాబాయి ప్రతిభ గురించి విని, ప్రత్యక్షంగా చూసి ముగ్ధురాలైన సాగర్ ఫిల్మ్ అధినేత కమలాబాయిని బొంబాయికి ఆహ్వానించారు. అక్కడే పదేళ్లపాటు ఉండి సాగర్ ఫిల్మ్ నిర్మించిన సినిమాలలో నటించింది. మహాభారతం వంటి 25 చిత్రాలలో ఆమె నటించారు.

1939లో విడుదలైన భక్తజయదేవ సినిమాతో మళ్ళీ తెలుగు సినిమాలలో నటించడం ప్రారంభించారు. విశాఖ పట్నం లోని ఆంధ్రా సినీ టోన్ అనే చిత్ర నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో రూపుదిద్దుకున్న ఆ చిత్రాన్ని తెలుగు, బెంగాలీ భాషలలో నిర్మించారు. ఈ రెండు భాషలలోనూ కమలాభాయే కథానాయకి. ఆ చిత్రంలో రెంటచింతల సత్యనారాయణ, సురభి కమలాబాయి ముఖ్య పాత్రధారులు. ఆ చిత్రానికి హిరేన్ బోస్ అనే బెంగాలీ ఆయన దర్శకుడు. అయితే ఆయన సాంకేతిక పరిజ్ఞానం అంతంత మాత్రం కావడంతో చిత్ర నిర్మాణం సరిగా సాగలేదు. నిర్మాణం ఆగిపోయి నిర్మాతలకు భారీగా నష్టం వచ్చే పరిస్థితిలో కథానాయిక పాత్ర ధరించడంతో పాటు దర్శకత్వం, ఎడిటింగ్ కూడా తనే నిర్వహించి, చిత్రాన్ని పూర్తి చేసి అందర్నీ ఆశ్చర్యపరచారు కమలాబాయి. అయితే చిత్రం టైటిల్స్ లో మాత్రం దర్శకుడిగా హిరెన్ బోస్ పేరే కనబడుతుంది.

అలాగే తొలి ద్విభాషా చిత్రమైన తుకారాం (1940) తెలుగు వెర్షన్లో ఆమె నటించారు. అప్పటి వరకు కథానాయకి పాత్రలు పోషించిన కమలాబాయి ఆ తర్వాత సినిమాలలో కారెక్టర్ రోల్సు వెయ్యటం ప్రారంభించారు. ఈ విధంగా నటించిన సినిమాలలో పత్ని, మల్లీశ్వరి, లక్ష్మమ్మ, పాతాళభైరవి, సంక్రాంతి, అగ్నిపరీక్ష ముఖ్యమైనవి.

కమలాబాయి సినిమాల ద్వారా సంపాదించిన డబ్బు ముప్పై వేలను భవిష్యత్తు అవసరాలకై ఒక బ్యాంకులో డిపాజిట్టు చేయగా, ఆ బ్యాంకు దివాళా తీసి, తన డబ్బు కోల్పోయి చివరి దశలో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వయసు మీదపడి సినిమాలలో అవకాశాలు సన్నగిల్లినా ఇంట్లో ఊరకే కూర్చోలేక తన అక్క కూతురైన సురభి బాలసరస్వతితో పాటు షూటింగులకు వెళుతుండే వారు. అలా ఆర్థిక ఇబ్బందులో అవసాన దశలో 1971, మార్చి 30న మరణించారు.

భక్తప్రహ్లాద (1931) – లీలావతి; శకుంతల (1932); పాదుకా పట్టాభిషేకం (1932) – సీతాదేవి; సావిత్రి (1933); పృథ్వీపుత్ర (1933); షెహర్ కా జాదూ (1934) – లైలా; ద్రౌపదీ మానసంరక్షణం (1936); దో దివానే (1936); బేఖరాబ్ జాన్ (1936); తుకారాం (1938); భక్త జయదేవ (1938); భూకైలాస్ (1940); మంగళ (1951); పాతాళభైరవి (1951); మల్లీశ్వరి (1951); దేవదాసు (1953); మాంగల్య బలం (1958); పెళ్లినాటి ప్రమాణాలు (1958); జయభేరి (1959); వాగ్దానం (1961); తదితర చిత్రాలలో విభిన్న పాత్రలు పోషించారు.


రామ కిష్టయ్య సంగన భట్ల
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్
9440595494


## బ్రహ్మాండ నాయకునికి

# బ్రహ్మోత్సవ శోభ

## శ్రీనివాసుడి సాలకట్ల వసంతోత్సవాలు.. మూడు రోజుల పాటు వార్షిక ఉత్సవాలు

తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి ఉత్సవాలు అనగానే భక్త జన ప్రవాహం, తన్మయత్వంతో మిన్నంటేలా వారు చేసే గోవింద నామ స్మరణ, మాడ వీధుల్లో దేవేరులతో స్వామి ఊరేగింపులూ, సాటిలేని వైభవంతో సాగే వాహన సేవలు కళ్ళ ముందు కదులుతాయి. సదరు స్వామివారిని వివిధ రూపాల్లో, అవతారాల్లో దర్శనం చేసుకున్న వారికి అనుకున్న కార్యాలు దిగ్విజయంగా పూర్తి కావడంతో పాటు.. పుణ్యఫలాలు సిద్ధిస్తాయని భక్తుల నమ్మకం. తిరుమల చరిత్రలో, వందల ఏళ్ళ నుంచీ వివిధ ఉత్సవాల నిర్వహణ జరుగుతున్నది. ఎందరో రాజులు, ఆర్కాటు నవాబులు, ఈస్టిండియా కంపెనీ ప్రతినిధులు, బ్రిటిష్ అధికారులు, తర్వాత హథీరాం మహంతుల హయాంలో ఉత్సవాలు కొనసాగాయి. పురాణాలు, శాసనాల ఆధారంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు 6వ శతాబ్దంలో ప్రారంభమైనట్లు తెలుస్తోంది. చక్రవర్తులు, మహరాజులు తమ విజయ పరంపరలకు గుర్తుగా తిరుమలేశుని బ్రహ్మోత్సవాల పేరుతో వైభవంగా ఉత్సవాలను నిర్వహించేవారు. క్రీ.శ.614లో పల్లవరాణి సమవాయ్( పేరిందేవి) మనవాళ పెరుమాళ్ అనే వెండి భోగ శ్రీనివాసమూర్తి విగ్రహాన్ని తిరుమల ఆలయానికి బహుకరించింది. పెరటాసి నెలలో (కన్యామాసం) జరిగే బ్రహ్మోత్సవాలకు ముందు ఈ వెండి విగ్రహాన్ని పురవీధుల్లో ఊరేగించేవారు. ఆ తరువాత క్రీ.శ.1254 చైత్ర మాసంలో తెలుగు పల్లవరాజు విజయ గండ గోపాల దేవుడు, క్రీ.శ.1328 ఆషాఢమాసంలో ఆడి తిరునాళ్ల పేరుతో త్రిభువన చక్రవర్తి తిరువేంకట యాదవ రాయలు, క్రీ.శ.1429 ఆశ్వయుజ మాసంలో వీర ప్రతాప దేవరాయలు, క్రీ.శ.1446లో మాసి తిరునాళ్ల పేరుత హరిహరి రాయలు, క్రీ.శ.1530లో అచ్యుతరాయ బ్రహ్మోత్సవంగా అచ్యుత రాయలు, ఉత్సవాలు నిర్వహించేవారని చరిత్ర చెబుతోంది. క్రీ.శ.10వ శతాబ్దంలో తిరుమలలో 11 రోజుల పాటు బ్రహ్మోత్సవాలు జరిగేవి. ఉత్సవాల్లో ఉగ్ర శ్రీనివాసమూర్తిని ఉత్సవ విగ్రహంగా వినియోగించేవారు. క్రీ.శ.1339 నుంచి మలయప్ప కోనలో లభించిన మలయప్ప



స్వామిని ఉత్సవ విగ్రహాలుగా తయారు చేసి ఉత్సవాలు నిర్వహించడం జరుగుతోంది. ఒకప్పుడు నెలకొకటి చొప్పున ప్రతి ఏటా పన్నెండు బ్రహ్మోత్సవాలు కూడా జరిగేవని చరిత్ర చెబుతోంది.

కొన్ని ఇబ్బందులు, సమస్యల కారణంగా ఏడాదికి ఒకసారి, అధిక మాసంలో రెండు సార్లకు బ్రహ్మోత్సవాలు పరిమితం అయ్యాయి. ఈ వేడుకల్లో శ్రీ వేంకటేశ్వరుడు తిరుమాడ వీధుల్లో విహరిస్తూ భక్త కోటికి దర్శన భాగ్యాన్ని కల్పిస్తున్నాడు. ఎలాంటి పరిస్థితులు తలెత్తినప్పటికీ శ్రీవారి బ్రహ్మోత్సవాలను రద్దు చేయడం కానీ, ఏకాంతంగా నిర్వహించడం కానీ తిరుమల క్షేత్ర చరిత్రలో లేదు. అలాగే కలియుగ వైకుంఠంలా అలరారుతోన్న తిరుమలలో ఏడాది వార్షిక (సాలకట్ల) బ్రహ్మోత్సవాలతో పాటు, ఏటా వసంతోత్సవాలు సాంప్రదాయ రీతిలో కన్నుల పండువగా కొనసాగు తాయి. నున్నాయి. చైత్ర మాసంలో తిరుమల శ్రీవారి ఆలయంలో మార్చి 30 నుండి ఏప్రిల్ 1వ తేదీ వరకు మూడు రోజులపాటు సాలకట్ల వసంతోత్సవాలు అత్యంత వైభవంగా జరుగనున్నాయి.

ప్రతి సంవత్సరం చైత్రశుద్ధ పౌర్ణమికి ముగిసేటట్లుగా ఈ ఉత్సవాలు మూడు రోజులపాటు నిర్వహించడం ఆనవాయితీ. మార్చి 30 తేదీన ఉదయం 6.30 గంటలకు శ్రీదేవి భూదేవి సమేతంగా శ్రీ మలయప్ప స్వామివారు నాలుగు మాడవీధులలో ఊరేగుతారు. అనంతరం వసంతోత్సవ మండపానికి వేంచేపు చేసి, ఇక్కడ వసంతోత్సవ అభిషేక నివేదనలు పూర్తయిన అనంతరం తిరిగి ఆలయానికి చేరుకుంటారు.

రెండవ రోజు 31న శ్రీ భూ సమేత శ్రీ మలయప్ప స్వామి వారు ఉదయం 8 నుండి 10 గంటల వరకు బంగారు రథాన్ని అధిరోహించి తిరుమాడ వీధులలో ఊరేగుతారు. అనంతరం వసంత మండపంలో అర్చకులు వసంతోత్సవాన్ని నిర్వహిస్తారు. చివరిరోజు ఏప్రిల్ 1న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్ప స్వామి వారితో పాటుగా శ్రీ సీతా రామ లక్ష్మణ ఆంజనేయ స్వామి ఉత్సవర్లు, శ్రీ రుక్మిణి సమేత శ్రీకృష్ణస్వామి ఉత్సవ మూర్తులు వసంతోత్సవ వేడుకల్లో పాల్గొని తిరిగి సాయంకాలానికి ఆలయానికి చేరుకుంటారు.

ఈ సందర్భంగా ప్రతి రోజు మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహిస్తారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు, చందనంతో అభిషేకం చేస్తారు. కాగా ప్రతి రోజు సాయంత్రం 6 నుండి 6.30 గంటల వరకు ఆస్థానం ఘనంగా నిర్వహిస్తారు. వసంత ఋతువులో శ్రీ మలయప్ప స్వామివారికి జరిగే ఈ ఉత్సవానికి 'వసంతోత్సవ'మని పేరు ఏర్పడింది. ఈ క్రతువులో సుగంధ పుష్పాలను స్వామికి సమర్పించటమే కాక వివిధ ఫలాలను కూడా నివేదించడం ఈ వసంతోత్సవంలో ప్రధాన ప్రక్రియ. వసంతోత్సవాన్ని పురస్కరించుకొని కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది.


రామ కిష్టయ్య సంగన భట్ల
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్
9440595494


## నవ్వులను నరికేసి

తొలి నాళ్లలో ఆమె నవ్వుల కొలనులో
నన్ను నెట్టేసి సంబరాల జలకాలాడించేది
ఇప్పుడు ఆమె ఆ నవ్వులను నరికేసి
నాకు నరకాన్ని సోపతి చేసింది
మొదట్లో నా పెయ్యి చుట్టూ వైఫై లా
వ్యాపించి నాకు ఊపిరాడకుండా చేసేది
ఇప్పుడు మాటల సూదులను గుచ్చుతూ
నా పెయ్యినంతా ఆమె జల్లెడ చేస్తుంది

ప్రతీ మాటకు తప్పును తవ్వి తీస్తూ
నా కంటి మీద కునుకు లేకుండా చేస్తూ
సూర్యకాంతంలా చిందులు వేస్తుంది
కోపానికి కేరాఫ్ గా మారి పేటెంట్
తీసుకుంది

నిజంగా ఆమె హృదయం ఆకాశ మంతా
విశాలమైనది సముద్ర మంతా లోతైనది
మాట కఠినమైనా మనసు మాత్రం వెన్న
దాన గుణంలో ఆమె ధర్మరాజుకు చెల్లెలు

సముద్రంలో ఆటుపోటులు వస్తూనే
ఉంటాయి కానీ సముద్రం మాత్రం స్థిరంగా
ఉంటుంది
చీకటి , రాత్రులు వస్తూనే ఉంటాయి కానీ
కాలం మాత్రం సాగిపోతూనే ఉంటుంది
అలానే మన స్నేహంలో అనుమానాలు,
అపోహలు వస్తూనే ఉంటాయి మనం
కూడా
అర్థం చేసుకోవాలి ఆగం కాకూడదు

మన కలయిక కాలానికి
కన్ను కుట్టినట్లుంది
అన్నారం షరీఫ్ లో కందూరు చేయిస్తా
మనల్ని చూసి జనాలకు ఎర్రి లేచినట్లుంది
ఖిలా వరంగల్ లో ఒక తాయతను కట్టిస్తా
సమ్మక్క సారక్క దగ్గర యాటను కోయించి
శంభునిపేట లో ఇఫ్తార్ విందును ఇచ్చేస్తా

నా సామ్రాజ్యానికి నిన్ను రాణిని చేసి
షాజహాన్ అసూయపడేలా వరంగల్
చౌరస్తాలో మరో తాజ్ మహల్ ను నిర్మిస్తా
మన తీపి గుర్తులన్నీ ఒక దగ్గర కుప్పపోసి
పబ్లిక్ గార్డెన్ లో ఒక మ్యూజియాన్ని నిర్మిస్తా
నీ అందమైన రూపాన్ని అక్షర రూపం
చేసేసి
కాళిదాసు కుళ్ళుకునేలా ఒక అందమైన
కావ్యాన్ని రాసేస్తా



✍ తాటిపాముల రమేశ్ (తార )
7981566031


## జన హృదయాలలో సుస్థిర స్థానాన్ని

# సంపాదించుకున్న ఆనంద్ బక్షి

**మార్చి 30...ఆనంద్ బక్షి వర్ధంతి**

638 హిందీ సినిమాలకు 3500లకు పైగా పాటలను వ్రాసిన రికార్డు ఆయనకే సొంతం. ఉత్తమ గేయ రచయితగా ఫిల్మ్‌ఫేర్ పురస్కారానికై 40 సార్లు ప్రతిపాదింప బడి, 4 పర్యాయాలు ఉత్తమ గేయ రచయితగా ఫిల్మ్‌ఫేర్ పురస్కారం దక్కించుకున్న ఘనత ఆయనదే. అయిదు దశాబ్దాల నాడు నాటి సినీ ప్రేక్షకులకు, పాటల శ్రోతలకు సుపరిచితమైన పేరు ఆయనది. నాడు పేరుమోసిన ఎందరో సంగీత దర్శకులు ఆయన రచనలకు బాణీలు సమకూర్చగా, ఎందరో సినీ నేపథ్య గాయకులు పాటలు పాడారు. ఆయనే అనేకానేక జనరంజకమైన పాటలను రచించి జన హృదయాలలో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్న సుప్రసిద్ధ హిందీ సినీ కవీ ఆనంద్ బక్షి. ఆనంద్ బక్షి (బక్షి ఆనంద్ ప్రకాష్ వైద్) ప్రస్తుతం పాకిస్థాన్‌లో ఉన్న రావల్పిండిలో 1930, జూలై 21న జన్మించారు. ఇతని పూర్వీకులు రావల్పిండి సమీపంలో ఉన్న కుర్రీ గ్రామానికి చెందిన మోహ్యాల్ బ్రాహ్మణులు. వారి మూలాలు కాశ్మీర్‌లో ఉన్నాయి. ఇతడు 5 సంవత్సరాల వయసులో ఉన్నప్పుడు ఆయన తల్లి సుమిత్ర మరణించింది. దేశ విభజన సమయంలో ఆయన కుటుంబం పూనే, మీరట్‌ల గుండా ప్రయాణించి ఢిల్లీకి వలస వచ్చి, అక్కడ స్థిరపడింది. అయన ప్రాథమిక విద్య అనంతరం భారతీయ సైన్యంలో చేరారు. చిన్నతనం నుండే కవిత్వం వ్రాయాలని ఉబలాటం ఉండేది.




అయితే సైన్యంలో సమయం దొరకక ఎక్కువగా వ్రాయడానికి కుదరలేదు. సమయం చిక్కినప్పుడల్లా కవిత్వం వ్రాసేవారు. తన పాటలను సైన్యంలో స్థానిక కార్యక్రమాలలో ఉపయోగించే వారు. సైన్యంలో ఎక్కువ కాలం పనిచేశారు. బక్షీ హిందీ సినిమాలలో రచయితగా, గాయకుడిగా పేరు తెచ్చు కోవాలని రంగ ప్రవేశం చేసినా, చివరకు గేయ రచయితగానే రాణించారు. బ్రిజ్‌మోహన్ సినిమా భలా ఆద్మీ (1958) చిత్రంతో ఆయనకు గీత రచయితగా గుర్తింపు వచ్చింది. 1956 నుండి 1962 వరకు కొన్ని చిత్రాలకు పని.చేసినా 1962లో మెహెందీ లగీ మేరీ హాత్తో ఆయన విజయ పరంపర ప్రారంభ మయ్యింది. ఆయన మొత్తం 638 హిందీ సినిమాలకు 3500లకు పైగా పాటలను వ్రాశారు. భక్షీ పాటలకు లక్ష్మీ కాంత్ ప్యారేలాల్, ఆర్.డి.బర్మన్, కళ్యాణ్‌జీ ఆనంద్‌జీ, ఎస్.డి.బర్మన్, అను మాలిక్, రాజేష్ రోషన్, ఆనంద్ మి లింద్ మొదలైన సంగీత దర్శకులు బాణీలు కూర్చగా, షంషాద్ బేగం, ఇలా అరుణ్, ఖుర్షీద్ బావ్రా, అమీర్ బాయి కర్ణాటకి, సుధా మల్హోత్రా, కిశోర్ కుమార్, శైలేంద్ర సింగ్, కుమార్ సానూ, కవితా కృష్ణమూర్తి వంటి అనేక మంది గాయనీ గాయకులు పాటలను గానం చేశారు. భక్షీ వ్రాసిన పాటలలో 1972లో వచ్చిన హరేరామ హరేకృష్ణ చిత్రంలోని దమ్ మారో దమ్ పాట ఇతడిని ప్రతిభావంతుడైన రచయితగా నిలబెట్టింది. ఆయన గీతరచన చేసిన చిత్రాలలో బాబీ, అమర్ ప్రేమ్, ఆరాధన, జీనే కీ రాహ్, మేరా గావ్ మేరా దేశ్, ఆయే దిన్ బహార్ కే, ఆయా సావన్ ఝూమ్‌కే, సీతా ఔర్ గీతా, షోలే, ధరమ్ వీర్, నగీనా, లమ్హే, హమ్, మొహ్రా, దిల్ వాలే దుల్హనియా లేజాయేంగే, పర్‌దేశ్, దుష్మన్, తాళ్, మొహబ్బతే, గదర్: ఏక్ ప్రేమ్ కథ, యాదే వంటి అనేక విజయ వంతమైన చిత్రాలున్నాయి. ఊపిరితిత్తులు, గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతు, బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్‌తో 2002, మార్చి 30వ తేదీన తన 71వ యేట మరణించారు. ఆయన రచించిన పాటలున్న చివరి సినిమా మెహబూబా మరణానంతరం విడుదలయ్యింది.


రామ కిష్టయ్య సంగన భట్ల
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్
9440595494


# ప్రమాదకర మానసిక రుగ్మత - బైపోలార్ డిజార్డర్

## (30 మార్చి "ప్రపంచ బైపోలార్ దినోత్సవం" సందర్భంగా)

ఒక రకమైన మానసిక ఆరోగ్య రుగ్మతను "బైపోలార్ డిసార్డర్" అని అర్థం చేసుకోవాలి. ఈ రుగ్మత కలిగిన వ్యక్తి తీవ్రమైన మానసిక స్థితి మార్పులను ప్రదర్శిస్తాడు. ఈ రకమైన మానసిక స్థితి మార్పుల్లో మేనియా (భావోద్వేగ అల్ప దశలు – డిప్రెషన్), హైపోమేనియా (భావోద్వేగ ఉన్నత దశలు) అని రెండు రకాలుగా ఉంటాయి. బైపోలార్ డిజార్డర్ రకాల్లో ఉన్మాద దశలు, డిప్రెసివ్ దశలు, సైకోథైమిక్ డిజార్డర్స్ ఉంటాయి. సాధారణ హైపోమేనియా స్థితుల్లో రోగ లక్షణాలు కార్యాచరణ పెరగడం, నిద్ర తగ్గడం, వేగంగా మాట్లాడడం, ఆలోచనలు వేగంగా రావడం, ఆవేశపూరిత నిర్ణయాలు తీసుకోవడం గమనించవచ్చు. సాధారణ డిప్రెషన్ స్థితుల్లో నిరాశ, అలసట, ఆసక్తి లేకపోవడం, ఏకాగ్రతలో ఇబ్బందులు, నిద్ర/ఆకలిలో మార్పులు లాంటి రోగ లక్షణాలు కలిపిస్తాయి.



**ప్రపంచ బైపోలార్ దినోత్సవం:**

బైపోలార్ డిజార్డర్‌కు కారణాలుగా జన్యుపరమైన, మెదడు రసాయన అసమతుల్యత, పర్యావరణ ప్రభావాలు దోహదపడతాయి. బైపోరార్ రుగ్మతలకు సరైన చికిత్సల్లో మానసిక స్ాితిని స్థిరపరిచే మందులు, కౌన్సిలింగ్, జీవనశైలి/ఒత్తిడి నిర్వహణ వ్యూహాలు, క్రమబద్ధమైన మానసిక పర్యవేక్షణ లాంటివి ఆచరిస్తారు. బైపోలార్ డిజార్డర్ పట్ల ప్రజల్లో అవహాహన కల్పించడంతో పాటు అపోహలు తొలగించడానికి ప్రతి ఏటా 30 మార్చి రోజు "ప్రపంచ బైపోరడలార్ దినోత్సవం (వరల్డ్ బైపోలార్ డే)" పాటించడం ఆనవాయితీగా మారింది. ఈ రోజున విద్యాలయాల్లో అవగాహన కార్యక్రమాలు, రోగులకు మద్దత్తు ఇవ్వడం, వైద్య సేవలు అందుబాటులో ఉంచడం విధిగా జరగాలి. బైపోలార్ డిజార్డర్‌తో బాధపడిన ప్రఖ్యాత పాశ్చాత్య కళాకారుడు "విన్సెంట్ వాన్ గోహ్" జన్మదినం సందర్భంగా ఈ దినోత్సవాన్ని జరుపుకోవడం కొనసాగుతున్నది. ప్రపంచ బైపోలార్ దినం–2026 ఇతివృత్తంగా "బైపోలార్ స్ట్రాంగ్" అనే అంశాన్ని తీసుకున్నారు. బైపోలార్ డిజార్డర్‌ను ప్రపంచ మానవాళినా చూసే విధానం మారాలని, రోగులకు బలం చేకూరాలని జరగాలి.

బైపోలార్ డిజార్డర్‌తో జీవించడం చాలా బాధాకరం. మానసిక స్థితిలో మార్పులు, గందరగోళం, నిరాశ, మానసిక ఒత్తిడి వంటివి వ్యక్తులపైననే కాకుండా పర్యావరణంపై కూడా ప్రభావం చూపుతాయి.


డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# గ్రామపంచాయతీ కార్యాలయంలో బర్త్ డే వేడుకలు

**● కనగర్తి పంచాయతీ ఆఫీసులో ఎంపీడీవో అనిల్ రెడ్డి బర్త్‌డే ● విధి నిర్వహణ మధ్యలో సెలబ్రేషన్స్ స్థానికంగా చర్చ ● కార్యాలయాలు వేడుకలకు వేదికలా? ● ప్రజా వేదికల వినియోగంపై ప్రశ్నలు**

**బ్యూరో,(ది క్రైమ్ న్యూస్):** ప్రజలకు సేవలు అందించే గ్రామపంచాయతీ కార్యాలయం... ఒక్కసారిగా బర్త్‌డే వేడుకలకు వేదికగా మారితే ఎలా ఉంటుంది?ఇదే ప్రశ్న ఇప్పుడు పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం కనగర్తి గ్రామంలో వినిపిస్తోంది. విధి నిర్వహణలో భాగంగా గ్రామానికి వచ్చిన మండల అభివృద్ధి అధికారి అనిల్ రెడ్డి జన్మదినం సందర్భంగా కార్యాలయ ప్రాంగణంలోనే కేక్ కటింగ్ నిర్వహించబడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి రావడంతో స్థానికంగా చర్చకు దారి తీసింది. సమాచారం ప్రకారం, గ్రామంలో జరుగుతున్న వారసంత (అంగడి) వేలం కార్యక్రమం నేపథ్యంలో విధి నిర్వహణలో ఉన్న ఎంపీడీవోకు పాలకవర్గ సభ్యులు కార్యాలయంలోనే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్‌తో కూడిన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ఎండి నయీమ్, సర్పంచ్ చప్పరి సంధ్యారాణి, ఉప సర్పంచ్ మచ్చ సాయిరాం, వార్డు సభ్యులు కిషోర్, సురేందర్, అమర్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నట్లు సమాచారం. ఈ విషయం గ్రామాల్లోని వాట్సాప్ గ్రూపుల ద్వారా ది క్రైమ్ న్యూస్ కు చేరేసరికి శనివారం రాత్రి సమయం కావడంతో వెంటనే స్పందన కోసం ప్రయత్నించడం జరగలేదు. అనంతరం ఆదివారం రోజున మండల అభివృద్ధి అధికారి అధికారిక నంబర్‌కు ఫోన్ ద్వారా సంప్రదించగా స్పందన లభించలేదు. ఈ నేపథ్యంలో ప్రజలకు సేవలు అందించే కార్యాలయాల్లో ఇలాంటి వ్యక్తిగత కార్యక్రమాలు నిర్వహించడం సరైనదేనా అన్న ప్రశ్నలు స్థానికంగా వినిపిస్తున్నాయి. మరోవైపు, ఇది మర్యాదపూర్వకంగా జరిగిన కార్యక్రమమేనని కొందరు పేర్కొంటున్నారు. అయితే, ప్రజా ఆస్తుల వినియోగంపై స్పష్టమైన మార్గదర్శకాలు అవసరమనే అభిప్రాయాలు మాత్రం బలంగా వినిపిస్తున్నాయి.



కనగర్తి గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన బర్త్‌డే కార్యక్రమం దృశ్యం

# నిరక్షరాస్యత లేని డివిజన్‌గా తీర్చిదిద్దుదాం

**● మహిళల విద్యే అభివృద్ధికి ప్రతీక ● త్వరలో డివిజన్లో ఉన్న నిరక్షరాస్య మహిళలందరికీ సాయంత్రం పాఠశాల ఏర్పాటు చేస్తా ● సిపిఐ ఫ్లోర్ లీడర్ మార్కపురి సూర్య పిలుపు**

**గోదావరిఖని ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** రామగుండం కార్పొరేషన్ పరిధి 41వ డివిజన్లో ఉల్లాస పథకంలో భాగంగా ఆదివారం రోజు నిరక్షరాస్య మహిళలకు అక్షరాస్యతను నేర్పించడంతో పాటు మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించిన పరీక్ష కార్యక్రమానికి ఆ డివిజన్ కార్పొరేటర్ సిపిఐ ఫ్లోర్ లీడర్ మార్కపురి సూర్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా మెప్మా సి ఓ శమంతక మణి తో కలిసి సూర్య మాట్లాడుతూ రామగుండం కార్పొరేషన్లో 41వ డివిజన్ అన్నింటికంటే భిన్నమైన డివిజన్ గా అభివృద్ధి చేయడంలో మహిళా సోదరీమణులు సహకరించాలని కోరారు. ఎక్కడైతే మహిళలు ఎక్కువ శాతం విద్యను అభ్యసించి అక్షరాస్యత కలిగిన మహిళలు ఉంటారో ఆ ప్రాంతం అన్ని ప్రాంతాల కంటే ఎక్కువ అభివృద్ధి చెందుతుందని అందుకోసమని కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అండర్స్టాండింగ్ లైఫ్ లాంగ్ లెర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటీ పథకం ద్వారా వీలైనంతమంది నిరక్షరాస్య మహిళలు విద్య నేర్చుకోవాలని సూర్య అభిప్రాయపడ్డారు. ఒక డివిజన్ అభివృద్ధి అంటే ఆ డివిజన్లో మౌలిక సదుపాయాల కల్పన కాకుండా నిరక్షరాస్యులకు అక్షరాస్యత కల్పించడం నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం లాంటి పనుల వల్ల కూడా డివిజన్ మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. సమాఖ్య సంబంధించిన ఆర్పీలతో మాట్లాడుతూ మన డివిజన్ కు సంబంధించిన నిరక్షరాస్యుల జాబితా తయారు చేయాలని వారందరికీ త్వరలో ఒక పాఠశాలను ఏర్పాటు చేసి రెండు నెలలపాటు తన సొంత ఖర్చులతో డివిజన్లోని నిరక్షరాస్య మహిళలందరికీ విద్య నేర్పించడానికి ప్రయత్నిస్తానని ఈ సందర్భంగా సూర్య మాటిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్పీలు స్వర్ణలత, సరోజ, సుశీల, సభ్యులు దేవలక్ష్మి, రాధా ,ప్రమీల, సురేఖ, కళావతి, లక్ష్మీ, పోచమ్మ, సమ్మక్క, మంజుల తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి విగ్రహానికి పూలమాలలు వేసి, పట్టణంలోని జిల్లా టిడిపి కార్యాలయం వద్ద పార్టీ పతాకావిష్కరణ చేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి జిల్లా అధ్యక్షులు అక్కపాక తిరుపతి మాట్లాడుతూ తెలుగు వారి ఆత్మ గౌరవ ప్రతీకగా, పేదలకు భరోసాగా అన్న స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు గారి ఆలోచనల్లోంచి పుట్టిందే తెలుగుదేశం పార్టీ అని అన్నారు.నాటి నుండి నేటి వరకు టిడిపి పేద ప్రజల పక్షాన నిలబడుతూనే ఉందని, ఎప్పటికీ ఈ పరంపర కొనసాగిస్తూనే ఉంటుందన్నారు. సమాజమే దేవాలయం- ప్రజలే దేవుళ్లు అని నినదించిన విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ ఎన్టీఆర్ స్ఫూర్తితో టిడిపి పేద ప్రజలకు అండగా నిలిచిందని, టీడీపీ ఆవిర్భావం తర్వాతే సమాజంలో అణగారిన, బడుగు, బలహీనవర్గాలకు రాజకీయంగా, సామాజికంగా గుర్తింపు వచ్చిందన్నారు. ప్రపంచంలోని తెలుగు వారందరినీ నెం.1గా చేయడమే లక్ష్యంగా నేడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో పార్టీ ముందుకు సాగుతుందన్నారు.1982 మార్చి 29న ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీ 44 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ ప్రాంత ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పార్టీ అధ్యక్షుడు అక్కపాక తిరుపతి పెద్దపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ కోళ్ల కిషన్ రావు, పెద్దపల్లి మున్సిపల్ అధ్యక్షుడు కొప్పుల మురళి, పెరిక శ్రీనివాస్, ఎన్టీఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## వెలుగులు పంచే కరెంటోళ్ళ జీవితాల్లో చీకట్లు

**- పట్టించుకోని విద్యుత్ సంస్థ యాజమాన్యం**

**- ఏప్రిల్ 8న జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలి - తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ**




**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణా రాష్ట్రానికి వెలుగులు పంచే విద్యుత్ కార్మికుల జీవితాల్లో మాత్రం చీకట్లు కమ్ముకున్నాయని, ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే బతుకుచిత్రం మారుతుందని భావించిన తమకు నిరాశే ఎదురయ్యిందని తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈమేరకు పెద్దపల్లి ప్రెస్ క్లబ్బులో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా కన్వీనర్ మల్లా కిషన్ రెడ్డి మాట్లాడుతూ, విద్యా అర్హతలు గల ఆర్టిజన్ కార్మికుల కన్వర్షన్ చేయాలని, ఏపిఎస్ఈబి సర్వీస్ రూల్స్ అమలు చేయాలని, అన్ మ్యానుడ్ వర్కర్లను అర్టిజన్లుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పీస్ రేట్, ఒప్పంద కార్మికులను ఆర్టిజన్లుగా గుర్తించాలని కోరారు. పిఆర్సి-2026 వేతనచట్టాన్ని అమలు చేసి జీతాలు పెంచాలన్నారు. ప్రభుత్వ, విద్యుత్ సంస్థ యాజమాన్య తీరుకు నిరసనగా ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేస్తున్నట్లు పేర్కొన్న ఆయన ఏప్రిల్ 8న రాఘవాపూర్ డివిజన్ కార్యాలయం ఎదుట తలపెట్టిన మహాధర్నా కార్యక్రమంలో ప్రతీ కార్మికుడు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కోకన్వీనర్ మేడవేని ఎల్లయ్య, ఇరుగురాళ్ల రమేష్, కాంపెల్లి రఘు, జూపాక వెంకటేష్, జూపక శంకర్, చెల్లోజు రాజేషం తదితరులు పాల్గొన్నారు.

## అందరికీ విద్యను అందించడమే కేంద్రప్రభుత్వ లక్ష్యం

**- నిమ్మనపల్లి సర్పంచ్ వేల్పుల రమేష్**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** 2011 జనాభా లెక్కల ప్రకారం దేశం తీవ్రమైన అక్షరాస్యత సవాలును ఎదుర్కొంటోందని దీని అధిగమించి ప్రతీ ఒక్కరినీ విద్యావంతులను చేయడం కొరకు కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం చర్యలు చేపట్టి విజయాలను సాధిస్తోందని నిమ్మనపల్లి గ్రామ సర్పంచ్ వేల్పుల రమేష్ తెలిపారు. 15యేళ్ళ కంటే ఎక్కువ వయస్సు గలవారిలో 25.76 కోట్లమంది నిరక్షరాస్యులు ఉన్నారని, వీరిలో 9.08 కోట్లమంది పురుషులు ఉండగా 16.68 కోట్లమంది మహిళలు ఉన్నారన్నారు. సాక్షర్ భారత్ కార్యక్రమం కింద 2009-10, 2017-18 మధ్య 7.64 కోట్లమందిని అక్షరాస్యులుగా మార్చటం జరిగిందని, అయితే దేశంలో ఇప్పటికీ 18.12 కోట్లమంది వయోజనులు నిరక్షరాస్యులుగానే మిగిలిపోయారనే విషయం ప్రభుత్వ నివేధికల ద్వారా తెలుస్తోందన్నారు. దీనిని అధిగమించడం కొరకే ఉల్లాస్ సాక్షరత కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు. దీనిలో భాగంగా నిమ్మనపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఆదివారం వయోజన మహిళలకు రాత పరీక్షలను చేపట్టినట్లు సర్పంచ్ రమేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అట్ల కుమార్, డిస్టిక్ ఐబి ఏపీఎం నర్సమ్మ, సీసీ రజిత, వివోఏ అరుణ, వివో అధ్యక్షురాలు శిరీష తదితరులు పాల్గొన్నారు.

# గుండ్లపల్లి వద్ద బారీకేడ్లు ఏర్పాటు చేయాలని ధర్నా



**తిమ్మాపూర్, మార్చి29(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణికుంట టోల్ ప్లాజా వద్ద గుండ్లపల్లి చౌరస్తాలో ప్రమాదాల నివారణకు డివైడర్,బారీకేడ్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ గ్రామస్తులు ఆదివారం ధర్నా నిర్వహించారు.గత వారం రోజుల క్రితం రెండు ప్రమాదాలు జరిగి ఇద్దరు యువకులు మరణించారని, ప్రమాదాలు జరుగుతున్నాయని సిబ్బంది చెప్పినా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేస్తూ సమస్యపై శాశ్వత రక్షణ చర్యలు చేపట్టే వరకు ఆందోళన కొనసాగిస్తామని హెచ్చరించారు.దీంతో సుమారు రెండు కిలోమీటర్ల మేర రహదారిపై వాహనాలు నిలిచి రాకపోకలకు అంతరాయం ఏర్పడగా విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని గ్రామస్తులతో మాట్లాడి నిరసనను విరమింపజేసి ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించారు.

# కేల్లేడు గ్రామంలో ఘనంగా సిసి రోడ్డు పనుల ప్రారంభం



**కరీంనగర్ టౌన్, మార్చ్ 29(ది క్రైమ్ న్యూస్):** గ్రామ అభివృద్ధిలో భాగంగా కేల్లేడు గ్రామంలోని ఎస్సీ కాలనీలో నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు ఆదివారం నాడు భూమి పూజ నిర్వహించి, పనులను అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆడెపు రజిత విజయ్ మాట్లాడుతూ గ్రామంలోని మౌలిక సదుపాయాల కల్పనకు తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని, ప్రజల రవాణా సౌకర్యార్థం నాణ్యమైన రోడ్లను నిర్మిస్తున్నట్లు తెలిపారు. కాలనీ వాసుల చిరకాల కోరిక మేరకు ఈ సిసి రోడ్డు పనులు చేపట్టినట్లు ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మాతంగి సహదేవ్, వార్డు సభ్యులు మాతంగి రాజు, ఏరుకొండ పవన్, బొమ్మ సునీల్, దాసరి అంజలి చంద్రయ్య, పంచాయతీ కార్యదర్శి తిరుమలేష్,గ్రామపెద్దలు, కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# డివిజన్ యూత్ అధ్యక్షుడికి మాజీ ఎంపీ సన్మానం



**తిమ్మాపూర్, మార్చి29(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అలుగునూరుకు చెందిన గట్టెపల్లి దీపక్ కుమార్ బిఆర్ఎస్ 8వ డివిజన్ యూత్ అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ ఆదివారం దీపక్ కుమార్ ను సన్మానించారు.సమాజంలో మార్పు రావాలన్నా, ప్రజలకు మంచి సేవ చేయాలన్న యువత సంకల్పంతో రాజకీయాల్లోకి రావాలని వినోద్ కుమార్ సూచించారు. పొరండ్ల సొసైటీ మాజీ అధ్యక్షుడు సింగిరెడ్డి స్వామిరెడ్డి, జక్కుల నాగరాజు మాజీ ఎంపీతో పాటు దీపక్ కుమార్ ను సన్మానించిన వారిలో ఉన్నారు.

# పశు వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**- కెల్లేడు సర్పంచ్ ఆడెపు రజిత విజయ్**



**కరీంనగర్ టౌన్,మార్చ్29(ది క్రైమ్ న్యూస్):** పాడి రైతులు ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కెల్లేడు గ్రామ సర్పంచ్ ఆడెపు రజిత విజయ్ కోరారు. శనివారం మండలంలోని కెల్లేడు గ్రామంలో పశువైద్య, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమాన్ని ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, పశువులకు వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉచితంగా అందిస్తున్న టీకాలను వేయించడం ద్వారా పశు సంపదను కాపాడుకోవచ్చని, తద్వారా పాడి రైతులు ఆర్థికంగా వృద్ధి చెందాలని ఆమె ఆకాంక్షించారు. ప్రతి రైతు తమ పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేయించి ఆరోగ్యంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పశువైద్య అధికారులు, సిబ్బంది, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# మహిళల సాధికారత, ఆర్థికాభివృద్ధిపై పాలకులు దృష్టి పెట్టాలి

● సృష్టికి మూలమైన మహిళలను చిన్న చూపు చూస్తే ఊరుకోం ● మాజీ ఎంపీటీసీ, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గూడెం లక్ష్మీ

**కరీంనగర్ టౌన్, మార్చ్29(ది క్రైమ్ న్యూస్):** సమాజంలో సృష్టికి మూలమైన మహిళలను చిన్న చూపు చూస్తే ఊరుకునేది లేదని, మహిళల సాధికారత, ఆర్థికాభివృద్ధి పై కేంద్ర రాష్ట్ర పాలకులు ప్రత్యేకమైన దృష్టి పెట్టాలని భారత జాతీయ మహిళా సమాఖ్య ఎన్ఎఫ్ఐడబ్ల్యూ కరీంనగర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ ఎంపీటీసీ గూడెం లక్ష్మీ డిమాండ్ చేశారు.ఆదివారం కరీంనగర్ లోని బద్దం ఎల్లారెడ్డి భవన్ లో భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా జనరల్ బాడీ సమావేశం జిల్లా సహాయ కార్యదర్శి కొట్టె అంజలి అధ్యక్షతన జరిగినది.ఈ సమావేశమునకు ముఖ్య అతిథిగా హాజరైన గూడెం లక్ష్మీ మాట్లాడుతూ సమాజంలో సాంకేతిక పరిజ్ఞానం రోజురోజుకు పెరుగుతున్న తరుణంలో కూడా మహిళల పట్ల వివక్షత పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగంలో మహిళలకు కల్పించిన హక్కులు,చట్టాలు నిస్పక్ష పాతంగా పాలకులు అమలు చేయాలని, మహిళలలను అన్ని రంగాల్లో ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి చేయడానికి పాలక ప్రభుత్వాలు ప్రోత్సహించాలని, ఎప్పటికప్పుడు మహిళల్లో ధైర్యాన్ని కల్పించాలని, మహిళలకు కల్పించిన రిజర్వేషన్ల ను అమలు చేయాలని, వారికి ప్రాధాన్యత కల్పించి మహిళల్లో మనోధైర్యాన్ని నింపాలన్నారు. మహిళలు అధికారిక పదవుల్లో ఉన్నప్పటికీ పురుషుల పెత్తనం కొనసాగుతుందని దాన్ని నియంత్రించాల్సిన అవసరం ఉందని, సమాజంలో నేటికి మహిళలపై అత్యాచారాలు, హత్యలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని వాటిని నియంత్రించడానికి చట్టాలను పకడ్బందీగా అమలు చేసి బాధిత మహిళలకు న్యాయం చేయాలని, సాంకేతిక పరిజ్ఞానం రోజురోజుకు వేగవంతం అవుతున్న




తరుణంలో కూడా వరకట్న వేధింపులు జరగడం దారుణమని, అత్యాచారాలకు గానీ, వేధింపులకు గానీ ఎవరైనా పాల్పడితే మహిళలు ధైర్యంగా ప్రతిఘటించాలని గూడెం లక్ష్మీ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో భారత జాతీయ మహిళా సమాఖ్య ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యుజిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి బీర్ల పద్మ, జిల్లా సహాయ కార్యదర్శి కొట్టె అంజలి, నాయకురాళ్లు నక్క కేతవ్వ ఎలిశెట్టి భారతి, కందుకూరి సావిత్రి, రాగుల రేణుక, ర్యాకం మల్లిక, కాట్నపల్లి అఖిల, జీ.వాణి, ఎన్.శాంత, స్వప్న, సుజాత, గుమ్మడి సుజాత, రజిత, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

● మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పెద్దపల్లి పట్టణ ముఖ్య నాయకుల సమావేశం ఆదివారం మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ బలోపేతంపై విస్తృతంగా చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో బిఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలతో మరింత చేరువ కావాలని, పార్టీ సిద్ధాంతాలను గ్రామ స్థాయిలోకి తీసుకెళ్లాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే చేస్తున్న అక్రమాలను ఆయన తీవ్రంగా విమర్శించారు. ముఖ్యంగా మట్టి మాఫియా, ఇసుక మాఫియా వంటి అంశాలను ప్రజలకు స్పష్టంగా వివరించాలని నాయకులకు సూచించారు. స్థానిక ఎమ్మెల్యే అభివృద్ధి పేరుతో కేవలం అబద్ధపు హామీలు ఇస్తున్నారని, వాస్తవంగా ప్రజలకు ఎలాంటి ప్రయోజనం కలగడం లేదని ఆయన అన్నారు. ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రతి అంశంలో ప్రజలకు తెలియజేయడం బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల బాధ్యత అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజకుమార్, కౌన్సిలర్ వెన్నం సుజాత రవీందర్, మాజీ కౌన్సిలర్ పెంచల శ్రీధర్, పూదరి చంద్రశేఖర్, ఖదీర్ ఖాన్, రేవల్లి స్వామి, మరియు బిఆర్ఎస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# బిజెపి సిద్ధాంతాన్ని, భావజాలాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలి

● బిజెపి రాష్ట్ర నేతలు రంజిత్ మోహన్, పో రెడ్డి శ్రీధర్, రాణి రుద్రమ

**కరీంనగర్ టౌన్, మార్చ్29(ది క్రైమ్ న్యూస్):** బిజెపి సిద్ధాంతాన్ని, భావజాలాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని బిజెపి రాష్ట్ర ప్రశిక్షణ కమిటీ సభ్యులు రంజిత్ మోహన్ రాష్ట్ర అధికార ప్రతినిధి పో రెడ్డి శ్రీధర్, రాణి రుద్రమ పిలుపునిచ్చారు. పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ లో భాగంగా వెస్ట్, కొత్తపల్లి జోన్, కొత్తపల్లి రూరల్ బిజెపి శ్రేణుల రెండు రోజుల శిక్షణ శిబిరం కొత్తపల్లి లోని తేజస్ డిఫెన్స్, జూనియర్ కళాశాలలో జరిగింది. ఈ శిక్షణ తరగతులకు ముఖ్య అతిథులుగా వక్తలుగా హాజరైన వారు మాట్లాడుతూ బలమైన బిజెపి సిద్ధాంతంతోనే నేడు పార్టీ తిరుగులేని శక్తిగా అవతరించిందన్నారు. పార్టీని బూతు స్థాయి నుండి మరింత బలోపేతం చేయడానికి నాయకులు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై , ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం చేయాలన్నారు. ఆదివారం శిక్షణ శిబిరం ముగిసిన అనంతరం పార్టీ శ్రేణులు ప్రధాని మోడీ 132వ మన్‌కి బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు.ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు, సీనియర్ నాయకులు కన్నబోయిన ఓదెలు, గుజ్జ శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు కార్పొరేటర్ వాసాల రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు రంగు భాస్కర చారి కొత్తపల్లి జోన్ అధ్యక్షుడు ముత్తునూరి హరీష్ రావు, వెస్ట్ జోన్ అధ్యక్షుడు జాడి బాల్ రెడ్డి, కొత్తపల్లి రూరల్ మండలాధ్యక్షుడు కుంట తిరుపతి లతో పాటు బిజెపి కార్పొరేటర్లు, సర్పంచులు, ఉపసర్పంచ్లు, వార్డు సభ్యులు మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# కరీంనగర్ జిల్లా యూత్ కాంగ్రెస్ సమీక్ష సమావేశం

**- యూత్ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీకి పట్టుకొమ్మలు, ఇంచార్జ్, పెద్దెల్లి తేజస్వి ప్రకాష్**



**కరీంనగర్ టౌన్, మార్చ్29(ది క్రైమ్ న్యూస్ ):** నగరం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు ముత్యం శంకర్ అధ్యక్షతన యూత్ కాంగ్రెస్ జిల్లా రివ్యూ సమావేశం జరిగింది.ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిల్లా ఇంచార్జ్ పెద్దెల్లి తేజస్వి ప్రకాష్ హాజరై సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు ఆయన మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా, కాంగ్రెస్ పార్టీని మండల, గ్రామ స్థాయిలో మరింత బలోపేతం చేయాలని, యూత్ కాంగ్రెస్ కార్యక్రమాలను ప్రతినెల యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు జడ్పీటీసీ , ఎంపీటీసీ లో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలకు ప్రాధాన్యం ఇచ్చి టికెట్లు కేటాయిస్తామని తెలిపారు. అందువల్ల పార్టీ కార్యకర్తలు గ్రామీణ ప్రాంతాల్లో క్షేత్ర స్థాయిలో చురుకుగా పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ అసెంబ్లీ అధ్యక్షుడు కృపా సాగర్, మానకొండూరు అధ్యక్షుడు, అట్లఅనిల్ చొప్పదండి, హుజురాబాద్, నియోజకవర్గాలకు చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఐపిఎల్ బెట్టింగ్లకు యువత దూరంగా ఉండాలి

**- ఎస్ఐ సిరిసిల్ల అశోక్**




**ఇల్లంతకుంట, మార్చి29(ది క్రైమ్ న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని యువత బెట్టింగ్లకు దూరంగా ఉండాలని ఎస్ఐ సిరిసిల్ల అశోక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐపీఎల్ మ్యాచ్‌లు ప్రారంభమైన నేపథ్యంలో క్రికెట్ ను క్రీడగానే ఆస్వాదించాలని, కానీ కొందరు బెట్టింగ్ల మాయలో పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. బెట్టింగ్ యాప్‌లు, వెబ్‌సైట్లు, టెలిగ్రామ్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ ద్వారా వచ్చే ఆఫర్లకు మోసపోయి అప్పుల ఊబిలో పడి, మానసిక ఒత్తిడితో కుటుంబం విచ్ఛిన్నమవడమే కాక, ఆత్మహత్యలు కూడా జరుగుతున్నాయన్నారు. ఆన్‌లైన్ రియల్ మనీ గేమింగ్ బెట్టింగ్ను 2025 యాక్ట్ కింద కేంద్ర ప్రభుత్వం నిషేధించిందని, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో ఆన్‌లైన్ బెట్టింగ్ పూర్తిగా చట్టవిరుద్ధమన్నారు. బెట్టింగ్ లేకుండా కూడా ఐపీఎల్ సరదాగా ఉంటుందని, బెట్టింగ్ ఆఫర్లు వచ్చినా తిరస్కరించి డయల్ 100 లేదా స్థానిక ఎస్సై చరవాణి నెంబర్ 8712656372 కు ఫిర్యాదు చేయాలని సూచించారు.బెట్టింగ్ అలవాటున్న యువతను గుర్తించి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు బెట్టింగ్లపై అవగాహన కలిగేలా కౌన్సెలింగ్ ఇవ్వాలని ఎస్ఐ ప్రకటన ద్వారా కోరారు.

# వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఎన్నిక



**మానకొండూర్, మార్చి29(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండల వ్యవసాయ కార్మిక సంఘం మహాసభను సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు రాయికంటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించి మండల కమిటీని ఏర్పాటు చేశారు.మండల అధ్యక్షులుగా గాజర్ల వీరమ్మ, కార్యదర్శిగా ఏడెల్లి స్వామి, ఉపాధ్యక్షులుగా పోతర్ల సుజాత,సహాయ కార్యదర్శిగా ఆరెల్లి వజ్రమ్మతో పాటు15మంది సభ్యులతో నూతన కమిటీని ఎన్నుకున్నట్లు రాయికంటి శ్రీనివాస్ తెలిపారు.

# చిన్న పిల్లల అనారోగ్య సమస్యలకు స్వర్ణ ప్రాషణ దివ్య ఔషధం

**- ఆయుర్వేద వైద్య నిపుణులు డా.రావణవేణి ప్రభాకర్**



**కరీంనగర్ టౌన్,మార్చ్29(ది క్రైమ్ న్యూస్ ):** మానవ సేవయే మాధవసేవ అంటూ ఆయుర్వేద వైద్యులు డా.రావణవేణి ప్రభాకర్ చిన్న పిల్లల్లో వచ్చే అనారోగ్య సమస్యల పట్ల ఒక కొత్త ఒరవడిని సృష్టిస్తూ స్వర్ణ ప్రాషణ ఔషధంతో అద్భుత ఫలితాలు సాధిస్తున్నారు. స్థానిక కరీంనగర్ లోని భగత్ నగర్ యందు గల శ్రీ సంహిత ఆయుర్వేద వైద్యశాల యందు ప్రతి పుష్యమి నక్షత్రం రోజున కేవలం వంద రూపాయలకే ఈ ప్రత్యేక ఔషధాన్ని ఇస్తున్నారు. ప్రతి నెల దాదాపు వంద నుండి నూట ఇరవై వరకు పిల్లలు ఈ శిబిరానికి వస్తున్నారు. ఈ సందర్భంగా డా రావణవేణి ప్రభాకర్ మీడియా తో మాట్లాడుతూ ఈ గొప్ప ఔషధం ఆయుర్వేద గ్రంథం అయిన కాశ్యప సంహిత యందు చెప్పబడిన విధంగా తయారు చేసి ఇస్తున్నానని.గత ఏడాదిన్నర కాలంగా పిల్లలకు స్వయంగా ఇస్తున్నానని, పిల్లలలో శారీరక ,మానసిక ఎదుగుదల స్పష్టంగా కనిపిస్తుందని చెప్పారు. ముఖ్యంగా పిల్లల్లో జ్ఞాపక శక్తి,మేధా శక్తి ,జీర్ణ శక్తి , వ్యాధినిరోధక శక్తి పెరిగిందని, మానసిక సమస్యలతో బాధపడుతున్న పిల్లల్లో సత్ఫలితాలు కనిపిస్తున్నాయని, ముఖ్యంగా మాటలు రాని పిల్లల్లో మాటలు వస్తున్నాయని చెప్పారు.ఈ ఔషధం ఇంకా ఎక్కువ మంది పిల్లలకు చేరాలని ఆశిస్తున్నట్లు చెప్పారు.తల్లిదండ్రులు వారి పిల్లల్లో ఏ డి హెచ్ డి , ఏ ఎస్ డి , ఏ యు టి ఐ ఎస్ ఎం లాంటి సమస్యలతో బాధపడుతున్న వాళ్లు స్వర్ణ ప్రాషణ ఔషధంతో కుదురుగా ఉంటున్నారని, మానసిక ఎదుగుదల మెరుగైందని చెప్పారు. తరచూ జలుబు,దగ్గు ,చర్మ సమస్యలతో సతమతమవుతున్న పిల్లలని చిన్న పిల్లల డాక్టర్ దగ్గరికి తీసుకెళ్లే అవసరం తగ్గిందని చెప్పారు.

# భగత్ నగర్ హరిహర క్షేత్రంలో వైభవంగా చిన్నారుల 'గజ్జె పూజ'

**- ముఖ్య అతిథులుగా హాజరైన నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు**





**కరీంనగర్ టౌన్, మార్చ్ 29(ది క్రైమ్ న్యూస్):** నగరంలోని భగత్ నగర్ హరిహర క్షేత్రం అయ్యప్ప స్వామి దేవాలయంలో చిన్నారుల 'గజ్జె పూజ' కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. 12వ డివిజన్ కార్పొరేటర్ చొప్పరి జయశ్రీ వేణు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకకు నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రముఖ నృత్య కళాకారిణి సమక్షంలో చిన్నారులు శాస్త్రోక్తంగా గజ్జె పూజ నిర్వహించి, తమ నృత్య ప్రదర్శనలతో భక్తులను అలరించారు.ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్,డిప్యూటీ మేయర్ సునీల్ రావు మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను కళలను చిన్నతనం నుంచే అభ్యసించడం అభినందనీయమని పేర్కొన్నారు. చిన్నారులలోని ప్రతిభను ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను, శిక్షకులను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చొప్పరి జయశ్రీ వేణు, ఆలయ కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పని విభజనతో ముప్పారం విలేజ్ కేబినెట్

## ◆ ఊరు కోసం శాఖల వారిగా బాద్యులు ◆ పని విభజన శాఖలతో సమన్వయం



వయోజనుల పరీక్షలను పరిశీలిస్తున్న స్త్రీ శిశు సంక్షేమ శాఖ బాధ్యురాలు కృష్ణవేణి



వైద్య ఆరోగ్య శిబిరాన్ని పరిశీలిస్తున్న ఆరోగ్యశాఖ బాధ్యురాలు గోకల ప్రణీత

**వరంగల్ ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** గ్రామ స్థాయిలో సమర్థవంత, సమీప పాలన కోసం ఏర్పాటు చేసిన విలేజీ కేబినేట్ ఇప్పుడిప్పుడే సత్ఫలితాలనిస్తోంది. ధర్మసాగర్ మండలం ముప్పారం గ్రామంలో విలేజ్ కేబినెట్ వ్యవస్థ పూర్తి స్థాయిలో అమలులోకి వచ్చిన అనంతరం సంబంధింత వార్డు సభ్యులు అధికార వికేంద్రీకరణ సూత్రాన్ని పునాదిగా చేసుకుని, పని విభజనతో ప్రతి శాఖ పై పట్టు పెంచుకునే ప్రయత్నం చేస్తున్నారు. తాగునీరు, సాగునీరు, పంచాయతీ రాజ్, వ్యవసాయం, విద్య, వైద్యం, రెవెన్యూ, విద్యా శాఖ వంటి ముఖ్యమైన విభాగాలు స్వతంత్రంగా




నిర్వహించుకునే ప్రయత్నంలో ఉన్నారు. ప్రధానంగా గ్రామ అవసరాలైన పారిశుద్యం, తాగునీటి సరపరా, పంచాయతీ విభాగం బాద్యతలు నిర్వహిస్తున్న వెల్దండి శ్వేత విద్యాసాగర్ ప్రతీ రోజు ఉదయం గ్రామ సిబ్బందితో చేపడుతున్న పారిశుద్య పనులను పరిశీలిస్తున్నారు. ఉపసర్పంచ్ తాళ్లపల్లి కుమారస్వామి నిత్యం వీధి దీపాలు, గ్రామవిద్యుదీకరణ పర్యవేక్షిస్తున్నారు. అంగన్ వాడీ కేంద్రాలపై ముంజ క్రిష్ణవేణి గౌడ్ నిత్యం పరిశీలిస్తూ స్త్రీ శిశు సంక్షేమంపై దృష్టి సారిస్తున్నారు. గ్రామంలో వైద్యం, వారంతపు వైద్య శిబిరాల నిర్వహణపై గోకల ప్రణీత సలీం పట్టు సాదించి గ్రామస్థులకు, వైద్యులకు సమన్వయకర్తగా వ్యవహరిస్తున్నారు. దేవాలయాలపై ఎతిరాజుల శోభా, సంక్షేమ కార్యక్రమాలపై సునిత, నీటిపారుదల అంశాలపై వేములకొండ యాదగిరి, రోడ్ల నిర్వహణపై కందుకూరి విజయచందర్ లు నిత్యం పర్యవేక్షిస్తున్నారు. ఇటీవలే ప్రైవేట్ పాఠశాలల నుండి ప్రభుత్వ పాఠాశాలల్లో విద్యార్థులను చేర్పించడంలో విద్యాశాఖ బాద్యుడు రాజేశ్ కీలక పాత్ర పోషిస్తున్నారు. గ్రామంలో 12 శాఖలను సమర్థవంతంగా నిర్వహించడం ద్వారా గ్రామస్థులు ఈ మార్పును ఆహ్వానిస్తున్నట్టు గ్రామ సర్పంచ్ గుంటిపల్లి రేణుక తెలిపారు.ం

**సత్వర నిర్ణయాలు తక్షణ పరిష్కారాలు :** సర్పంచ్ గుంటిపల్లి రేణుక గ్రామస్థుల పరిష్కారం కోసం వారం వారం ఫిర్యాదులు స్వీకరించి వాటి సత్వర పరిష్కారం దిశగా కృషి చేస్తున్నట్టు గ్రామ సర్పంచ్ గుంటిపల్లి రేణుక స్పష్టం చేశారు. ఏ పని అయినా మండల కేంద్రం లేదా జిల్లా కేంద్రానికి వెళ్లాల్సి వస్తుందని అన్ని సేవలు --- సర్టిఫికెట్లు, పెన్షన్లు, వ్యవసాయ సహాయం, ఆరోగ్య సేవలు గ్రామంలోనే లభించే విధంగా ఏర్పాటు చేస్తామని గ్రామ చెప్పారు. అధికార వికేంద్రీకరణ వల్ల నిర్ణయాలు త్వరగా తీసుకోవడం సాధ్యమవుతోంద అనవసర జాప్యాలు తగ్గి, సమస్యలు తక్షణం పరిష్కారమవుతున్నాయని తెలిపారు. "ప్రతి ముప్పారం గ్రామంలోని ఈ విలేజ్ కేబినెట్



ప్రభుత్వ బడులలో పిల్లలను చేర్పిస్తున్న విద్యాశాఖ బాధ్యుడు రాజేష్

మోడల్ రాష్ట్రంలోని ఇతర గ్రామాలకు ఉదాహరణగా నిలుస్తోందని ధీమా వ్యక్తం చేశారు. ఎంపి కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రోత్సాహంతో, గ్రామస్థుల సానుకూల స్పందనతో ఈ వ్యవస్థను మరింత బలపేతం చేస్తామని, ఈ కొత్త వ్యవస్థ ద్వారా గ్రామ స్వరాజ్యం ఆశయం మరింత దగ్గరవుతోందని ఆశాభావం వ్యక్తం చేసారు.






# కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టండి

- ప్రజా సమస్యల పరిష్కారం కోసం క్షేత్రస్థాయిలో పోరాటాలు చేయండి
- ప్రశిక్షణా తరగతుల ముగింపు సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

**కరీంనగర్ టౌన్, మార్చ్29(ది క్రైమ్ న్యూస్):** కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం క్షేత్రస్థాయిలో పోరాటాలు చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశి క్షణ మహా అభియాన్ శిక్షణ లో భాగంగా బిజెపి కరీంనగర్ ఈస్ట్, సెంట్రల్ , సౌత్ జోన్ బిజెపి శ్రేణులకు కరీంనగర్ లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో రెండు రోజులుగా శిక్షణ కార్యక్రమం జరిగింది. ఆదివారం రోజు శిక్షణ ముగింపు (సుమారోప్) కార్యక్రమానికి బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. బిజెపిని ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా కొనసాగించడానికి, క్యాడర్ ఆధారిత పార్టీగా బిజెపి శ్రేణుల పనితీరును పెరుగుపరచడానికి ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. పార్టీ సిద్ధాంతం, సంస్థాగత నిర్మాణం, బూత్ స్థాయిలో కార్యకలాపాలను మరింత బలోపేతం చేసే దిశగా పార్టీ నాయకుల, కార్యకర్తల ప్రయాణం కొనసాగించాలన్నారు. ముఖ్యంగా పార్టీ సిద్ధాంతాలను, భావాజాలన్నీ ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని, ప్రజలతో నిరంతరం మమేకం కావాలని సూచించారు. పోలింగ్ బూత్, మండలం, జిల్లాస్థాయిలో పార్టీని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దడానికి అహర్నిశలు కృషి చేయాలన్నారు. శిక్షణ తరగతులకు హాజరైన రాష్ట్ర, జిల్లాస్థాయి ముఖ్య నాయకులు, కార్యకర్తలు భవిష్యత్తు కార్యాచరణను తగిన విధంగా రూపొందించుకొని ముందుకు కొనసాగాలన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వ




పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, రాబోయే ఎన్నికల కోసం పార్టీని బలమైన శక్తిగా తీర్చిదిద్దడానికి నిరంతరం కృషి చేయాలన్నారు. పార్టీ నాయకుల కార్యకర్తల మెరుగైన పనితీరే వారి ఉన్నత రాజకీయ భవిష్యత్తుకు దోదపడు తుందన్నారు. పార్టీని, సిద్ధాంతాన్ని నమ్ముకొని పనిచేసే కార్యకర్తకు నాయకులకు భారతీయ జనతా పార్టీలో అత్యంత ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. దేశంలో బిజెపి తిరుగులేని శక్తిగా ఉందని, భవిష్యత్తు అంతా బిజెపి దేనని, తెలంగాణలో కూడా రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని ఆయన ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతి నిధులు వై సునీల్ రావు, పోరెడ్డి శ్రీధర్, రాష్ట్ర ప్రశిక్షణ కమిటీ సభ్యులు రంజిత్ మోహన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిలపు రమేష్ , జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం వాసుదేవరెడ్డి, సీనియర్ నాయకులు విద్యాసాగర్, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు సమీ పర్వేజ్ నగర కార్పొరేటర్లుసాగాని కొమురయ్య,వంగల పవన్ కుమార్, దేవసాని సరస్వతి సత్యనారాయణ, పొన్నం లక్ష్మి, తేల లక్ష్మి, కేపీపీచంద్ర, తాటి ప్రభావతి, కొలిపాక రమ్యశ్రీ, మేకల వెంకటేష్, మాసం గణేష్, భూపతి రవీందర్, గొట్టుముక్కల ఉమారాణి, మండల అధ్యక్షులు బండారి గాయత్రి కన్వీనర్లు తణుకు సాయి కృష్ణ, అవదుర్తి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# వాహనదారులు ట్రాఫిక్ నియమాలను పాటించాలి

- పెద్దపల్లి రూరల్ ఎస్సై బి. మల్లేష్



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** వాహనదారులు ట్రాఫిక్ నియమాలు తప్పకుండా పాటించాలని పెద్దపల్లి రూరల్ ఎస్సై బి. మల్లేష్ అన్నారు. "అరైవ్ - అలైవ్ ఫేజ్-03" కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి రూరల్ ఎస్సై మల్లేష్ ఆధ్వర్యంలో మండలంలోని రాంపల్లి గ్రామంలో ఆదివారం ఉచిత కంటి పరీక్ష శిబిరం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి డాక్టర్ అగర్వాల్ హాస్పిటల్‌కు చెందిన వైద్యులు గ్రామానికి విచ్చేసి పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 200 మంది గ్రామస్తులు పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. వీరిలో 20 మందికి ఉచితంగా కళ్లజోళ్లు అందించగా, 5 మందిని కటారాక్ట్ శస్త్రచికిత్స కోసం రిఫర్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్సై మల్లేష్ మాట్లాడుతూ, వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలు పాటించాలని, సీట్ బెల్ట్, హెల్మెట్ వినియోగం ద్వారా ప్రాణాపాయాలను నివారించవచ్చని సూచించారు. అలాగే మద్యం సేవించి వాహనం నడపకూడదని హెచ్చరించారు. రోడ్డు భద్రత పై, ట్రాఫిక్ నియమాల పాటింపు గురించి ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించి, ప్రజలకు సురక్షిత ప్రయాణంపై సూచనలు చేశారు.

# మంత్రి అడ్లూరి దూరదృష్టి ఫలితం సంగనబట్ల దినేష్ నియామకం



**ధర్మపురి, మార్చి 29, (ది క్రైమ్ న్యూస్):** రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దూరదృష్టి ఫలితంగా నేడు జగిత్యాల జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా సంగనబట్ల దినేష్ నియామకం జరిగిందని ధర్మపురి కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి, న్యాయవాది జాజాల రమేష్ పేర్కొన్నారు. శనివారం జగిత్యాల జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా నియమితులైన సంగనబట్ల దినేష్‌ని తమ నివాసంలో ఆదివారం ధర్మపురి కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి, న్యాయవాది జాజాల రమేష్ కలిసి శాలువాతో సన్మానించి హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జాజాల రమేష్ మాట్లాడుతూ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తను గుర్తించి వారికి తగిన గౌరవం, అవకాశాలు కల్పించే నాయకుడు లక్ష్మణ్ కుమార్ అని జాజాల రమేష్ కొనియాడారు. సంగనబట్ల దినేష్‌కి ఈ పదవి రావడం కూడా మంత్రి దూరదృష్టి, కార్యకర్తల పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం, అభివృద్ధి కోసం కృషి చేసిన వారిని గుర్తించి ప్రోత్సహించే నాయకత్వం మంత్రిదని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వేముల సురేష్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పోషకాల దానిమ్మ.. లాభాలతోపాటు నష్టాలు కూడా ఉన్నాయండోయ్..



పండ్లు మన ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. రెగ్యులర్‌గా పండ్లు తినేవారికి జబ్బులు అంత తేలికగా దరిచేరవు. అందుకే.. వైద్యులు పండ్లను తినాలని సూచిస్తుంటారు. ఎందుకంటే.. పండ్లలో పోషకాలతోపాటు.. వ్యాధులను నివారించే లక్షణాలను కలిగి ఉంటాయి.. అలాంటి పండ్లలో దానిమ్మ ఒకటి.. దానిమ్మ పండు.. చాలా రుచిగా.. తీపిగా ఉంటుంది. ఇది అనేక వ్యాధుల నివారణకు కూడా ఉపయోగపడుతుంది. రక్తహీనత, పలు సమస్యల నివారణకు దానిమ్మపండు తినాలని వైద్యులు సూచిస్తున్నారు. దానిమ్మ పండులో విటమిన్ సి, బి ఉంటాయి. ఇందులో మెగ్నీషియం, పొటాషియం, ఫాస్ఫరస్, సెలీనియం, జింక్ పుష్కలంగా ఉన్నాయి. అయితే.. దానిమ్మ పండు తినడం వల్ల కలిగే ప్రయోజనాలతో పాటు, కొన్ని నష్టాలు కూడా ఉన్నాయి. దానిమ్మ తినడం వల్ల కలిగే లాభాలు, నష్టాలు ఏంటో తెలుసుకోండి.. దానిమ్మలో యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఉన్నాయి. ఇతర పండ్ల రసాల కంటే దానిమ్మ రసంలో ఎక్కువ యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇది కణాలను దెబ్బతినకుండా కాపాడుతుంది. క్యాన్సర్ రాకుండా ఉండాలంటే దానిమ్మపండు తినాలి. దానిమ్మ రసం క్యాన్సర్‌తో బాధపడేవారికి మేలు చేస్తుంది. ప్రోస్టేట్ క్యాన్సర్ కణాలను నిరోధించడానికి దానిమ్మ రసం తీసుకోవాలి. ఇది క్యాన్సర్ ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. అల్జీమర్స్ వ్యాధి రాకుండా ఉండాలంటే దానిమ్మపండు తినాలి. దీని విత్తనాలు అల్జీమర్స్ వ్యాధి అభివృద్ధిని నిరోధిస్తాయి. ఇంకా జ్ఞాపకశక్తిని బలపరుస్తాయి. దానిమ్మ రసం పేగు మంటను తగ్గించడం ద్వారా జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.. విరేచనాల సమస్య ఉంటే, దానిమ్మ రసం తీసుకోవద్దని నిపుణులు సూచిస్తున్నారు. కీళ్ల నొప్పులు, నొప్పి.. ఇతర రకాల ఆర్థరైటిస్‌లకు దానిమ్మ రసం ప్రయోజనకరంగా ఉంటుంది. దానిమ్మ రసం గుండె జబ్బులకు కూడా మేలు చేస్తుంది. రక్తపోటు రోగులకు కూడా దానిమ్మ రసం ప్రయోజనకరంగా ఉంటుంది. మధుమేహం ఉన్న వారు సైతం దానిమ్మ రసాన్ని తాగొచ్చు.. దానిమ్మ ఇన్సులిన్, రక్తంలో చక్కెరను తగ్గించడంలో సహాయపడుతుంది. దానిమ్మ తినడం వల్ల కలిగే నష్టాలు తక్కువ రక్తపోటు, మధుమేహంతో బాధపడుతున్న వారు దానిమ్మ రసాన్ని తక్కువ మోతాదులో తీసుకోవాలి. విరేచనాలు అయ్యే సమయంలో కూడా దానిమ్మ రసం తాగకూడదు. చర్మానికి దానిమ్మ రసాన్ని రాసుకుంటే చాలా మందికి దురద, వాపు లేదా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉంటుంది. దానిమ్మ ఎక్కువగా తీసుకుంటే.. మీ జీర్ణశయాంతర ప్రేగులను చికాకుపెడుతుంది.. ఇది జీర్ణవ్యవస్థను అడ్డుకుంటుంది. దానిమ్మను ఎక్కువగా తీసుకోవడం వల్ల కొన్ని సందర్భాల్లో వికారం, వాంతులు, కడుపు నొప్పి, మలబద్ధకం లేదా విరేచనాలు సంభవించవచ్చు.

# యువత భవిష్యత్‌కు నైపుణ్యాలే బలం

## ● కెరీర్ గైడెన్స్ స్కిల్ ట్రైనింగ్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డీసీపీ బి. రామ్ రెడ్డి

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి పట్టణంలోని ఇండియన్ మిషన్ హైస్కూల్‌లో పీస్ స్టార్ మినిస్ట్రీస్ ఆర్గనైజర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన కెరీర్ గైడెన్స్ ఒ స్కిల్ ట్రైనింగ్ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీసీపీ రామ్ రెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో ప్రపంచం అత్యంత పోటీతో నిండి ఉందని, యువత తమ లక్ష్యాన్ని స్పష్టంగా నిర్ణయించుకుని, తాము ఎంచుకున్న రంగంలో నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. సాధారణ జ్ఞానంతో పాటు ప్రాక్టికల్ స్కిల్స్ కూడా సమానంగా అవసరమని, ప్రతి ఒక్కరు తమ రంగంలో స్పెషలిస్ట్‌గా ఎదగాలని ప్రేరేపించారు. విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ, క్రమశిక్షణతో ముందుకు సాగితేనే ఉన్నత స్థాయికి




చేరుకోవచ్చని తెలిపారు. ట్రాఫిక్ నియమలపై అవగాహన విద్యార్థి దశ నుంచే ఏర్పడాలని అన్నారు. రోడ్డు భద్రత అనేది ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్న వయసు నుంచే సరైన అలవాట్లు అలవరుచుకోవాలని సూచించారు. యువత తమ కుటుంబంలో కూడా మార్పు తీసుకురావాలని, ముఖ్యంగా తమ తల్లిదండ్రులు వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించేలా చూడాలని పిలుపునిచ్చారు. ట్రాఫిక్ రూల్స్‌ను కచ్చితంగా పాటించేలా వారికి అవగాహన కల్పించడం కూడా విద్యార్థుల బాధ్యత అని పేర్కొన్నారు. అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం వంటి ప్రమాదకర అలవాట్ల నుండి కుటుంబ సభ్యులు, బంధువులను దూరంగా ఉండేలా నివారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్, ఎస్ఐ లు లక్ష్మణ్ రావు, నరేష్, ప్రవచనకర్త ఎస్పీ నాయక్, అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి నిదర్శనమే ఈద్ మీలాబ్

## ● మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి పట్టణంలోని మూన్ ఫంక్షనల్‌లో ఆదివారం దారుల్ ఖైర్ వెల్ఫేర్ సొసైటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈద్ మీలాబ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణంలో ముస్లిం హిందువులు సోదర భావాలతో అన్నదమ్ముల వలె కలిసి ఉంటారని నా 50 ఏళ్ల జీవితంలో ఇప్పటివరకు ఎలాంటి మతవిద్వేశాలకు తావు లేకుండా పెద్దపల్లి పట్టణంలో ప్రశాంత వాతావరణం లో అన్ని పండుగలు జరుపుకోవడం జరుగు తుందని మతసామరస్యానికి నిదర్శనమే మన పెద్దపల్లి పట్టణమని అన్నారు. నేడు ఇంత చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించిన దారుల్ ఖైర్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులను అభినందించారు. అనంతరం చైర్మన్ గారిని శాలువాతో సన్మానించి మాదిగ శక్తి వ్యవస్థాపకులు బొంకూరి సురేందర్ సన్నీ రాజ్యాంగ పుస్తకాన్ని చైర్మన్ గారికి అందజేశారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కాన్ నాజ్ నాయ్యర్ అలీ, కౌన్సిలర్లు ఫర్హా నాజ్ సల్మాన్, నాదీమ్, పెంజర్ల రాకేష్, నాంసాని శ్రీనివాస్, జడల సురేందర్, తూముల లత సుభాష్, ఇల్లందుల రజని కృష్ణమూర్తి, మంతెన నర్సింగ్, దేవానంది రమాదేవి, సహార ఫౌండేషన్ కరీంనగర్ వక్త అబ్దుల్లా, బార్ అసోసియేషన్



అధ్యక్షులు మేకల మల్లేశం, నాయకులు మస్రత్, తాండ్ర సదానందం, బొంకూరి సురేందర్ సన్నీ, భూతగడ్డ సంపత్, బొడ్డుపల్లి శ్రీనివాస్,వ్యాపార వేత్త బాలకిషన్ జాకోటియ,గాయత్రి విద్య సంస్థల చైర్మన్ ఎల్లంకి శ్రీనివాస్, క్రిసెంట్ విద్య సంస్థల చైర్మన్ అయ్యాజ్, మత పెద్దలు, వ్యాపార వాణిజ్య యజమానులు పట్టణ ప్రముఖులు దారుల్ ఖైర్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

# నేతకాని సమాజ అభ్యున్నతికి నేతకాని సేవ ఫౌండేషన్

**హైదరాబాద్ (ది క్రైమ్ న్యూస్):** నేతకాని సమాజ అభివృద్ధి కోసం విద్య, వైద్యం, పేద కుటుంబాల సంక్షేమం లక్ష్యంగా నేతకాని సేవ ఫౌండేషన్ నిరంతరం కృషి చేస్తుందని ఫౌండేషన్ అధ్యక్షుడు కుమ్మరి అశోక్, కార్యదర్శి గంట దేవదాస్ తెలిపారు. ఆదివారం కాటారం మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవస్థానం ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన నేతకాని ప్రజాప్రతినిధులు, ఉద్యోగుల సన్మాన కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సమాజంలో వెనుకబడిన పేద నేతకాని కుటుంబాలకు విద్య, వైద్యం రంగాల్లో ఆర్థిక సహాయ సహకారాలు అందించేందుకు ఫౌండేషన్ కట్టుబడి ఉందన్నారు. యువత విద్యలో ముందుకు రావాలని, సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. నేతకాని సమాజ



ఐక్యతతోనే అభివృద్ధి సాధ్యమని, సేవా కార్యక్రమాల ద్వారా ప్రతి కుటుంబానికి చేరువ కావడమే తమ లక్ష్యమని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను విస్తరించి, సమాజానికి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి దుర్గం సాగర్ బాబు నేత, ఉపాధ్యక్షులు గాలి సదువలి, గోగుల రాజేష్, కార్యదర్శులు బీరెల్లి రాజయ్య, దొంగిరి రవి, సలహాదారులు గంట సమ్మయ్య, కొండగొర్ల రామ్ నారాయణ, ప్రచార కార్యదర్శులు కొండా రామ్, బీరెల్లి మహేష్ తదితరులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, నేతకాని కుల బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాత్రుళ్లు చపాతీలు తినవచ్చా.? ఆరోగ్య ప్రయోజనాలెన్నో తెలిస్తే.!



ఉరుకుల పరుగుల జీవితంలో భాగంగా ప్రజల లైఫ్ స్టైల్ రోజురోజుకూ మారుతూ వస్తోంది. ఇలా మారడం మూలంగా పలు అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. ప్రస్తుతం చాలా మందిని పట్టి పీడిస్తున్న సమస్య అధిక బరువు. రెగ్యులర్ డైట్‌లో క్యాలరీలు ఎక్కువ కావడం, శారీరిక శ్రమ లేకపోవడం.. అలాగే టైంకి సరిగ్గా తినకపోవడం.. ఇవి జరుగుతున్నాయ్. ఇక ఇలా ఉంటే మీ ఆరోగ్యానికే ప్రమాదమని అంటున్నారు వైద్య నిపుణులు. ఇదిలా ఉండగా.. చాలామంది రాత్రుళ్లు అన్నం బదులుగా జొన్న రొట్టెలు, రోటీ లేదా చపాతీలు లాంటివి తింటుంటారు. రాత్రిపూట ఎక్కువగా వైట్ రైస్ బదులే.. ఈ చపాతీలు తినడానికే ప్రాధాన్యత ఇస్తారు. ఎందుకంటే.! చపాతీలను తయారు చేసే గోధుమపిండిలో విటమిన్ బీ, ఇ, కాల్షియం, ఐరన్, జింక్, సోడియం, పోటాషియం, మెగ్నిషియం వంటివి పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి కావాల్సినంత శక్తిని ఇస్తాయి. పైగా వైట్ రైస్ కంటే త్వరగా చపాతీలు జీర్ణం అవుతాయి. ఇక చపాతీలను కాల్చేటప్పుడు తక్కువ నూనె వేసి కాల్చితే.. అన్నంతో పోలిస్తే క్యాలరీలు కూడా తక్కువ ఉంటాయి. రెండు లేదా మూడు చపాతీలు తింటేనే మనకు కడుపు నిండిన ఫీలింగ్ ఉంటుంది. దీని వల్ల మన బరువు కూడా కంట్రోల్‌లో ఉంటుంది. అయితే రాత్రిపూట అప్పుడే చేసుకుని చపాతీలు తినడం కంటే.. నిల్వ ఉన్న చపాతీలు తినడం వల్ల అనేక లాభాలు ఉన్నాయని వైద్యులు చెబుతున్నారు. మిగిలిపోయిన చపాతీలు తినడం వల్ల బ్లడ్ ప్రెషర్ లెవెల్స్ సమతుల్యంగా ఉండటమే కాకుండా కడుపునొప్పి సమస్య కూడా ఉండదని అంటున్నారు. గ్యాస్, కాన్స్టిపేషన్, ఎసిడిటీ వంటి సమస్యలు దూరం అవుతాయట. డయాబెటిస్ కంట్రోల్‌లో ఉంటుందట. పాలల్లో నానబెట్టుకుని తీసుకునే చపాతీలతో కూడా ఇన్నే ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయన్నారు. కాగా, మీరు ఏదైనా డైట్ ఫాలో అయ్యే ముందు కచ్చితంగా మీ డాక్టర్‌ను సంప్రదించండి.. పై వార్త కేవలం పలు అధ్యయనాలు ఆధారంగా ప్రచురితం చేసింది మాత్రమే.

# వీటిని మీ డైట్‌లో చేర్చుకుంటే.. ఖచ్చితంగా బరువు తగ్గుతారు..

భారతీయ వంటకాల్లో ఉపయోగించే మసాలాలు చాలా ఫేమస్. వీటిని కేవలం వంటలకు మాత్రమే కాకుండా..ఇతరఆరోగ్యప్రయోజనాలుకూడాఉన్నాయి. పూర్వం మందులు సరిగ్గా లేనప్పుడు..వీటినే చికిత్సకు ఉపయోగించేవారు. ఈమసాలాల్లో లవంగాలు కూడా ఒకటి. లవంగాలను పలు రకాల ఆహార పదార్థాల్లో ఉపయోగిస్తూ ఉంటారు. లవంగాల్లో ఎన్నో ఆరోగ్య కరమైన పోషకాలు ఉన్నాయి. వీటితో అనేక వ్యాధులను నయం చేసుకోవచ్చు. లవంగాల్లో పలు రకాల యాంటీ ఆక్సిడెంట్లు కూడా లభ్యమవుతాయి. లవంగాలు తీసుకోవడం వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తి అనేది పెరుగుతుంది. దీని వల్ల పలు రకాల సీజనల్ వ్యాధులతో పోరాడే శక్తి లభిస్తుంది. లవంగాలతో నోటి ఆరోగ్యాన్ని కూడా మెరుగు పరచుకోవచ్చు. దంతాలు, చిగుళ్ల సమస్యలు, నోటి దుర్వాసన తగ్గించుకోవచ్చు.లవంగాల్లో ఉండే యాంటీ బ్యాక్టీరియల్ గుణాలతో... శరీరంలోని ఫ్రీ రాడికల్స్ సమస్యను తగ్గించుకోవచ్చు. వీటితో క్యాన్సర్, గుండె జబ్బులు, డయాబెటిస్ వంటి వాటిని కంట్రోల్ చేయవచ్చు.లవంగాలతో ముఖ్యంగా బరువు కూడా తగ్గొచ్చు. వెయిట్ లాస్ అయ్యేందుకు చాలా రకాలుగా లవంగాలను యూజ్ చేయవచ్చు. రాత్రి పడుకునే ముందు గ్లాస్ నీటిలో రెండే లేదా మూడు లవంగాలను వేసి.. ఉదయం తాగాలి. అదే విధంగా లవంగాలను పొడిలా చేసుకుని.. గోరు వెచ్చని నీటిలో కలిపి అయినా తీసుకోవచ్చు. లవంగాలతోటీకూడా తయారు చేసుకుని తాగవచ్చు. ఇలా ఎలా తీసుకున్నా వెయిట్ లాస్ అవుతారు.



# చెడు కొలెస్ట్రాల్ ఎందుకు పెరుగుతోంది? దీని వల్ల ఎలాంటి సమస్యలు వస్తాయి?



గత కొన్ని సంవత్సరాలుగా అనేక వ్యాధుల పరిధి పెరిగిపోతోంది. చెడు కొలెస్ట్రాల్ పెరగడం అనే సమస్య ఎదురవుతున్నాయి. చెడు కొలెస్ట్రాల్ పెరగడం వల్ల గుండెపోటు, బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే ప్రమాదం ఉంది. ఈ రెండు వ్యాధులు ప్రాణాంతకం. ఇప్పుడు కొలెస్ట్రాల్ పెరిగే సమస్య చిన్నవయసులోనే కనిపించడం ఆందోళన కలిగిస్తోంది. దీంతో గుండెపోటు కేసులు కూడా పెరుగుతున్నాయి. అంతకుముందు పెద్దవాళ్లు చెడు కొలెస్ట్రాల్ పెరుగుతుందనే సమస్యతో తమ వద్దకు వచ్చేవారని, అయితే గత కొన్నేళ్లుగా 20 నుంచి 30 ఏళ్లలోపు వారిలో కూడా ఈ సమస్య కనిపిస్తోందని వైద్యులు చెబుతున్నారు. ఇంతలో చెడు కొలెస్ట్రాల్‌ను పెంచే సమస్యకు ప్రజలు ఎందుకు బలి అవుతున్నారనే ప్రశ్న తలెత్తుతుంది. ఈ విషయమై కార్డియాలజిస్ట్ డా.అజిత్ జైన్ మాట్లాడుతూ.. చెడు కొలెస్ట్రాల్ పెరగడానికి ప్రజల అనారోగ్య జీవనశైలి, సరైన ఆహారపు అలవాట్లు, వ్యాయామం లేకపోవడం ప్రధాన కారణాలని చెప్పారు. చాలా సందర్భాలలో, పెరిగిన చెడు కొలెస్ట్రాల్ లక్షణాలు చాలా ఆలస్యంగా గుర్తిస్తున్నారు. అటువంటి పరిస్థితిలో ఈ పెరిగిన కొలెస్ట్రాల్ కూడా గుండెపోటుకు కారణం అవుతుంది. శరీరంలో కొలెస్ట్రాల్ ఎంత మోతాదులో ఉండాలి? కొలెస్ట్రాల్‌లో చాలా రకాలు ఉన్నాయని డాక్టర్ జైన్ వివరించారు. ఇందులో అధిక సాంద్రత కలిగిన లిపోప్రొటీన్ అంటే మంచి కొలెస్ట్రాల్ మరియు తక్కువ సాంద్రత కలిగిన లిపోప్రొటీన్ అంటే చెడు కొలెస్ట్రాల్ ఉంటాయి. శరీరంలో మంచి కొలెస్ట్రాల్ 50 లేదా అంతకంటే ఎక్కువ ఉండాలి. అయితే చెడు కొలెస్ట్రాల్ ఎల్లప్పుడూ 100 కంటే తక్కువగా ఉండాలి. అంతకంటే ఎక్కువ ఉంటే వైద్యులను సంప్రదించాలి. చెడు కొలెస్ట్రాల్ పెరిగినప్పుడు ఏమి జరుగుతుంది? చెడు కొలెస్ట్రాల్ పెరగడం వల్ల అది గుండెలోని సిరల్లో పేరుకుపోతూనే ఉంటుందని, దాని వల్ల గుండె రక్తాన్ని సరిగ్గా పంప్ చేయలేకపోయి గుండెపోటు వస్తుందని డాక్టర్ జైన్ వివరిస్తున్నారు. అయితే సరైన సమయంలో పరీక్షలు చేయించుకోవడం, జీవనశైలిలో మార్పులు చేసుకోవడం ద్వారా దీన్ని అదుపులో ఉంచుకోవచ్చు. చెడు కొలెస్ట్రాల్‌ను ఎలా తగ్గించాలి. జంక్ ఫుడ్ మానుకోండి పరిమిత పరిమాణంలో మాత్రమే స్వీట్లు తినండి శారీరకంగా చురుకుగా ఉండండి తగినంత నిద్ర పొందండి ధూమపానం, మద్యపానం తగ్గించండి.

## తిన్న వెంటనే నిద్రపోవడం ఎంత ప్రమాదమో తెలుసా?



రాత్రి భోజనం చేసిన తర్వాత నేరుగా పడుకునే అలవాటు ఉంటే ఈరోజు నుంచి దీన్ని ఆపేయాలని నిపుణులు సూచిస్తున్నారు. ఎందుకంటే ఇది జీర్ణవ్యవస్థకు చాలా ఇబ్బందిని కలిగిస్తుంది. తిన్న వెంటనే నిద్రపోవడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు వస్తాయి. రాత్రి భోజనం చేసిన వెంటనే నిద్రపోవడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని వైద్య నిపుణులు చెబుతున్నారు . అందుకే భోజనం చేసిన వెంటనే నిద్రపోకూడదని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. తిన్న తర్వాత 2 నుంచి 3 గంటల గ్యాప్ ఉండాలంటున్నారు. తిన్న వెంటనే నిద్రపోవడం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు: రాత్రి భోజనం చేసిన వెంటనే నిద్రపోవడం మధుమేహం వంటి తీవ్రమైన వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుందని చెబుతున్నారు నిపుణులు. ఈ అలవాటు శరీరంలో గ్లూకోజ్ స్థాయిని పెంచుతుంది. అందుకే తిన్న వెంటనే నిద్రపోకండి. ఇలా చేయడం వల్ల మధుమేహం, ఊబకాయం వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది జీర్ణ సమస్యలు: రాత్రి భోజనం చేసిన వెంటనే నిద్రపోవడం వల్ల అనేక జీర్ణ సమస్యలు వస్తాయి. తిన్న వెంటనే నిద్రపోవడం జీర్ణవ్యవస్థపై చెడు ప్రభావం చూపుతుంది. అదే సమయంలో జీర్ణక్రియ నెమ్మదిగా ఉంటుంది. ఆహారం సరిగ్గా జీర్ణం కాక పొట్ట ఉబ్బరం, అజీర్ణం వంటి సమస్యలు వస్తాయి. గుండెల్లో మంట: తిన్న వెంటనే నిద్రపోవడం వల్ల గుండెల్లో మంట వస్తుంది. ఎసిడిటీ, గుండెల్లో మంట, గుండెల్లో మంట వంటి సమస్యలు కూడా వస్తాయి. మీరు ఇప్పటికే ఎసిడిటీతో బాధపడుతున్నట్లయితే మీరు తిన్న వెంటనే నిద్రపోకూడదు. జీవక్రియ సమస్యలు ఉండవచ్చు:తిన్నవెంటనే నిద్రపోవడం వల్ల జీవక్రియ సమస్యలు తలెత్తుతాయి. అలాగే, ఇది ఊబకాయం, నిద్ర మరియు ఆరోగ్య సంబంధిత సమస్యలను కలిగిస్తుంది.

## చందమామలాంటి మచ్చలేని అందం మీసొంతం కావాలంటే ఉల్లి రసం ఇలా వాడండి..



జుట్టు ఆరోగ్యంగా పెరిగేందుకు చాలా మంది ఉల్లిపాయల రసాన్ని ఉపయోగిస్తారు. అయితే ఇది జుట్టుకే కాదు చర్మానికి కూడా మేలు చేస్తుంది. చర్మంపై ఏర్పడిన మచ్చలను తొలగించడంలో ఉల్లిపాయ ప్రభావవంతంగా పనిచేస్తుంది. ఈ రోజుల్లో చాలా మంది ముఖంపై ఎర్రటి మచ్చల సమస్యతో బాధపడుతున్నారు. ఇది ముఖం అందాన్ని తగ్గిస్తుంది. చర్మంపై ఈ మచ్చలను తొలగించడం అంత సులభం కాదు. కానీ ఉల్లిపాయ ఆ పనిని సులభతరం చేస్తుంది. అయితే దీనికి ముందు, అసలు ఇలా ఎందుకు జరుగుతుందో మీరు తెలుసుకోవాలి? ముఖంపై ఎర్రటి మచ్చలు ఏర్పడటానికి అసలు కారణం చర్మంలో మెలనిన్ స్థాయి పెరుగుదల. శరీరంలో మెలనిన్ స్థాయిలు పెరిగడం వల్ల ఇలా జరుగుతుంది. మచ్చలను తొలగించడానికి ఉల్లిపాయ రసాన్ని క్రమం తప్పకుండా ఉపయోగించవచ్చు. ఉల్లిపాయ రసంలో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ పిగ్మెంటేషన్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి చర్మంపై మచ్చలను తగ్గించడంలో సహాయపడతాయి. మచ్చలను తొలగించడానికి ముందుగా.. 1 నుంచి 2 చెంచాల ఉల్లిపాయ రసాన్ని తీసుకోవాలి. కాటన్ సహాయంతో ఉల్లిరసాన్ని చర్మంపై ఎర్రగా ఉన్న ప్రదేశంలో అప్లై చేసి సున్నితంగా మసాజ్ చేయాలి. సుమారు 10 నిమిషాల పాటు మసాజ్ చేసిన తర్వాత ముఖం కడుక్కోవాలి. ఇలా రోజూ చేయడం వల్ల మచ్చల సమస్య నుంచి బయటపడవచ్చు. మచ్చలను తొలగించడానికి ఉల్లిపాయ రసంతోపాటు తేనెను కూడా ఉపయోగించవచ్చు. తేనెలో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. ఇది ముఖంపై మచ్చలను సులువుగా తగ్గిస్తుంది. 1 టీస్పూన్ ఉల్లిపాయ రసంలో కొద్దిగా తేనె కలపాలి. దీన్ని ముఖానికి పట్టించి 10 నిమిషాల పాటు అలాగే ఉంచి, తర్వాత నీళ్లతో ముఖాన్ని శుభ్రంగా కడిగేసుకుంటే సరి.

# పని విభజనతో ముప్పారం విలేజ్ కేబినెట్

## ఊరు కోసం శాఖల వారిగా బాధ్యులు

## పని విభజన శాఖలతో సమన్వయం



గ్రామ సర్పంచి రేణుక


వయోజనుల పరీక్షలను పరిశీలిస్తున్న స్త్రీ శిశు సంక్షేమ శాఖ బాధ్యురాలు కృష్ణవేణి



**వరంగల్ ప్రతినిధి, మార్చి29 (నినాదం): గ్రామస్థాయిలో సమర్థవంత, సమీప పాలన కోసం ఏర్పాటు చేసిన విలేజీ కేబినేట్ ఇప్పుడిప్పుడే సత్ఫలితాలనిస్తోంది. ధర్మసాగర్ మండలం ముప్పారం గ్రామంలో విలేజ్ కేబినెట్ వ్యవస్థ పూర్తి స్థాయిలో అమలులోకి వచ్చిన అనంతరం సంబంధింత వార్డు సభ్యులు అధికార వికేంద్రీకరణ సూత్రాన్ని పునాదిగా చేసుకుని, పని విభజనతో ప్రతిశాఖపై పట్టు పెంచుకునే ప్రయత్నం చేస్తున్నారు. తాగునీరు, సాగునీరు, పంచాయతీరాజ్, వ్యవసాయం, విద్య, వైద్యం, రెవెన్యూ, విద్యాశాఖ వంటి ముఖ్యమైన విభాగాలు స్వతంత్రంగా నిర్వహించుకునే ప్రయత్నంలో ఉన్నారు.**

ప్రధానంగా గ్రామ అవసరాలైన పారిశుద్యం, తాగునీటి సరపరా, పంచాయతీ విభాగం బాద్యతలు నిర్వహిస్తున్న వెల్దండి శ్వేత విద్యాసాగర్ ప్రతీ రోజు ఉదయం గ్రామ సిబ్బందితో చేపడుతున్న పారిశుద్య పనులను పరిశీలి స్తున్నారు. ఉపసర్పంచ్ తాళ్లపల్లి కుమార స్వామి నిత్యం వీధి దీపాలు, గ్రామవిద్యుదీ కరణ పర్యవేక్షిస్తున్నారు. అంగన్ వాడీ కేంద్రాలపై ముంజ క్రిష్ణవేణి గౌడ్ నిత్యం పరిశీలిస్తూ స్త్రీ శిశు సంక్షేమంపై దృష్టి సారిస్తున్నారు. గ్రామంలో వైద్యం, వారం తప్పు వైద్య శిబిరాల నిర్వహణపై గోకల ప్రణీత సలీం పట్టు సాదించి గ్రామస్థులకు, వైద్యులకు సమన్వయకర్తగా వ్యవహరిస్తున్నారు. దేవాలయాలపై ఎతిరాజుల శోభా, సంక్షేమ కార్యక్రమాలపై సునిత, నీటిపారుదల అంశాలపై వేములకొండ యాదగిరి, రోడ్ల నిర్వహణపై కందుకూరి విజయచందర్ లు నిత్యం పర్యవేక్షిస్తున్నారు. ఇటీవలే ప్రైవేట్ పాఠశాలల నుండి ప్రభుత్వ పాఠాశాలల్లో విద్యార్థులను చేర్పించడంలో విద్యాశాఖ బాద్యుడు రాజేశ్ కీలక పాత్ర పోషిస్తున్నారు. గ్రామంలో 12 శాఖలను సమర్థవంతంగా నిర్వహించడం ద్వారా గ్రామస్థులు ఈ మార్పును ఆహ్వానిస్తున్నట్టు గ్రామ సర్పంచ్ గుంటిపల్లి రేణుక తెలిపారు. "

**సత్వర నిర్ణయాలు తక్షణ పరిష్కారాలు : సర్పంచ్ గుంటిపల్లి రేణుక**

గ్రామస్థుల పరిష్కారం కోసం వారం వారం ఫిర్యాదులు స్వీకరించి వాటి సత్వర పరిష్కారం దిశగా కృషి చేస్తున్నట్టు గ్రామ సర్పంచ్ గుంటిపల్లి రేణుక స్పష్టం చేశారు. ఏ పని అయినా మండల కేంద్రం లేదా జిల్లా కేంద్రానికి వెళ్లాల్సి వస్తుందని అన్ని సేవలు సర్టిఫికెట్లు, పెన్షన్లు, వ్యవసాయ సహాయం, ఆరోగ్య సేవలు గ్రామంలోనే లభించే విధంగా ఏర్పాటు చేస్తామని గ్రామ చెప్పారు. అధికార వికేంద్రీ కరణ వల్ల నిర్ణయాలు త్వరగా తీసుకోవడం సాధ్యమవుతోంద అనవసర జాప్యాలు తగ్గి, సమస్య లు తక్షణం పరిష్కారమవుతున్నాయని తెలిపారు. "ప్రతి ముప్పారం గ్రామంలోని ఈ విలేజ్ కేబినెట్ మోడల్ రాష్ట్రంలోని ఇతర గ్రామాలకు ఉదాహరణగా నిలుస్తోందని ధీమా వ్యక్తం చేశారు. ఎంపి కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రోత్సాహంతో, గ్రామస్థుల సానుకూల స్పందనతో ఈ వ్యవస్థను మరింత బలపేతం చేస్తామని, ఈ కొత్త వ్యవస్థ ద్వారా గ్రామ స్వరాజ్యం ఆశయం మరింత దగ్గరవుతోందని ఆశాభావం వ్యక్తం చేసారు.




వైద్య ఆరోగ్య శిబిరాన్ని పరిశీలిస్తున్న ఆరోగ్యశాఖ బాధ్యురాలు గోకల ప్రణీత


ప్రభుత్వ బడులలో పిల్లలను చేర్పిస్తున్న విద్యాశాఖ బాధ్యుడు రాజేష్

### 3500లకుపైగా పాటలతో

# సినీ కవి ఆనంద్ బక్షి రికార్డు

### మార్చి 30...ఆనంద్ బక్షి వర్ధంతి

638 హిందీ సినిమాలకు 3500లకు పైగా పాటలను వ్రాసిన రికార్డు ఆయనకే సొంతం. ఉత్తమ గేయ రచయితగా ఫిల్మ్‌ఫేర్ పురస్కారానికై 40 సార్లు ప్రతిపాదింప బడి, 4 పర్యాయాలు ఉత్తమ గేయ రచయితగా ఫిల్మ్‌ఫేర్ పురస్కారం దక్కించుకున్న ఘనత ఆయనదే. అయిదు దశాబ్దాల నాడు నాటి సినీ ప్రేక్షకులకు, పాటల శ్రోతలకు సుపరిచితమైన పేరు ఆయనది. నాడు పేరుమోసిన ఎందరో సంగీత దర్శకులు ఆయన రచనలకు బాణీలు సమకూర్చగా, ఎందరో సినీ నేపథ్య గాయకులు పాటలు పాడారు. ఆయనే అనేకానేక జనరంజకమైన పాటలను రచించి జన హృదయాలలో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్న సుప్రసిద్ధ హిందీ సినీ కవి ఆనంద్ బక్షి.

ఆనంద్ బక్షి (బక్షి ఆనంద్ ప్రకాష్ వైద్) ప్రస్తుతం పాకిస్తాన్‌లో ఉన్న రావల్పిం డిలో 1930, జూలై 21న జన్మించారు. ఇతని పూర్వీకులు రావల్పిండి సమీ పంలో ఉన్న కుర్రీ గ్రామానికి చెందిన మోహ్యాల్ బ్రాహ్మణులు. వారి మూలా లు కాశ్మీర్‌లో ఉన్నాయి. ఇతడు 5 సంవత్సరాల వయసులో ఉన్నప్పుడు ఆయ న తల్లి సుమిత్ర మరణించింది. దేశ విభజన సమయంలో ఆయన కుటుం బం పూనే, మీరట్‌ల గుండా ప్రయాణించి ఢిల్లీకి వలస వచ్చి, అక్కడ స్థిరపడింది.

అయన ప్రాథమిక విద్య అనంతరం భారతీయ సైన్యంలో చేరారు. చిన్నతనం నుండే కవిత్వం వ్రాయాలని ఉబలాటం ఉండేది. అయితే సైన్యంలో సమయం దొరకక ఎక్కువగా వ్రాయడానికి కుదరలేదు. సమయం చిక్కినప్పుడల్లా కవిత్వం వ్రాసేవారు. తన పాటలను సైన్యంలో స్థానిక కార్యక్రమాలలో ఉపయోగించే వారు. సైన్యంలో ఎక్కువ కాలం పనిచేశారు.

బక్షీ హిందీ సినిమాలలో రచయితగా, గాయకుడిగా పేరు తెచ్చు కోవాలని రంగ ప్రవేశం చేసినా, చివరకు గేయ రచయితగానే రాణించారు. బ్రిజ్‌మోహన్ సినిమా భలా ఆద్మీ (1958) చిత్రంతో ఆయనకు గీత రచయితగా గుర్తింపు వచ్చింది. 1956 నుండి 1962 వరకు కొన్ని చిత్రాలకు పని.చేసినా 1962లో



మెహెందీ లగీ మేరీ హాత్తో ఆయన విజయ పరంపర ప్రారంభ మయ్యింది. ఆయన మొత్తం 638 హిందీ సినిమాలకు 3500లకు పైగా పాటలను వ్రాశారు. భక్షీ పాటలకు లక్ష్మీకాంత్ ప్యారేలాల్, ఆర్.డి.బర్మన్, కళ్యాణ్‌జీ ఆనంద్‌జీ, ఎస్.డి.బర్మన్, అను మాలిక్, రాజేష్ రోషన్, ఆనంద్ మి లింద్ మొదలైన సంగీత దర్శకులు బాణీలు కూర్చగా, షంషాద్ బేగం, ఇలా అరుణ్, ఖుర్షీద్ బావ్రా, అమీర్ బాయి కర్ణాటకి, సుధా మల్హోత్రా, కిశోర్ కుమార్, శైలేంద్ర సింగ్, కుమార్ సానూ, కవితా కృష్ణమూర్తి వంటి అనేక మంది గాయనీ గాయకులు పాటలను గానం చేశారు.

భక్షీ వ్రాసిన పాటలలో 1972లో వచ్చిన హరేరామ హరేకృష్ణ చిత్రంలోని దమ్ మారో దమ్ పాట ఇతడిని ప్రతిభావంతుడైన రచయితగా నిలబెట్టింది. ఆయన గీతరచన చేసిన చిత్రాలలో బాబీ, అమర్ ప్రేమ్, ఆరాధన, జీనే కీ రాహ్, మేరా గావ్ మేరా దేశ్, ఆయే దిన్ బహార్ కే, ఆయా సావన్ ఝూమ్‌కే, సీతా ఔర్ గీతా, షోలే, ధరమ్ వీర్, నగీనా, లమ్హే, హమ్, మొహ్రా, దిల్ వాలే దుల్హనియా లేజాయేంగే, పర్‌దేశ్, దుష్మన్, తాళ్, మొహబ్బతే, గదర్: ఏక్ ప్రేమ్ కథ, యాదే వంటి అనేక విజయ వంతమైన చిత్రాలున్నాయి.

ఊపిరితిత్తులు, గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతు, బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్‌తో 2002, మార్చి 30వ తేదీన తన 71వ యేట మరణించారు. ఆయన రచించిన పాటలున్న చివరి సినిమా మెహబూబా మరణానంతరం విడుదలయ్యింది.

**- రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్
9440595494**

# నవ్వులను నరికేసి

తొలి నాళ్లలో ఆమె నవ్వుల కొలనులో
నన్ను నెట్టేసి సంబరాల జలకాలాడించేది
ఇప్పుడు ఆమె ఆ నవ్వులను నరికేసి
నాకు నరకాన్ని సోపతి చేసింది
మొదట్లో నా పెయ్యి చుట్టూ వైఫై లా
వ్యాపించి నాకు ఊపిరాడకుండా చేసేది
ఇప్పుడు మాటల సూదులను గుచ్చుతూ
నా పెయ్యినంతా ఆమె జల్లెడ చేస్తుంది

ప్రతీ మాటకు తప్పును తవ్వి తీస్తూ
నా కంటి మీద కునుకు లేకుండా చేస్తూ
సూర్యకాంతంలా చిందులు వేస్తుంది
కోపానికి కేరాఫ్ గా మారి పేటెంట్ తీసుకుంది

నిజంగా ఆమె హృదయం ఆకాశ మంతా
విశాలమైనది సముద్ర మంతా లోతైనది
మాట కఠినమైనా మనసు మాత్రం వెన్న
దాన గుణంలో ఆమె ధర్మరాజుకు చెల్లెలు

సముద్రంలో ఆటుపోటులు వస్తూనే ఉంటాయి
కానీ సముద్రం మాత్రం స్థిరంగా ఉంటుంది
చీకటి , రాత్రలు వస్తూనే ఉంటాయి కానీ
కాలం మాత్రం సాగిపోతూనే ఉంటుంది
అలానే మన స్నేహంలో అనుమానాలు,
అపోహలు వస్తూనే ఉంటాయి మనం కూడా
అర్థం చేసుకోవాలి ఆగం కాకూడదు

మన కలయిక కాలానికి కన్ను కుట్టినట్లుంది
అన్నారం షరీఫ్ లో కందూరు చేయిస్తా
మనల్ని చూసి జనాలకు ఎర్రి లేచినట్టుంది
ఖిలా వరంగల్ లో ఒక తాయతను కట్టిస్తా
సమ్మక్క సారక్క దగ్గర యాటను కోయించి
శంభునిపేట లో ఇఫ్తార్ విందును ఇచ్చేస్తా

నా సామ్రాజ్యానికి నిన్ను రాణిని చేసి
షాజహాన్ అసూయపడేలా వరంగల్ చౌరస్తాలో
మరో తాజ్ మహల్‌ను నిర్మిస్తా
మన తీపి గుర్తులన్నీ ఒక దగ్గర కుప్పపోసి
ఫబ్లిక్ గార్డెన్ లో ఒక మ్యూజియాన్ని నిర్మిస్తా
నీ అందమైన రూపాన్ని అక్షర రూపం చేసేసి
కాళిదాసు కుళ్ళుకునేలా ఒక అందమైన కావ్యాన్ని రాసేస్తా



**తాటిపాముల రమేశ్ (తార)
7981566031**

# తొలి తెలుగు సినీ కథా నాయకురాలు కమలాబాయి

## నేడు సురభి కమలాబాయి వర్ధంతి

**సురభి కమలాబాయి (1907 - 1971) తొలి తెలుగు సినిమా నటీమణి, గాయని. ఆమె 1931లో హెచ్.ఎం.రెడ్డి నిర్మించిన తొలి తెలుగు టాకీ చిత్రము భక్తప్రహ్లాద లో లీలావతి పాత్ర ధరించారు. కమలాబాయి 1907లో సురభి నాటక కళాకారుల కుటుంబములో జన్మించారు. ఆమె తండ్రి కృష్ణాజీరావు. తల్లి వెంకూబాయి కమలాబాయితో గర్భవతిగా ఉండి ఒక నాటకములో దమయంతి పాత్ర వేస్తున్నప్పుడు పురిటినొప్పులు రాగా తెరదించి ఆ రంగస్థలము పైనే కమలాబాయిని ప్రసవించడం విశేషం. ప్రేక్షకులు ఇదికూడా నాటకములో భాగమనుకొన్నారు. అసలు విషయం తెలిసిన తర్వాత ప్రేక్షకులు చంటిబిడ్డ మీద డబ్బుల వర్షం కురిపించారు.**

రంగస్థల కుటుంబంలో పుట్టిన కమలాబాయికి చిన్నప్పటి నుండే నటన అలవాటయింది. బాల్యంలో కృష్ణుని, ప్రహ్లాదుని పాత్రలు వేస్తుండే వారు. యుక్త వయసు వచ్చిన తర్వాత మగ పాత్రలు ఆపేసి ఆడ పాత్రలు ధరించడం ప్రారంభించారు. అందరూ మహిళలే నటించి విజయ వంతమైన సావిత్రి నాటకంలో ఆమె సావిత్రి పాత్రను పోషించారు.

బాల్యం నుంచి రంగస్థల నటిగా ఎదుగుతూ హెచ్.ఎం.రెడ్డి రూపొందించిన తొలి టాకీ చిత్రం 'భక్త ప్రహ్లాద'లో హిరణ్య కశపునిగా నటించిన మునిపల్లె వెంకట సుబ్బయ్య సరసన లీలావతిగా ఆమె పరిచయమయ్యారు. సర్వోత్తమ బదామి దర్శకత్వంలో సాగర్ ఫిలింస్ రూపొందించిన 'పాదుకా పట్టాభిషేకం'లో సీతగా అద్దంకి శ్రీరామమూర్తి సరసన, సాగర్ ఫిలింస్ బాదామి సర్వోత్తంతో రూపొందించిన 'శకుంతల'లో శకుంతలగా యడవల్లి సూర్యనారాయణతో నటించారు. బి.వి.రామానందం దర్శకత్వంలో కృష్ణా ఫిలింస్ నిర్మించిన 'సావిత్రి'లో సావిత్రిగా టైటిల్ రోల్ పోషించారు. సరస్వతి సినీ టోన్ నిర్మించిన 'పృథ్వీపుత్ర'లో ఓ ముఖ పాత్ర పోషించారు.

కమలాబాయి ప్రతిభ గురించి విని, ప్రత్యక్షంగా చూసి ముగ్ధుడైన సాగర్ ఫిల్మ్ అధినేత కమలాబాయిని బొంబాయికి ఆహ్వానించారు. అక్కడే పదేళ్లపాటు ఉండి సాగర్ ఫిల్మ్







నిర్మించిన సినిమాలలో నటించింది. మహాభారతం వంటి 25 చిత్రాలలో ఆమె నటించారు.

1939లో విడుదలైన భక్తజయదేవ సినిమాతో మళ్ళీ తెలుగు సినిమాలలో నటించడం ప్రారంభించారు. విశాఖ పట్నం లోని ఆంధ్రా సినీ టోన్ అనే చిత్ర నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో రూపుదిద్దుకున్న ఆ చిత్రాన్ని తెలుగు, బెంగాలీ భాషలలో నిర్మించారు. ఈ రెండు భాషలలోనూ కమలాభాయే కథానాయకి. ఆ చిత్రంలో రెంటచింతల సత్యనారాయణ, సురభి కమలాబాయి ముఖ్య పాత్రధారులు. ఆ చిత్రానికి హిరేన్ బోస్ అనే బెంగాలీ ఆయన దర్శకుడు. అయితే ఆయన సాంకేతిక పరిజ్ఞానం అంతంత మాత్రం కావడంతో చిత్ర నిర్మాణం సరిగా సాగలేదు. నిర్మాణం ఆగిపోయి నిర్మాతలకు భారీగా నష్టం వచ్చే పరిస్థితిలో కథానాయిక పాత్ర ధరించడంతో పాటు దర్శకత్వం, ఎడిటింగ్ కూడా తనే నిర్వహించి, చిత్రాన్ని పూర్తి చేసి అందర్నీ ఆశ్చర్యపరచారు కమలాబాయి. అయితే చిత్రం టైటిల్స్ లో మాత్రం దర్శకుడిగా హిరెన్ బోస్ పేరే కనబడుతుంది.

అలాగే తొలి ద్విభాషా చిత్రమైన తుకారాం (1940) తెలుగు వెర్షన్లో ఆమె నటించారు. అప్పటి వరకు కథానాయకి పాత్రలు పోషించిన కమలాబాయి ఆ తర్వాత సినిమాలలో కారెక్టర్ రోల్సు వెయ్యటం ప్రారంభించారు. ఈ విధంగా నటించిన సినిమాలలో పత్ని, మల్లీశ్వరి, లక్ష్మమ్మ, పాతాళభైరవి, సంక్రాంతి, అగ్నిపరీక్ష ముఖ్యమైనవి.

కమలాబాయి సినిమాల ద్వారా సంపాదించిన డబ్బు ముప్పై వేలను భవిష్యత్తు అవసరాలకై ఒక బ్యాంకులో డిపాజిట్టు చేయగా, ఆ బ్యాంకు దివాళా తీసి, తన డబ్బు కోల్పోయి చివరి దశలో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వయసు మీదపడి సినిమాలలో అవకాశాలు సన్నగిల్లినా ఇంట్లో ఊరకే కూర్చోలేక తన అక్క కూతురైన సురభి బాలసరస్వతితో పాటు షూటింగులకు వెళుతుండే వారు. అలా ఆర్థిక ఇబ్బందులో అవసాన దశలో 1971, మార్చి 30న మరణించారు.

భక్తప్రహ్లాద (1931) - లీలావతి;
శకుంతల (1932);పాదుకా పట్టాభిషేకం (1932) - సీతాదేవి; సావిత్రి (1933); పృథ్వీపుత్ర (1933); షెహర్ కా జాదూ (1934) - లైలా; ద్రౌపదీ మానసంరక్షణం (1936); దో దివానే (1936);
బేఖరాబ్ జాన్ (1936); తుకారాం (1938); భక్త జయదేవ (1938);
భూకైలాస్ (1940); మంగళ (1951); పాతాళభైరవి (1951);
మల్లీశ్వరి (1951); దేవదాసు (1953);మాంగల్య బలం (1958);
పెళ్లినాటి ప్రమాణాలు (1958);
జయభేరి (1959); వాగ్దానం (1961); తదితర చిత్రాలలో విభిన్న పాత్రలు పోషించారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...
9440595494**

# తెలుగు సినీ రంగ అగ్ర నటుడు చిత్తూరు నాగయ్య

చిత్తూరు నాగయ్య (1896 -- 1973) తెలుగు సినీ చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోయిన మహా నటుడు. భక్తి ప్రధాన పాత్రలు, చారిత్రక, సామాజిక పాత్రల్లో ఆయన అపూర్వమైన ప్రతిభను కనబరిచారు. నటుడిగా, గాయకుడిగా, దర్శకుడిగా, నిర్మాతగా ఆయన తెలుగు నాట అగ్రశ్రేణి కళాకారుడిగా గుర్తింపు పొందారు.

చిత్తూరు నాగయ్య 1896 మార్చి 28న ఆంధ్రప్రదేశ్ లోని చిత్తూరు జిల్లా, రేపల్లె గ్రామంలో జన్మించారు. ఆయన అసలు పేరు ఉప్పలదడియం నాగయ్య శర్మ. చిన్ననాట నుండే నాటకాలపై ఆసక్తి పెంచుకున్న నాగయ్య, విద్యాభ్యాసం పూర్తయ్యాక ప్రభుత్వ ఉద్యోగం చేపట్టారు.

అయితే, ఆయన హృదయం కళలపైనే ఆసక్తిగా ఉండడంతో, ఉద్యోగాన్ని వదిలేసి నాటక రంగంలో ప్రవేశించారు. సంగీతంపై గాఢమైన ప్రేమ ఉండటంతో కర్ణాటక సంగీతం లో శిక్షణ తీసుకున్నారు.

నాగయ్య తన నటనా ప్రస్థానాన్ని నాటకాల ద్వారా ప్రారంభించారు. సత్య హరిశ్చంద్ర, శ్రీకృష్ణ తులాభారం, బిల్హ - రంగనాథం వంటి నాటకాలలో ఆయన అద్భుతంగా నటించి, ప్రేక్షకుల అభిమానం పొందారు.

ఆయన భావ ప్రదర్శన, సంభాషణా నైపుణ్యం, సంగీత ప్రతిభ నటనలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. నాటక రంగంలో అందరినీ ఆకట్టుకున్న నాగయ్య, సినిమాల వైపు మళ్ళారు.




1937లో "గృహలక్ష్మి" చిత్రంతో నాగయ్య సినీ రంగంలో అడుగు పెట్టారు. ఈ సినిమా ఆయనకు మంచి గుర్తింపును తెచ్చి పెట్టింది. ఆయన ప్రధానంగా పౌరాణిక, భక్తి ప్రధాన, చారిత్రక చిత్రాల్లో గొప్ప పాత్రలు పోషించి, తెలుగు సినిమా చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడే స్థాయికి ఎదిగారు.

నాగయ్య నటించిన కొన్ని అత్యంత ప్రఖ్యాత చిత్రాలలో...భక్త పోతన (1942)లో -- పోతనగా ఆయన నటన అపురూపం, త్యాగయ్య (1946)లో త్యాగరాజ స్వామిగా ఆయన జీవించేసినంత గొప్ప నటన, శ్రీ వెంకటేశ్వర మహాత్మ్యం (1939)లో శ్రీవేంకటేశ్వరునిగా విశిష్టమైన నటన మరపు రానివి. అలాగే భక్త రామదాసు (1943)లో భక్త రామదాసుగా నటించి ప్రేక్షకుల గుండెల్లో నిలిచి పోయారు. యోగి వేమన (1947)లో యోగి వేమన పాత్రలో అద్భుతమైన అభినయం చూపారు. స్వర్గసీమ (1945)లో సామాజిక చిత్రంలో కూడా తన ప్రతిభను ప్రదర్శించారు. మల్లీశ్వరి (1951)లో ముఖ్యపాత్ర పోషించి ప్రేక్షకులను మెప్పించారు. దేవదాసు (1953)లో కీలకపాత్ర పోషించి ప్రేక్షకులను అలరించారు."త్యాగయ్య" చిత్రం జాతీయ స్థాయిలో ప్రశంసలు పొందింది. ఇది భారతీయ సినీ చరిత్రలో తొలి జీవిత చరిత్ర (బయోపిక్) సినిమా గా చరిత్ర సృష్టించింది.

నాగయ్య గొప్ప గాయకుడు కూడా. ఆయన తన సినిమాల్లో చాలా పాటలు స్వయంగా పాడేవారు. ముఖ్యంగా భక్తి గీతాలు, కీర్తనలు ఆయన గొంతులో అద్భుతంగా ప్రతి ధ్వనించేవి.

నాగయ్య నటుడిగా మాత్రమే కాకుండా, దర్శకుడిగా, నిర్మాతగా కూడా గుర్తింపు పొందారు. ఆయన స్వీయ దర్శక త్వంలో "త్యాగయ్య" సినిమాను నిర్మించి, జాతీయ అవార్డు గెలుచు కున్నారు. ఈ చిత్రం భారతీయ సినీ చరిత్రలో సంగీత కారుల జీవితాలను ఆధారంగా తీసుకుని నిర్మించిన తొలి చిత్రం.

సినిమారంగంలో గొప్ప స్థాయికి ఎదిగిన నాగయ్య, జీవితాంతం కళా రంగానికి అంకిత మయ్యారు. అయితే, జీవితాంతం సినిమా రంగానికే అంకితమై ఉన్నా, చివరి దశలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అనారోగ్యంతో బాధ పడుతూ 1973 డిసెంబర్ 30న, చెన్నైలో మరణించారు. తెలుగు సినిమాకు భక్తి రస ప్రధాన పాత్రలలో మూడో కన్నుగా నిలిచారు. తెలుగు సినిమాను జాతీయ స్థాయికి తీసుకెళ్లిన ప్రముఖ నటుల్లో ఒకరు. సినిమా ద్వారా సంగీతాన్ని ప్రజలకు చేరువ చేశారు. నేటికీ ఆయన నటన, గానం మనసులో నిలిచేలా ఉంటుంది.

చిత్తూరు నాగయ్య తెలుగులో తొలి మహా నటుల్లో ఒకరు. భక్తి ప్రధానమైన పాత్రలతో ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేసిన ఆయన, సినీ రంగంలో తనదైన సుస్థిరమైన స్థానం సంపాదించారు. నటన, సంగీతం, దర్శకత్వం, నిర్మాణం -- ఇలా అనేక రంగాల్లో తనదైన ముద్ర వేసిన ఆయన తెలుగు సినిమా చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోతారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్
కాల మిస్ట్...9440595494**

Crime News క్రైమ్ న్యూస్ తెలుగు దినపత్రిక

# బలపడ్డ పచ్చ బంధం..!



**బీఆర్ఎస్‌కు రమణ.. రామ్.. రామ్!**
**కీలక సమావేశానికి డుమ్మా..!**
**శల్య సారథ్యం తేటతెల్లం..!**



**జగిత్యాల ప్రతినిధి మార్చి 29 :** వెనుకా ముందుఆలో చించక ండా తొందరపాటు నిర్ణయం తీసుకున్నామని 60కోట్లు ఖర్చు చేసి బీసీ నాయకుడు అని ఎల్ రమణ ను ఎమ్మెల్సీచేస్తే పార్టీకి ఆయన చేసింది ఏమీ లేదని కేటీఆర్ తనఅనుంగులతో విచారం వ్యక్తం చేసినట్లు విశ్వసనీయసమాచారం.! క ష్టకాలంలో ప్రభుత్వం పక్కన చేరి ఫిరాయింపుఎమ్మెల్యే తో కలిసి పార్టీకి నష్టం చేసినట్లు టిఆర్ఎస్ అధిష్టానంఓ నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. జగిత్యాల రాజకీయాపరిణామాలు వేగంగా మారుతున్నాయి. ఒక్క ఫిరాయింపుసమస్యతో జగిత్యాల జిల్లా రాజకీయాలు అస్తవ్యస్తమ య్యాయి.ఎవరు ఏ పార్టీలో ఉన్నారో జెండా ఏంటో ఎజెండా ఏంటో అర్థంకాని దుర్భర పరిస్థితి నెలకొంది. కలిసి పనిచేసుడనే ఓ కాన్సెప్ట్‌తీసుకొచ్చి పార్టీ సిద్ధాంతాలను బొందపెట్టి ప్రశ్నించడంప్రతిపక్షమే లేకుండా చేసుకొని అవినీతితో అంటగాగుతున్నదౌర్భాగ్యపు రాజకీయాలను జగిత్యాల జిల్లాలో కొనసాగుతున్నాయి. జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ రాజీనామాతో ఎల్ రమణకు సెగతగిలింది. పైకి బాగానే నటిస్తున్న జిల్లాలో ఉండి నియోజకవర్గంలోని కీలక వ్యక్తులను జీవన్ రెడ్డి చేరికను వ్యతిరేకించాలంటూఉకుంజారి చేస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. గడిచినమున్సిపల్ ఎన్నికలో సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఫిరాయింపుఎమ్మెల్యే సంజయ్ క ుమార్ తో కలిసి టీఆర్ఎస్ అభ్యర్థులనుఓడగొట్టడంలో ఎల్ రమణ ముఖ్య భూమిక పోషించారనిఆరోపణల ను కెసిఆర్ బలంగా నమ్మినట్లు తెలుస్తుంది. పచ్చ పార్టీ దోస్తానా బలపడినట్లు అనేక సందర్భాల్లో ఎల్ రమణ సీఎంను కలిసి ఫిరాయింపు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తో విడుదల చేసిన ఫోటోలు వైరల్ అయ్యాయి. జగిత్యాల మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ ఇచ్చిన పండును ఖర్చు చేసి స్థానిక ప్రజాప్రతినిధులను కోఆర్డినేట్ చేసి మంచి ఫలితాలు సాధించాలని కేటీఆర్ దశ దిశా నిర్దేశం చేసి పంపితే ఎల్ రమణ సెల్య సారథ్యం వహించి ఫిరాయింపు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు పరోక్షంగా సహాయం చేసినట్లు సెకండ్ క్యాడర్ చేసిన ఆరోపణలకు బలం చేకూరింది. శనివారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ జిల్లా టిఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు జగిత్యాల టిఆర్ఎస్ నియోజకవర్గం ఇంచార్జ్ వసంత సురేష్లు లకు కేటీఆర్ నుంచి పిలుపు వచ్చింది. వీరంతా హుటాహుటిన హైదరా బాద్కు వెళ్లి జగిత్యాల నియోజకవర్గం లో జరుగుతున్న రాజకీయ పరిణామాలపై దాదాపు నాలుగు గంటల పాటు చర్చించారు. ఈ సమావేశానికి ఎల్ రమణ డుమ్మా కొట్టడం పట్ల అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఎల్ రమణకు సీఎం రేవంత్ రెడ్డికి గతంలో తెలుగుదేశం పార్టీలో పని చేసిన అనుభవము మంచి సాంఘిత్య ఉంది. అలాగే ఫిరాయింపు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ బాల్యమిత్రుడు ఇవన్నీ కూడగట్టుకొని రానున్న రోజుల్లో కాంగ్రెస్ వైపు నుంచి తన కుమారుడికి మంచి స్థానం లభిస్తుందని రమణ కాంగ్రెస్ ముఖ్యులతో కలిసి ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఇప్పుడే పార్టీ మారిస్తే బాగోదని దీనికి ఇంకా రెండు సంవత్సరాల సమయం ఉందని అప్పటివరకు ఈ పరిణామాలను బేరిజు వేసుకుంటూ బిఆర్ఎస్ ను అస్థిరపరిచే పని కాంగ్రెస్ అధిష్టానం కణసన్నలో చేయాలని నిర్ణయించినట్టు తెలుస్తుంది. వీటిని పసిగట్టిన జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ దావసంతలు కలిసి కేటీఆర్ వివరించినట్లు తెలిసింది. మాజీ మంత్రి జీవన్ రెడ్డి ని చేర్చుకోవడంతో జిల్లాలో పార్టీ బలపడడంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఒక ట్రెండ్ క్రియేట్ అవుతుందని ఈ సమావేశంలో నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తుంది. నిజాయితీ గల రాజకీయ నాయకుడు ప్రజల్లో మంచి పేరున్న జీవన్ రెడ్డిని పార్టీలో చేర్చుకోవడంతోపాటు సముచిత స్థానం కల్పిస్తున్న మనీ కెసిఆర్ హామీ ఇచ్చినట్లు ఈ సమావేశంలో కేటీఆర్ వెల్లడించినట్లు తెలుస్తుంది. ఎల్ రమణ కు ప్రత్యేక క్యాడర్ అంటూ లేదు. పాత టిడిపి వ్యక్తులు పిడికెడు మంది ఆయన వెంట తిరుగుతున్నట్టు తెలుస్తుంది. టిఆర్ఎస్ ఎమ్మెల్సీ ఫిరాయింపు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తో తిరిగిన రమణా తో తిరిగిన ప్రశ్నించే వారు లేకపోవడంతో టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ జగిత్యాల నియోజకవర్గం లో కలగూరగంపగా మారిపోయింది. టిఆర్ఎస్ అధిష్టానం ఎల్.రమణను దూరం పెడితే అతి త్వరలోనే కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు స్పష్టం అవుతుంది. నియోజకవర్గాల ఫైబర్ కేషన్ అవుతున్న నేపథ్యంలో తన కుమారుడికి బెర్త్ దొరుకుతుందనే ఆశతో ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తుంది.

## ఉజ్వల ఉగాది స్వర్ణ నంది పురస్కారాలు 2026



**కీసర, మార్చి 29, :** కీసర సరి ్కల్, నాగారం డివిజన్,రాంపల్లి సుచిత్ర కాలనీ లలిత కళనాట్య మండలి నంది అవార్డు గ్రహీత మాధురి వేణు గోపాల్ శిష్య బృందముచే శ్రీ త్యాగరాయ గాన సభలో ఘనంగా కూచిపూడి నాట్య ప్రదర్శన నిర్వహించారు. దీనిలో భాగంగా పలువురు ప్రముఖులు, గురువులు విచ్చేసి కూచిపూడి నృత్య ప్రదర్శనలో పాల్గొ చిన్నారులకు, గురువులకు ప్రశంస సీల్డ్ పురస్కారాలు బహుకరించారు.

## మానేరు రివర్ ఫ్రంట్ పనుల వేగం పెంచాలి

**పెండింగ్ అంశాలపై సమీక్ష త్వరలో క్షేత్రస్థాయి పర్యటన**
**జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



**కరీంనగర్, మార్చి :** కరీంనగర్‌లో ప్రతిష్టాత్మక మానేరు రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు పురోగ తిపై జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధ్యక్షతన ఆది వారం సమీక్ష సమావేశం జరి గింది. ఈ సమావేశంలో మంత్రు లు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.ప్రాజెక్టు ప్రస్తుత పరిస్థితి, నిధుల లభ్యత, పూర్తి చేయడంలో ఎదురవుతున్న సమస్యలపై సమగ్రంగా చర్చిం చారు. పనుల్లో ఆలస్యం లేకుండా యుద్ధ ప్రాతిపదికన వేగవంతం చేయాలని అధికారులకు మంత్రి ఆదేశించారు. భూసేకరణ, అంచనా వ్యయం వంటి అంశాలపై స్పష్టమైన నివేదికలు సమర్పించాలని సూచించారు. నీటిపారుదల, పర్యాటక శాఖలకు సంబంధించిన పెండింగ్ ప్రతిపాదనలను వెంటనే సిద్ధం చేయాలని పేర్కొన్నారు.త్వరలోనే మంత్రుల బృందం ప్రాజెక్టు ప్రాం తాన్ని సందర్శించి పనులను పరిశీలించ నున్నట్లు తెలిపారు. కరీంనగర్‌ను పర్యాటక కేంద్రంగా అభి.వృద్ధి చేయడంలో ఈ ప్రాజెక్టు కీలకమని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ప్రజాప్రతి నిధులు, జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సమాజాన్ని చైతన్యం చేసే వ్యక్తి ఉపాధ్యాయుడు

**రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి**



**వనపర్తి ప్రతినిధి, మార్చి 29 :** సమాజాన్ని చైతన్యంచేసే వ్యక్తి ఒక్క ఉపాధ్యాయుడుమాత్రమేనని రాష్ట్ర ప్రణాళికాసంఘం ఉపాధ్యక్షులు జిల్లెలచిన్నారెడ్డి అన్నారు. పెద్దమందడిమండలం మోజర్ల, మద్దిగట్ల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలోఉపాధ్యాయులుగా ఉద్యోగం చేస్తూపదవి విరమణ పొందిన ధనరాజ్‌రానదేవ్ సన్మాన కార్యక్ర మంఆదివారం వనపర్తి పట్టణంలోని ఆర్ జీ గార్డెన్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ 36 సంవత్సరాలుగా ఉపాధ్యాయ విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి మోజర్ల, మద్దిగట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ధనరాజ్ రానదేవ్ పదవి విరమణ చేయడం గొప్ప విషయని అన్నారు. ధనరాజ్ రానదేవ్ విద్యాబోధనలో అశేష ప్రతిభతో బోధించి ఎందరో విద్యార్థులకు బంగారు భవిష్యత్తుకు బాటలు వేశారని అన్నారు. ఉపాధ్యాయ వృత్తిలో ధనరాజ్ రానదేవ్ క్రమశిక్షణతో స్నేహపూర్వకంగా మెదిలి అందరి మన్ననలను పొందారని అన్నారు. పదవి విరమణ అనేది అనివార్యమని, ప్రతి ఒక్కరు పదవి విరమణ పొందవలసి వస్తుందని అన్నారు. ధనరాజ్ రానాదేవ్ భావి జీవితం సుఖసంతోషాలతో, ఆయురా రోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని చెప్పారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కోర్టు ప్లీడర్ కిరణ్ కుమార్, వనపర్తి మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు రామేశ్వర్ రెడ్డి, పెద్దమందడి మండల కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు, నాయకులు అబ్దుల్లా, నందిమల్ల రామ్, ద్వారాపోగు విజయ్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## అగ్నివీర్ నియామకాలపై యువతకు ఎస్పీ పిలుపు

**జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, కొయ్యారు ఎస్సై నరేశ్**



**మల్హర్, మార్చి 29** భారత సైన్యంలో అగ్నివీర్ నియామకాల కోసం 2027 సంవత్సరానికి సంబంధించిన నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో అర్హత కలిగిన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ (ఐపిఎస్) పిలుపునిచ్చారు.ఇండియన్ ఆర్మీలో చేరాలని ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఫిబ్రవరి 2026 నుండి ఏప్రిల్ 1, 2026 వరకు అధికారిక (https://www.joinindianarmy.nic.in) వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తు చేసే ముందు నోటిఫికేషన్‌ను పూర్తిగా చదివి, అవసరమైన పత్రాలను సిద్ధం చేసుకోవాలని సూచించారు.ఎంపిక ప్రక్రియలో రాత పరీక్ష, శారీరక సామర్థ్య పరీక్షలు, వైద్య పరీక్షలు ఉంటాయని పేర్కొన్నారు. దేశ సేవలో భాగస్వాములు కావాలనుకునే యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన అన్నారు.అభ్యర్థులు కనీసం 10వ తరగతి ఉత్తీర్ణతతో పాటు ఐదు ప్రధాన విషయాల్లో 45 శాతం మార్కులు, ప్రతి విషయంలో కనీసం 33 శాతం మార్కులు సాధించి ఉండాలి. వయస్సు 17½ నుండి 22 సంవత్సరాల మధ్య ఉండాలని తెలిపారు.యువత శారీరక దారుఢ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, నిత్య వ్యాయామం, పరుగు, ఆరోగ్యకరమైన ఆహారం అలవాటు చేసుకోవాలని ఎస్పీ సూచించారు. పూర్తి వివరాల కోసం అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలని తెలిపారు.



## నాకు సినిమాలే వద్దు అనుకున్నా..

**ఆయన బలవంతం వల్లే హీరోయిన్ అయ్యా: మాళవిక నాయర్**



టాలీవుడ్‌లో వైవిధ్యమైన పాత్రలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచే యంగ్ బ్యూటీ మాళవిక నాయర్, త్వరలో శర్వానంద్ సరసన 'బైకర్' చిత్రంతో అలరించేందుకు సిద్ధమవుతోంది. దాదాపు పదేళ్ల సినీ ప్రయాణంలో తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకున్న ఈ మలయాళ కుట్టి, తాజాగా ఒక ఇంటర్వ్యూలో తన కెరీర్ గురించి ఆసక్తికర విషయాలను వెల్లడించింది. చదువంటే అమితమైన ఇష్టం ఉన్న మాళవిక, నిజానికి ఒక ఆస్ట్రోనాట్ కావాలని కలలు కనిందట. కానీ, తన తండ్రి బలవంతం వల్లే సినిమాల్లోకి రావాల్సి వచ్చిందని ఆమె పేర్కొంది. "చిన్నప్పుడు కొన్ని యాడ్స్‌లో కనిపించాను. ఆ ఫోటోలను చూసిన దర్శకుడు నాగ్ అశ్విన్ గారు 'ఎవడే సుబ్రమణ్యం'లో అవకాశం ఇచ్చారు. నాన్నకు ఆ కథ బాగా నచ్చడంతో నన్ను బలవంతంగా ఒప్పించారు. ఆ రోజు నేను ఆ ప్రాజెక్ట్ చేయక పోయుంటే, ఈ రోజు ఇంత మంచి గుర్తింపును కోల్పోయేదాన్ని" అని మాళవిక చెప్పుకొచ్చింది. నాగ్ అశ్విన్ తన ప్రతి సినిమాలోనూ మాళవికకు అవకాశం ఇస్తూ, ఆమెను తన 'లక్కీ చార్మ్' అని పిలుస్తుంటారని తెలిపింది. అంతేకాకుండా తన కెరీర్ ప్రారంభంలోనే ఓ కండీషన్ పెట్టుకున్నట్లు వెల్లడించింది. "మొదటి సినిమా హిట్ అయిన ప్పుడే ప్రతి కథకూ ఓకే చెప్పకుండా వైవిధ్యం ఉన్న పాత్రలనే ఎంపిక చేసుకోవాలని నిర్ణయించుకున్నా, ఇప్పటికీ అదే పాటిస్తున్నా" అని స్పష్టం చేసింది. వెండి ఓతెరకు పరిచయమైన ఈ అందాల భామ, వరుస అవకాశాలతో దూసుకుపోతోంది.

## గోల్డ్ కలర్ సిల్క్ శారీలో ఆకట్టుకుంటున్న శృతిహాసన్



లోకనాయకుడు కమల్ హాసన్ గారాల పట్టి శృతిహాసన్ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. ఈమె తమిళ చిత్రాల ద్వారా కెరీర్‌ను ప్రారంభించిన మొదట తెలుగులో మంచి గుర్తింపును సంపాదించుకుంది. ఆ తర్వాత ఏకకాలంలో ఇటు టాలీవుడ్, అటు కోలీవుడ్ ఇండస్ట్రీలలో టాప్ హీరోయిన్‌గా కొనసాగింది. 2023లో వీర సింహారెడ్డి, వాల్తేరు వీరయ్య, హాయ్ నాన్న, సలార్ పార్ట్--1 చిత్రాలతో వరుస విజయాలు అందుకుని ప్రేక్షకులను అలరించింది. అయితే ఆ తర్వాత ఈ బ్యూటీ కాస్త సైలెంట్ అయ్యింది. ఈ మధ్యకాలంలో ఈమె పెద్దగా సినిమాలతో ప్రేక్షకులను పలకరించలేదు. ఇప్పటివరకు ఎన్నో చిత్రాల్లో తన అందాలతో యువత హార్ట్ బీట్ పెంచిన ఈ హీరోయిన్ సోషల్ మీడియాలో కాస్త తక్కువగానే యాక్టివ్‌గా ఉంటోంది. అయితే అప్పుడప్పుడు తన హాట్ ఫోటోలతో కుర్రకారుకి సెగలు పుట్టిస్తుంది. తాజాగా శృతిహాసన్ తన ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్‌లో కొన్ని ఫోటోలను పోస్ట్ చేసింది. అందులో ఈ నటి గోల్డ్ కలర్ సిల్క్ చీర కట్టుకొని, మెడలో హెవీ నెక్లెస్, చెవులకు జుమ్కాలు ధరించింది. చీరపై ఉన్న జరీ బోర్డర్, అలాగే మిర్రర్ వర్క్ ఉన్న స్లీవ్‌లెస్ బ్లౌజ్ ఆమె అందాన్ని మరింత తగా పెంచాయి. ఈ ఫోటో లలో ఆమె తన కురులను చక్కగా వెనక్కు వేసుకొని, కొన్ని ఫోటో లలో స్మైల్ ఇస్తూ, మరికొన్ని ఫోటో లలో కిందికి, పక్కకు చూస్తూ స్టిల్స్ ఇచ్చింది. మొత్తంగా ఈ ఫోటోలలో ఆమె చాలా అందంగా, ఆకర్షణీయంగా కనిపించడంతో ఈ పిక్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి

## సుకుమార్ బ్యానర్‌లో ప్రియదర్శి



టాలీవుడ్ ఇండస్ట్రీలో టాప్ దర్శకులలో ఒకరైన సుకుమార్ చాలా కాలం క్రితమే కొత్త టాలెంట్‌ను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో సుకుమార్ రైటింగ్స్ అనే బ్యానర్‌ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఇప్పటివరకు ఈ బ్యానర్‌లో పలు సినిమాలు తెరకెక్కి మంచి గుర్తింపును సంపాదించాయి. తాజా సమాచారం ప్రకారం, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్‌లో మరికొన్ని రోజుల్లో టాలీవుడ్ యువ నటుడు ప్రియదర్శి హీరోగా ఓ కొత్త సినిమా ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రానికి ఓ కొత్త దర్శకుడు దర్శకత్వం వహించనున్నట్లు సమాచారం. అలాగే, మరికొన్ని రోజుల్లో ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడే అవకాశాలు ఉన్నట్లు టాలీవుడ్ వర్గాల్లో వార్తలు వినిపిస్తున్నాయి. ఇక హీరోగా కెరీర్ ప్రారంభించిన తొలి దశలో ప్రియదర్శి మంచి విజయాలను అందుకుంటూ ముందుకు సాగాడు. అయితే, ఈ మధ్యకాలంలో మాత్రం ఆయనకు వరుసగా ఫ్లాప్స్ ఎదురవుతున్నాయి. ఈ వారం ప్రియదర్శి హీరోగా తెరకెక్కిన 'సుయోధన' చిత్రం విడుదలైంది. అయితే ఈ సినిమాకు కూడా ప్రేక్షకుల నుండి ఆశించిన స్థాయిలో స్పందన దక్కడం లేదని తెలుస్తోంది.

## మోడ్రన్ లుక్‌తో అభిమానులను ఫిదా చేస్తున్న బ్యూటీ



టాలీవుడ్ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన మొదటి చిత్రంతోనే అదిరిపోయే స్థాయి విజయాన్ని సాధించి, మంచి గుర్తింపును సంపాదించుకున్న హీరోయిన్లలో కృతి శెట్టి ఒకరు. ఈమె ఉప్పెన సినిమాతో టాలీవుడ్ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత ఈమె నటించిన పలు చిత్రాలు కూడా మంచి విజయాలను అందుకోవడంతో, ఈ బ్యూటీ స్టార్ హీరోయిన్ స్థాయికి ఎదుగుతుందని చాలామంది అంచనా వేశారు. కానీ ఆ తర్వాత కృతి శెట్టి నటించిన కొన్ని చిత్రాలు వరుసగా ఫ్లాప్ అవ్వడంతో, ఈమె క్రేజ్ కూడా క్రమంగా తగ్గుతూ వచ్చింది. ప్రస్తుతం ఈ చిన్నది తెలుగుతో పాటు ఇతర భాషా చిత్రాలలో కూడా నటించడానికి ఆసక్తి చూపిస్తోంది. అందులో భాగంగా ఇప్పటికే మలయాళం, తమిళ చిత్రాలలో కూడా నటించింది. మరికొన్ని రోజుల్లో వెంకటేష్, కళ్యాణ్ రామ్ హీరోలుగా, అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఓ కొత్త సినిమా ప్రారంభం కానున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ చిత్రంలో కళ్యాణ్ రామ్‌కు జోడిగా కృతి శెట్టి ఎంపికైనట్లు సమాచారం. ఈ అవకాశాన్ని కృతి శెట్టి అందుకుంటే, అది ఆమె కెరీర్‌కు గోల్డెన్ ఆఫర్‌గా మారే అవకాశం ఉందని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. తాజాగా ఈ హాట్ బ్యూటీ తన ఇన్‌స్టాగ్రామ్‌లో కొన్ని ఫోటోలను పోస్ట్ చేసింది. ఆ ఫోటోలలో ఈమె డార్క్ గ్రీన్ కలర్ ఆఫ్-షోల్డర్ గౌన్ ధరించి, మెడలో గోల్డ్ నెక్లెస్, చెవులకు మ్యాచింగ్ ఇయర్ రింగ్స్, చేతికి బ్రేస్‌లెట్ ధరించి స్టైలిష్‌గా ఫోజులు ఇచ్చింది. ఈ ఫోటోలలో కృతి శెట్టి నలుపు రంగు కురులతో ఎంతో ఆకర్షణీయంగా కనిపిస్తూ, తన అందంతో అభిమానులను ఆకట్టుకుంది. ముఖ్యంగా ఈ పిక్స్‌లో ఆమె తన ఎద అందాలతో ఆకట్టుకుంది. దాంతో ఈ స్టిల్స్ సోషల్ పెద్ద ఎత్తున వైరల్ అవుతున్నాయి.



## బాహుబలి రికార్డులు బద్దలు కొట్టిన 'ధురంధర్-2'..

**నిర్మాత రియాక్షన్ ఇదే!**

భారతీయ చలనచిత్ర పరిశ్రమలో ఇప్పుడు ఎక్కడ చూసినా 'ధురంధర్-2: ది రివెంజ్' పేరు మారుమోగిపోతోంది. బాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రణ్‌వీర్ సింగ్, సెన్సేషనల్ డైరెక్టర్ ఆదిత్య కాంబోలో వచ్చి ఓన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సునామీ సృష్టిస్తోంది. విడుదలై పది రోజులు గడుస్తున్నా, థియేటర్ల వద్ద జనం రద్దీ ఏమాత్రం తగ్గడం లేదు. టాలీవుడ్, బాలీవుడ్ అనే తేడా లేకుండా అన్ని చోట్లా 'ధురంధర్-2' హవా కొనసాగుతోంది. కేవలం 10 రోజుల్లోనే ఈ సినిమా ఏకంగా 1200 కోట్లకు పైగా వసూళ్లు సాధించి సరికొత్త రికార్డులను నెలకొల్పింది. కలెక్షన్ల పరంగానే కాకుండా, భారతీయ సినిమా ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా మరోసారి చాటిచెప్పింది. ఈ మూవీ సృష్టించిన అతిపెద్ద సంచలనం ఏమిటంటే.. ఉత్తర అమెరికాలో అత్యధిక వసూళ్లు రాబట్టిన భారతీయ సినిమాగా గత 9 ఏళ్లుగా 'బాహుబలి-2' అగ్రస్థానంలో ఉండేది. ఇప్పుడు ఆ రికార్డును 'ధురంధర్-2' బద్దలు కొట్టింది. ఒక రకంగా చెప్పాలంటే, ఇండియన్ సినిమా హిస్టరీలో ఇదొక చారిత్రాత్మక ఘట్టం.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) RNI NO. APTEL/2006/18964, : .